సంపుటము XV
నెం. 2

19 ఆగష్టు, 1991
సోమవారము,
(శక సం. 1913,
శ్రావణం, 28)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | | పేజి.నెం. |
|---|---|---|---|
| 1. | తీర్మానము: | | |
| | ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ రద్దు గురించి. | .. | |
| 2. | సభా కార్యక్రమము. | ... | 51 |
| 3. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | .. | 52 |
| 4. | ప్రకటన: | | |
| | -మిగిలిన ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | .. | 63 |
| 5. | సభా సమక్షంలో వుంచిన పత్రములు. | .. | 63 |
| 6. | ప్రకటనలు: | | |
| | -(1) శ్రీ తోట సుబ్బారావు, డా. డి. వెంకటేశ్వరరావుగారల సభ్యత్వానికి రాజీనామా | .. | 64 |
| | -(2) శ్రీ బి. జనార్ధన్ అరెస్టు తరువాత విడుదల | .. | 64 |


(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనర్గారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
171 1991

## ఆంధ్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : శ్రీ ఏ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు |
| | : శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి |
| | : శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : శ్రీ పి. రామయ్య |
| | : డాక్టర్ ఆర్. రవీంద్రనాధ్ రెడ్డి |
| కార్యదర్శి | : శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| ఉపకార్యదర్శులు | : శ్రీ ఏ. పద్మనాభన్ |
| | : శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : శ్రీ బి.వి. రామారావు |
| సహాయకార్యదర్శులు | : శ్రీ జి. రంగారెడ్డి |
| | : శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి |
| | : శ్రీ బి. శ్రీనివాసులు |
| | : శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : శ్రీ ఏ. వెంకట్రావు |
| | : శ్రీ ఎస్. స్మైలాస్ |
| | : శ్రీ వ్యై. వెంకటేశ్వరరావు |
| చీఫ్ రిపోర్టరు | : శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(ఐదవ సమావేశము: రెండవ రోజు)

సోమవారము, 19 ఆగస్టు, 1991

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### తీర్మానము: ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ రద్దు గురించి

(సభలో గౌ· ముఖ్యమంత్రి స్థానం ప్రక్కన కింద నేలమీద శ్రీ ఎం· నరసింహులు కూర్చున్నారు·)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు):– అధ్యక్షా,····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, అధ్యక్షా,···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మొదట క్వశ్చన్ అవర్ కానివ్వండి తరువాత వేరే చూసుకుందాము·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– దయచేసి నాకు అవకాశం యివ్వండి· నేను ముందు రెయిజ్ చేసిన తరువాత వారికి అవకాశం యివ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు రెయిజ్ చేసిన తరువాతనే వారికి కూడా అవకాశం యిస్తాను·

Sri Nallapareddi Sreenivasul Reddi:- One submission, Sir. I want to point out that an erroneous order was issued. రూలు 300, సబ్ రూల్–2 ప్రకారం మోషన్ మూవ్ చేసి 60 మందిని సస్పెండ్ చేశారు· తిరిగి వారి సస్పెన్షన్‌ను రేవోక్ చేయవలసిన అవసరం వున్నది· ఇప్పుడు ఆ విషయం కూడా ప్రస్తావిస్తాను· కానీ ఇంతకు లోపల స్పీకర్ ఎలక్షన్ కొరకు నామినేషన్ వేయడానికి, పార్టిసిపేట్ చేయడానికి పర్మిషన్ ఇచ్చినట్లుగా, అది కూడా స్పీకర్ ఇచ్చినట్లుగా గాకుండా లెజిస్లేచర్ సెక్రటరీ ఇచ్చినట్లు ఇచ్చి ఈ సభను అవమానపరచినట్లు, రూల్స్‌కు భిన్నంగా వ్యవహరించినట్లు ఒక వ్యాలీడ్ రిపోర్టు ఇచ్చి Legislature Secretary has issued an erroneous order which is contrary to Rules. ఇలాంటి రిపోర్టు ఇస్తే ఇది scant respect to the House. ఇది రూల్స్‌కు భిన్నంగా వున్నది·

*An asterisk before the name indicates confirmation by the Member.



Job No. 171-1

ఇందులో ఈ రోజు వున్న పరిస్థితులలో రాష్ట్రం అంతటా అగ్నిజ్వాలలలో అట్టుడికి పోతూ వుంటే ప్రతి పక్ష సభ్యులను బయట పెట్టి మనం ఇక్కడే సభా కార్యక్రమాలను జరుపుకోవడం మంచిది కాదు. Suspension orders can be revoked at any time. ఇది రూల్ 300 సబ్ రూల్-2లో చెబుతున్నది. I want to move a motion revoking the erroneous orders with the permission of the Chair.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్సిడర్ చేద్దాము. మీరు కూర్చోండి.

Sri Nallapareddi Sreenivasul Reddy:- The House is not in order. Mr. Narasimhulu is squatting in the well. ఈ పరిస్థితిలో క్వశ్చన్ అవర్‌ను మామూలుగా స్వీకరించడం అంటే న్యాయం కాదు. ఇప్పుడు క్యాస్ట్ వార్, క్లాస్ వార్ వచ్చి రాష్ట్రం అంతటా అగ్ని జ్వాలలతో దహనం అయిపోతూ వుంటే - రొటీన్ మ్యాటర్ క్వశ్చన్ అవర్‌ను, సస్పెండ్ చేసే అధికారం తమరికి వున్నది. Rule 38 says 'Unless the Speaker otherwise directs, the first hour of every sitting shall be available for the asking and answering of questions.' You can take up discusion on Chundur issue. అంతే కానీ మనం వేరే విషయం చర్చిస్తే ప్రజలు క్షమించరని నేను మనవిచేస్తున్నాను. అందువలన ముందు మోషన్‌ను మూవ్ చేస్తాను. సస్పెన్షన్ రీవోక్ చేయండి. ప్రతిపక్షాలను లోపలికి పిలవండి. క్వశ్చన్ అవర్‌ను సస్పెండ్ చేయండి. చుండూరు మీద డిస్కషన్ మొదలు పెట్టండి. చుండూరు డిస్కషన్‌లో నరసింహులుగారిని కూడా పార్టిసిపేట్ చేయమని విజ్ఞప్తి చేయండి. ఈ రెండు విషయాలలో తమరు పూర్తిగా ఏకీభవించాలని కోరుతున్నాను. ఇవాళ మొత్తం ప్రజలు, ప్రజా ప్రతినిధులు రక్త ప్రవాహంలో ఈదుతున్నారు. It is not the time to object. You must bend down your heads in shame. You have no right to intervene.

Mr. Deputy Speaker:- I request Mr. Narsimhulu to kindly resume his seat.

శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు):- కులాల పేరుతో మా మీద రోజూ ఒక పద్ధం వాళ్ళు దాడులు జరుపుతూ వున్నారు. దళిత వర్గాల మీద జరుగుతున్న అన్యాయాలకు, ఈ హత్యలకు, ఇలాంటి దారుణాలకు సరైన న్యాయం జరిగే వరకు నేను నా సీటులో కూర్చునే ప్రశ్నే లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నరసింహులుగారు దయచేసి మీ సీటుకు వెళ్ళి కూర్చోండి. మీరు మాట్లాడడానికి అవకాశం యిస్తాను. మొన్నటి రోజున మీరు మాట్లాడుతానంటే అవకాశం యిచ్చాను. మరల అవకాశం యిస్తాను. ఇక్కడ నిలబడి మాట్లాడకూడదనే విషయం మీకు కూడా తెలుసు.

శ్రీ ఎం. నరసింహులు:- నాకు సభా కార్యక్రమాలకు ఆటంకం కలుగజేయాలని, గొడవ చేయాలనే ఉద్దేశ్యంతో నేను ప్రవర్తించడం లేదు. మా బాధను అర్థం చేసుకోండని ప్రార్థిస్తున్నాను. మాకు సాంఘిక న్యాయం కావాలి. క్యాస్టిజమ్ పోవాలంటే....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక్కడ నిలబడి మాట్లాడడం రూల్స్‌కు విరుద్ధము. ఇవన్నియు రికార్డులోకి వెళ్లవు. దయచేసి మీరు మీ సీటులో కూర్చోండి. నేను అవకాశం యిస్తాను. అప్పుడు మీరు మాట్లాడవచ్చును. నాగేశ్వరరావుగారు మీరు మాట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- మొన్న దురదృష్టకరమైన ఘటనలు జరిగి సుమారు 60 మంది శాసన సభ్యులు సస్పెండ్ కాబడిన విషయం అందరికి తెలుసు. ఇవాళ చాలా ఆస్పీషియస్ డే. యునానిమస్‌గా స్పీకర్‌ను ఎన్నుకోబోతున్నాము. అలాగే ఇవాళ ఆర్థిక మంత్రిగారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. ఈ సందర్భంగా సభలో ఇంతమంది సభ్యులు లేకపోవడం వెలితిగా కనిపిస్తున్నది. నేను ప్రభుత్వపక్ష నాయకుడు సి.ఎం.గారికి విజప్తి చేస్తున్నాను. ఆయనే మూవ్ చేస్తే మంచిదని అంటున్నాను. ఆయన మూవ్ చేయక పోయినా సరే. మేము ఆ సస్పెన్షన్ రీవోక్ చేస్తూ మా బాధ్యతగా ఫీల్ అవుతూ మోషన్‌ను మూవ్ చేస్తాము. దయచేసి దానిని అంగీకరించవలసిందిగా కోరుతున్నాను. ఇంకో విషయము తెలుస్తున్నది. శాసన సభ్యులంతా అసెంబ్లీ ఆవరణ బైట రికగ్నైజ్ కాకపోయినా స్కైమల్‌టేనియస్‌గా ఇంకో అసెంబ్లీ నడుపుతున్నారనే వార్త విన్నాము. ఈ పద్ధతి బహుశ మన ప్రజాస్వామ్య సాంప్రదాయానికి విరుద్ధం అయినా కూడా ఈ పరిస్థితులను మనం అలౌవ్ చేసినట్లు కనిపించద్దు. మనం లోన కూర్చున్న వాళ్లము కాబట్టి వాళ్లు కూడా సభలో సభ్యులుగా అన్ని కార్యక్రమాలలోను పాల్గొనే విధంగా మనం బాధ్యత నిర్వర్తించాలి. I hope the Chief Minister will respond positively to my request.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇంతవరకు తోటి సభ్యులు చెప్పినట్లుగా సస్పెండ్ అయిన సభ్యులు తాత్కాలికంగా స్పీకర్‌గారి ఎన్నికలలో పాల్గొనవచ్చనే విధంగా శాసన సభా కార్యదర్శిగారు ఒక సర్క్యులర్ ఇష్యూ చేయడం జరిగింది. నాకు తెలిసినంత వరకు ఏ రూల్స్‌లో కానీ, ఎక్కడా కాని సభ అనుమతి లేకుండా, స్పీకర్‌గారి అనుమతి లేకండా ఈ విధంగా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేనే అనుమతి [illegible] నా అనుమతితోనే చేశారు

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- [illegible] అనుమతి ఇస్తే You have got powers. You can suspend but we should know it. ఏ రూల్ ప్రకారంగా చేసిన సస్పెండ్ చేసినారు, ఏమి చేసినారు అనేది అందులో క్లియర్‌గా లేదు మన ముఖ్యమంత్రిగారు వేరే సందర్భంలో అన్ని పార్టీల నాయకులను పిలిచినప్పుడు కూడా వారితో చెప్పడం జరిగింది ఈ సస్పెన్షన్‌ను రీవోక్ చేయాలి. ఎందుకంటే ఇవాళ బడ్జెట్‌తో పాటుగా స్పీకర్‌గారి ఎన్నిక వుందనే అంశం మరచి పోకూడదని చెప్పడం జరిగింది. అయితే మరల ఆ సభ్యులను రీవో

చేస్తే వాళ్ళందరు వచ్చి మరల స్పీకర్‌గా వారే వున్నారు కాబట్టి మళ్ళీ యాజిటేట్ చేసే అవకాశం వుంటుందనే అనుమానం బహుశ ముఖ్యమంత్రిగారికి కలగవచ్చు. ఆనాడే ఒక్క రోజే సస్పెండ్ చేస్తే బాగుండేది. మరి ఎనిమిది రోజులు సస్పెండ్ చేసినారు. ఇవాళ మనకు అనుమానం లేదు. ఎందుకంటే శ్రీపాదరావుగారి అభ్యర్థిత్వానికి మన ఎన్.టి. రామారావుగారు కూడా సంతకం పెట్టినారు. కాబట్టి ఆ ప్రమాదం ఉండదు. మరల దానిని డిస్‌ఒబే చేసే ప్రమాదం వుండదని నేను అనుకుంటున్నాను. కాబట్టి ముఖ్యమంత్రిగారే రిజల్యూషన్‌ను మూవ్ చేసి వెంటనే రీవోక్ చేస్తే ప్రాజాస్వామ్య పద్ధతిలో సభ హుందగా, సంపూర్ణంగా వుంటుందని మనవిచేస్తున్నాను. రెండవది మా తోటి శాసన సభ్యులు నరసింహులుగారు వేరే కూర్చోవడంతో ముఖ్యమంత్రిగారి స్థానం దగ్గర క్రింది స్థానంలో కూర్చున్నట్లు మాకు కన్పిస్తున్నది. మరి సభ ఆర్డర్‌లో లేదు. న్యాయంగా నరసింహులుగారి విషయం తేల్చిన తరువాతనే మనం మాట్లాడాలి. స్పెషల్‌గా నరసింహులుగారికి మా పార్టీ తరఫున నేను రిక్వెస్టు చేస్తున్నాను. బాబా సాహెబ్ అంబేద్కర్‌గారు రచించిన ఈ రాజ్యాంగ బద్ధంగా మనం శాసన సభను నడుపుకుంటున్నాము. అంతేగాకుండా అంబేద్కర్‌గారికి రెస్పెక్టు అనే కాదు. ఇవాళ దళితుల సమస్య గురించి మనం చిర్చించబోతున్నాము. దానికి పరిష్కార మార్గం కనుక్కోబోతున్నాము. కానీ మిగతా రాష్ట్రంలో దళితులను అవమానపరిచే విధంగా వుంటుందేమో వారి చర్య. ఎందుకంటే వారు క్రింది స్థానంలో కూర్చోవడం, ముఖ్యమంత్రి దగ్గర క్రింద కూర్చోవడం బాగుండదు. నేను నరసింహులుగారికి గౌరవ పూర్వకంగా మనవి చేసేది మనందరం కలసి ఈ సమస్యను చర్చిద్దాము. ఈ సమస్యకు ఒక పరిష్కార మార్గం కనుగొనే వరకు నరసింహులుగారితో మేమందరం వుంటాము కాబట్టి వారు తమ స్థానం తీసుకొని కూర్చోవాలని మనవిచేస్తున్నాను.

شری محمد امان اللہ خان :۔ جناب ڈپٹی اسپیکر صاحب۔ آج بجٹ کی پیش کشی ہے اور ایوان میں ایک بڑی اپوزیشن پارٹی جسکے ۶۰ ایم ایل ایز ہیں ان لوگوں کو ایک ہفتہ کے لئے معطل کیا گیا۔ کن حالات میں اور کیوں کیا گیا میں اس تفصیل میں جانا نہیں چاہتا ہوں۔ میری درخواست ہے کہ بجٹ پیش ہونے سے پہلے ان معطل شدہ اراکین کو بحال کرکے انہیں ہاؤز میں بیٹھنے کا موقع فراہم کیا جائے۔ تاکہ وہ ارکان کو بھی بجٹ کی پیش کشی کے وقت موجود رہنے کا موقع ملے۔ آج چنڈور کے واقعہ پر ہریجنوں پر ظلم ہوا۔ میں نے اس سے پہلے بھی کہا تھا کہ ہندوستان آزاد ہوکر تقریباً ۴۴ سال کا عرصہ ہوچکا لیکن اسکے بعد بھی ایسے واقعات رونما ہورہے ہیں۔ ہریجنوں اور مسلمانوں پر ظلم ہوتا جارہا ہے۔ اس لئے چنڈور کا جو واقعہ ہوا ہے اس پر بحث کی جانی چاہئے۔ (Question hour) کو معطل کرکے چنڈور کے واقعہ پر بحث کرنے کی اجازت دیجائے۔ مسٹر نرسمہولو صاحب سے میری گذارش ہے کہ ایوان میں آپ کی سیٹ وہاں پر نہیں ہے جہاں آپ بیٹھے ہوئے ہیں۔ آپ اپنی نشست پر آکر احتجاج کریں۔ مائناریٹیز ملکر ایک ساتھ جدوجہد کریں تو میں سمجھتا ہوں کہ ہندوستان میں جو نا انصافیوں کا سلسلہ چل رہا ہے اسے ختم کیا جاسکتا ہے۔ جناب ڈپٹی اسپیکر صاحب سے گذارش کرتا ہوں کہ جو ایم ایل ایز معطل کئے گئے ہیں انہیں بحال کیا جائے اور انہیں اسمبلی میں آنیکا موقع دیا جائے۔

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):– అధ్యక్షా, శనివారం నాడు జరిగిన సంఘటన 8.40 మీద మీరు కొంతమంది గౌరవసభ్యులను సస్పెండ్ చేస్తూ, ఆర్డర్ యిచ్చారు అది హౌస్ ఉ. తీర్మానం. మేము రాత్రి నోటీస్ చూశాము. స్పీకర్‌యొక్క ఎన్నికలో పాల్గొనడానికి వేలుగా వారిని హాజరుపరచడానికి అనుమతి యిస్తున్నట్లు ఆర్డర్ ఉంది. అది సెక్రటరీగారి సంతకంతో ఉంది. అంటే నిబంధనల ప్రకారం స్పీకర్ మరల సభలో ఆమోదం తీసుకొని, అవిధంగా ఎనౌన్స్‌చేస్తేనే దానికి యిక్కడ విలువ ఉంటుంది కాబట్టి, మీరు గౌరవసభ్యులను అందరినీ, మీరు చేసిన సస్పెన్షన్ రివోక్ చేస్తూ, సభలో కూర్చునేట్లు చూడాలని కోరుతున్నాను. కేవలం స్పీకర్‌గారి ఎన్నిక కొరకే కాకుండా మొత్తం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనేటట్లు సస్పెండ్ బేషరతుగా రివోక్ చేయాలని కోరుతున్నాను. స్పీకర్ ఎన్నిక జరిగిన తరువాత కార్యభారం స్పీకర్‌గారే నిర్వహిస్తారు. సభా నాయకులు కూడా చొరవ తీసుకొని అవసరం అయిన తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

ఇంకో విషయం. చుండూరు సంఘటన మీద మిత్రులు నర్సిములు గారు బైరాయింపు చేస్తున్నారు. ఈ విషయంలో వారికి నా రిక్వెస్టు ఏమిటంటే, ఈ ఆందోలన ఒకరోజులోనో, ఒక గంటలోనో తేలిపోయేది కాదు. దీర్ఘకాలం పడుతుంది. ఇక్కడ ధర్నా చేసినంత మాత్రాన వెంటనే కాదు. అయితే, సమస్యను తీవ్రతకు తీసుకురావడానికి కృషి చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. సభా కార్యక్రమాలకు విఘ్నం కలుగకుండా వచ్చి కూర్చోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంలో ఒక విషయాన్ని గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను. అందరం రాజకీయాలల్లో వున్నాము. వివిధ ప్రజాసంఘాలను నిర్వహిస్తున్నాము. ఈ నిర్వహణ ఏకపక్ష ఎడ్యుకేషన్ కాకూడదు. కులాల సమస్య వచ్చినా అందులో బాధ్యత గురించి చెప్పరు. అలాగే ట్రేడ్ యూనియన్స్‌లో హక్కుల గురించి చెబుతారు కానీ బాధ్యత గురించి పట్టించుకోరు. అలాగే ప్రభుత్వ ఉద్యోగ సంఘాలుకూడా హక్కుల గురించి పట్టించుకున్నట్లు బాధ్యత గురించి పట్టించుకోవడం లేదు. ఇపుడు జరుగుతున్న విపత్కర పరిణామాలు యివే. కులసమస్య కూడా చాలా సున్నితమైనదే. మతం, జాతి ఉన్నంతకాలం ఇవి వుండక తప్పవు. శాంతియుత సహజీవనం కాపాడవలసిన అవసరం ఉన్నది. కులాన్ని నిర్మూలించలేము. సర్వకులాల మధ్య సామరస్యం, సమన్వయం ఉండాలి. దళితులకు అన్యాయం జరుగుతున్నప్పుడు మిగిలిన కులాలతోపాటు సమానహోదా, సాంఘిక జీవనం గురించి పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఎంతో దీర్ఘకాలిక క్లిష్ట సమస్య. దీనిని గంట, రెండు గంటలలో పరిష్కరించలేము కనుక వారు వచ్చి తమస్థానాన్ని ఆక్రమించ వలసినదిగా కోరుతున్నాను.

శ్రీ గుమ్మడి నరసయ్య (ఇల్లెందు):– అధ్యక్షా, మొన్న కాచినపల్లి, నిన్న చుండూరు ఈ సంఘటనల....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చీఫ్ మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ చేస్తామన్నారు సబ్జెక్ట డిస్కషన్‌కు సమయం కేటాయించాము.

శ్రీ గుమ్మడి నరసయ్య:– ఇప్పుడు ఎందుకు జరుగుతున్నది అంటే ప్రజలు యిచ్చిన ఈ స్థానంలో మనం ఉండి దానికి న్యాయం చేయాలంటే మనం సక్రమంగా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నర్సిములుగారు సీట్లోకి వస్తే సభ ఆర్డర్‌లోకి వస్తుంది. సభ జరగవచ్చు.

శ్రీ గుమ్మడి నరసయ్య:- అధ్యక్షా, కాచినపల్లిలో గిరిజనులపై అత్యాచారాలు, చుండూరులో హరిజనులపై దారుణ హత్యాకాండ జరిపించడం, అగ్రవర్ణాల వారు చేసిన ఈ చర్యకు మనం అసలు చెవులు వినపడని వాళ్ళలాగా ఉండడం నిజంగా చాలా సిగ్గుచేట్లైన విషయం దీనిన్ని డిమాండ్ చేస్తూ నిన్న మాట్లాడిన 60 మందిని సస్పెండ్ చేయడం చాలా విషయం అందుకని, వాళ్ళ సస్పెండ్ రద్దు చేస్తూ, వాళ్ళు సభలో పాల్గొనేటట్లు ఆర్డర్ చెయాలని...?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - *** అనే పదం అన్‌పార్లమెంటరీ కాబట్టి, అసలు కాంటెక్స్ట లేదు. ఆ పదాన్ని తీసివేస్తాను.

శ్రీ గుమ్మడి నరసయ్య:- దళితుల గురించి నర్సిములు గారు నిరసన తెలియ జేస్తున్నారు. వారికి న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో పట్టుదలతో వున్నారు. దానికి నా పూర్తి మద్దతును తెలియజేస్తున్నాను. గవర్నమెంట్ మీద కానీ, మీమీద కానీ కొన్ని ఆరోపణలు ఉన్నాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్.- నేను దీనిని అనుమతించడం లేదు. ఈ విధంగా మాట్లాడడం పద్ధతి కాదు కావాలంటే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టండి మీకు మైక్‌ను తీసివేస్తున్నాము

శ్రీ గుమ్మడి నరసయ్య:- ప్రజాస్వామిక వ్యవస్థలో యిటువంటి సంఘటనలు జరగడం . .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- ప్రజాస్వామ్య బద్ధంగా నిబంధనలు తయారు చేయబడి వున్నాయి. వాటిప్రకారం మీరు వ్యవహరించండి

శ్రీ గుమ్మడి నరసయ్య, - మీ ప్రవర్తనకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాను

(శ్రీ గుమ్మడి నరసయ్య వాకౌట్ చేశారు)

శ్రీ కె. యర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, మొన్న జరిగిన సంఘటన దురదృష్టకరం అయినప్పటికీ కూడా ఈ రోజు చాలా ఉత్కృష్టమయిన రోజు. స్పీకర్ ఎన్నిక, బడ్జెట్ రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధికి కావలసిన బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేటప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ప్రతిపక్షాలు, ఉండడం మంచిది కాబట్టి ముఖ్యమంత్రి గారు ఉదార స్వభావంతో ఆయన ప్రవేశపెట్టిన సస్పెండ్ తీర్మానాన్ని విత్‌డ్రాచేసి, ఈనాటి సభ

*** Expunged as ordered by the Chair.

పొందాగా, గౌరవంగా జరపాలని, వారు ప్రవేశపెట్టిన సస్పెండ్ తీర్మానాన్ని రివోక్ చేయాలని మనవి చేస్తున్నాను.

మొన్న మిత్రులు నర్సిములుగారితో ఏకీభవిస్తూ అందరం వాకౌట్ చేశాము. వాళ్లకు న్యాయం జరగాలని సభ అంతా ఘోషిస్తుంది కాబట్టి, వారు తమ సీట్‌లోకి వస్తే తప్ప సభ జరగదు. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ యివ్వబోతున్నారు. మనం అందరం కలిసి ఆలోచించి సత్వరమైన న్యాయం జరిగేటట్లు చేద్దాము వారు సీట్లోకి వస్తే సభా కార్యక్రమాలు జరగడానికి అవకాశం కల్పించినట్లు అవుతుంది. తప్పకుండా మీవెంట అందరం ఉండి తక్షణ న్యాయం జరగడానికి తోడ్పడతాము. ప్రభుత్వం కూడా ముందుకు వస్తుంది. కాబట్టి వారు సీట్లోకి వచ్చి కార్యక్రమం జరపడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఈ మాటలను వారు అమలు చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు (తిరువూరు):- అధ్యక్షా, గుంటూరు జిల్లా చుండూరులో 8.50
జరిగినటువంటి దుస్సంఘటన, అరాచక సంఘటన, రాక్షస సంఘటన, మానవరహితమైనటు వంటి సంఘటన పట్ల మిత్రులు గౌరవ సభ్యులు నర్సింలు గారు పడుతున్న బాధ, ఆవేదన, తపనలో మేము భాగస్వాములు అవుతున్నాము. వారితో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాము. ఎల్లవేళలా యీసమస్య పరిష్కారానికి, వారికి న్యాయం జరిగే వరకు వారితో పాటు మేము భాగస్వాములుగా వుంటాము. అందుచేత బాధ్యత కలిగిన హరిజన గిరిజన సభ్యులు వారి అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నారు తప్ప వ్యతిరేకించడం లేదు. అయితే మీ ద్వారా వారికి నా అపీల్ ఏమంటే, వారు సీటులోకి వచ్చి కూర్చుంటే, సాయంత్రం మనమందరం కూర్చుని మాట్లాడుకొని ఏ విధమైనటువంటి న్యాయం జరుగాలో దాని కొరకు పోరాడుదాము. ఇట్లా న్యాయం జరుగని పక్షములో మనమందరము తీవ్రమైనటువంటి నిర్ణయాలు తీసుకోడానికి అవకాశము వుంటుంది. అవి అమలు జరుగుతాయి. కాని యిప్పటి వరకు, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత యిలాంటి సంఘటనలు మన దేశములో గాని, యీ రాష్ట్రములో గాని యిటీవలి సంఘటనతో పోల్చి చూచినప్పుడు యిప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించినటువంటి రాయితీలు, ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్ చేసినటువంటి రాయితీలు ఏ ప్రభుత్వం కూడ చేయదు, చేయలేదు అని నేను అనుకుంటున్నాను అవి అమలు జరగడానికి మనము కృషి చేద్దాము, తప్పకుండా వాటి వల్ల న్యాయం జరుగుతుంది, కాని వాటిని అందనివ్వకుండా, వాటి వల్ల ప్రయోజనం పొందకుండా ఆ [illegible] దూరము చేయడానికి ప్రయత్నం చేసే పెద్దలతో కూడ మనము మాట్లాడి వారికి ఆ రాయితీలు అందేటట్లు ఏర్పాటు చేయవలసిన బాధ్యత మన మీద ఉంది. గౌరవ మిత్రులు బాధ్యత కలిగిన పెద్దలు [illegible], మా దళిత వర్గాలకు చెందిన ప్రతినిధుల అభ్యర్థనను మన్నించి, వారు [illegible] కూర్చుని సభకు సహకరిస్తే, మనందరము కూర్చుని సాయంత్రము ఏర్పాటు [illegible]లో నిర్దిష్టమైనటువంటి కార్యక్రమము రూపొందించుకొని, ప్రభుత్వములో, ముఖ్యమంత్రి గారితో సంప్రదించి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేద్దామని మనవి చేస్తూ నా అభ్యర్థనను మన్నించాలని తమ ద్వారా నర్సింలు గారిని కోరుతున్నాను.

శ్రీ డి. నర్సయ్య (ఆసిఫాబాద్):- అధ్యక్షా, ఒక గౌరవ సభ్యుడు చుండూరులో జరిగినటువంటి సంఘటనకు నిరసనగా తనకు కేటాయించిన స్థానములో కూర్చోకుండా,

క్రింద కూర్చుని నిరసన తెలియజేస్తున్న సందర్భములో మనము సభను జరుపుకోవడం న్యాయం కాదని భావిస్తున్నాను. వారికి ఎంత బాధ వుందో మా అందరికి కూడ అంతే బాధ వుంది. వారితో మేము ఏకీభవిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ప్రకటించిన అన్ని విషయాలు సమగ్రంగా అమలు జరిపే విధంగా చూడాలని మేము అనుకుంటున్నాము. వారి మద్ధత్తుకు మేము మద్ధత్తు తెలియజేస్తున్నాము. ఈ విధంగా గాకుండా అందరు కూర్చుని ఒక అభిప్రాయానికి వచ్చే పద్ధతిలో ఆలోచించాలని, ఈ సభ జరిగేట్లు చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వారికి కేటాయించిన స్థానములో వారు కూర్చోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వారికి వున్న బాధ మాకూ వుంది. ఆ బాధను మేము కూడ పంచుకుంటున్నాము. చుండూరు హరిజనులకు న్యాయం జరిగే విదంగా చూడాలి. మా విజ్ఞప్తి మేరకు నర్సింలు గారు తమ స్థానములో కూర్చోవాలని కోరుతున్నాను. మీరు అయినా నచ్చ చెప్పి వారిని సీటులో కూర్చోబెట్టడానికి ప్రయత్నం చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. గణపతిరావు (నగరం):- అధ్యక్షా, ఈ రోజు సభా కార్యక్రమములో, రాష్ట్రాన్ని ఉద్వేత్తున వూపినటువంటి చుండూరు సంఘటనను విడిచిపెట్టి, యీ కార్యక్రమానికి ముఖ్యంగా ప్రాముఖ్యం యివ్వడానికి గర్విస్తున్నాను. ఎందుకంటే దేశములో, ముఖ్యంగా మన రాష్ట్రములో యీ రకమైనటువంటి దుర్ఘటన ఎప్పుడూ జరుగలేదు. అది మళ్లీ ఒకసారి జరుపబడుతుందేమోననే అనుమానం మాకు వుంది..నిన్న గుంటూరులో జరిగినటువంటి సంఘటను చూస్తే. హరిజనులు చేస్తున్న ఎజిటేషనుకు వ్యతిరేకంగా, దానిని అణచి వేయాలనే అభిప్రాయముతో, దానిని ముందుకు రాకుండా చేయాలనే అభిప్రాయంతో గుంటూరు జిల్లా నుండియే గాకుండా యితర ప్రాంతాలనుండి వచ్చి అనేక కార్యక్రమాలు సవర్ణ హిందువులు తీసుకున్న విషయము పత్రికా ముఖంగా మీకు తెలిసి వుంటుంది. దీనిలో ఒక అభిప్రాయాన్ని స్పష్టంగా మనవి చేస్తున్నాను. నేను 10, 11 తేదీలలో చుండూరులో వున్నాను. ఆ విషయాలు చూశాను. మన రష్ట్ర మంత్రివర్గములోని గుంటూరు జిల్లాకు చెందిన మంత్రుల ప్రమేయం కూడ యిందులో వుందని, వారు దీనిని చేశారనేది నిర్ద్వందంగా సాక్షాధారాలతో చెప్ప గలను. అదే విధంగా గుంటూరులో జరిగిన సంఘటన వీరి ప్రేరణతోనే జరిగిందని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుచేత సభా కార్యక్రమాలు అట్టిపెట్టి ముందుగా యీ కార్యక్రమం మీద చర్చించాలి. చర్చించిన తరువాత ముఖ్యమంత్రిగారి అభిప్రాయాన్ని మనము తెలుసుకోవాలి. వారు ఒక ప్రకటన చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఇవాల నర్సింలు గారు అక్కడ కూర్చోవడములో బేసబబు ఏమీ లేదు. సబబుగానే వుంది. He must sit there. The Assembly should go through all these things. అందుకని ఆయన కూర్చోవడములో తప్పు లేదు. కూర్చోవాలని, యీ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రిగారు ఒక కార్యక్రమం యిస్తే అది జరిగి తీరాలని, యీ చుండూరు కార్యక్రమాల వెనుక మంత్రుల యొక్క ప్రమేయం వుందని, ప్రభుత్వ ప్రమేయం వుందని, పోలీసుల ప్రమేయం వుందని, వీరందరు కలసి చేసినటువంటి కార్యక్రమము యిది అని స్పష్టంగా సాక్షాధారాలతో చూపించడానికి సిద్ధంగా వున్నానని, మిగతా కార్యక్రమాన్ని రద్దు చేసి ముందుగా దీనిమీద చర్చ చేయాలని ప్రతిపక్ష సభ్యుల వాదన మన వాదన విని కార్యక్రమం జరుపుకోడానికి, వారిని పిలిపించే కార్యక్రమము చేయాలని సభాముఖంగా మనవి చేస్తున్నాను.

డాక్టర్ టి. వెంకయ్య (తాడికొండ):- అధ్యక్షా, చుండూరు ఘటనలపై యీ రోజు మిత్రులు నర్సింలు గారి బయటాయింపు అతి సహజమైనటువంటి ఫీలింగును సభ ముందుకు తీసుకురావాలనే వుద్దేశముతో సభ్యులు చుండూరు మీద కేంద్రీకరించి ఆ సమస్యను పరిష్కారం చేసే దానికి, దళితులకు న్యాయం చేకూర్చే దానికి కావలసిన చర్యలు తీసుకోడానికి ప్రభుత్వానికి గుర్తింపు చేయడానికి ఆయన చేశారు చుండూరులో జరిగినటు వంటి అమానుషమైనటువంటి దారుణకాండను సభ మొత్తం ఖండిస్తున్నది. ఖండించి వారికి న్యాయం చేకూర్చవలసిన అవసరం ఉంది. ఈనాడు రాష్ట్రములో యావత్తు అగ్రవర్ణాల వారు ఏకమై దళితుల మీద సాగించే దారుణకాండను ఖండించి ఆ సమస్య మీద కాన్సెంట్రేట్ చేయడానికి నర్సింలు గారు అక్కడ కూర్చున్నారు. నేను నర్సింలు గారితో మనవి చేసేది ఏమంటే, సభ యావత్తు చుండూరు సంఘటన మీద స్పందించి దానికి పరిష్కార మార్గం చూపించి దళితులకు న్యాయం చేయడానికి, వారి మీద యితరత్రా దాడులు జరుగకుండా చూడడానికి ప్రభుత్వం మీద బాధ్యత వుందని గుర్తించి ఆయన కూడ వచ్చి యీ సమస్యను పరిష్కారం చేసే దానికి ఆయనకు వున్న భావాలను, ఉద్వేగపూరితమైనటువంటి ఆశయాలను సభాముఖంగా ప్రస్ఫుటం చేస్తే బాగుంటుంది తప్ప వారు అక్కడ కూర్చుని మేము యిక్కడ కూర్చుంటే సమస్య పరిష్కారం కాదు. దళితుల మీద జరిగినటువంటి అన్యాయము గురించి ప్రత్యేక డిస్కషన్ పెట్టుకొని సమస్యను పరిష్కారము చేస్తే బాగుంటుంది. మిత్రులు నర్సింలు గారు కూడ వచ్చి సీటులో కూర్చుని డిస్కషనులో పాల్గొని, వారి అభిప్రాయాలు తెలియపరిస్తే తప్పకుండా హరిజన సోదరులు, హరిజన యం.ఎల్.ఎ లు వారికి అండగా వుండి, చుండూరు ప్రజల కష్టాలను గట్టెక్కించడానికి, వుత్తరోత్తరా యిలాంటి దాడులు జరుగకుండా చేయడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. అందుకని మిత్రులు నర్సింలు గారు వచ్చి సీటులో కూర్చుని కార్యక్రమములో పాల్గొనవలసిందిగా సభాముఖంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్).- అధ్యక్షా, మొన్న అసెంబ్లీలో జరిగిన దురదృష్టకరమైన సంఘటన పైన ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగు దేశం సభ్యులను, మార్క్సిస్టు పార్టీ సభ్యులను మొత్తం 60 మందిని సస్పెండు చేయడం జరిగింది. అధ్యక్షా, మీ సమక్షంలో వారిని సస్పెండు చేయడం జరిగింది. అందుచేత మీ సమక్షంలో ఆ సస్పెన్షను రద్దు కావాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. ఆ సస్పెన్షనును రివోక్ చేస్తూ ముఖ్యమంత్రిగారు తీర్మానమును ప్రవేశ పెట్టవలసిన అవసరం వుంది. గౌరవ నీయులైన శ్రీ ఎన్. నరసింహులు గారికి కూడా నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఈనాడు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా మనమందరం కలిసి పోరాటం చేయవలసిన అవసరం ఉంది ఇది మనందరి సమిష్టి బాధ్యత చుండూరులో ఏ దుర్ఘటన జరిగిందో ఆ దుర్ఘటనకు సంబంధించి కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది మన రాష్ట్రంలో కుల పిశాచి ఏదైతే ఉందో దానిని నిర్మూలనానికి మనమందరం సమిష్టిగా పోరాటం చేయవలసిన బాధ్యత మనమీద వుంది డాక్టరు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఏదైతే ఉందో దానిలో అన్ని అవకాశాలు ఉన్నాయి కనుక ఈనాడు రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు జరపడానికి పరిపాలించే ప్రభుత్వంమీద కాని సభ్యులమీద కాని పెద్ద బాధ్యత ఉందని మరచిపోకూడదు అని మీద్వారా ముఖ్య మంత్రిగారికి ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఇది బడ్జెటు సెషను.

అందులో పార్టిసిపేట్ చేయుటకు అందరికీ అవకాశం కలిగించాలి. అందుచేత సస్పెండ అయిన సభ్యులందరు తిరిగి సమావేశంలో పాల్గొనుటకు ఆ సస్పెన్షనును రివోక్ చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు సహనంతో, ఓపికతో ఆలోచించి ఆ సస్పెన్షనును రద్దు చేయుటకు తిరిగి తీర్మానమును ప్రతిపాదించవలెనని మనవిచేస్తున్నాను. ఈవేళ బడ్జెటు ప్రవేశ పెడుతున్నారు; బైట ఎంతోమంది ఉండగా బడ్జెటును ప్రవేశ పెట్టుట ప్రజాస్వామానికి విరుద్ధం కనుక ఆ తీర్మానాన్ని ప్రవేశ పెట్టి సస్పెన్షనును రద్దు చేయాలని కోరుతున్నాను. సభ్యులయొక్క అనుమతితో సస్పెన్షను చేయడం జరిగింది కనుక హౌసును ప్రార్థిస్తున్నాను. సస్పెన్షను రద్దు గురించి సభ్యులందరు కూడా అంగీకరించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ సి. దాస్. (సత్యవేడు):- అధ్యక్షా, చుండూరులో జరిగినటువంటి ఘోరం, దాచకం ఒక దుర్ఘటనగా సోదర సభ్యులందరూ తమ అభిప్రాయములను వెలిబుచ్చారు. మొన్నటి రోజున శ్రీ ఎమ్. నరసింహులుగారు చాలా ఆవేదనతో మాట్లాడారు. దీనికి కారణం ఒక్కటే ఒకటి. గుంటూరు జిల్లాలో కారంచేడులో కాని నీరుకొండలో కాని చుండూరులో కాని ఈ మూడు ప్రాంతాలలో ఒకే పక్షానికి చెందిన వారికి అన్యాయం జరగడం చాలా విచారకరం. ఆ దృష్టితో ఈనాడు శ్రీ నరసింహులుగారు ఆవేదనతో అక్కడ కూర్చున్నారు. ఎవరైతే బాధితులు అయినారో వారందరికీ చాలా రాయితీలు ఇవ్వడానికి, సహాయం చేయడానికి ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చారు. అది చెప్పడమే కాకుండా అమలులోకి త్వరత్వరగా తీసుకొని రావాలి. ఒకే పక్షం వారికి - హరిజనులకే అన్యాయం జరగడం గురించి ప్రభుత్వం చాలా దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మూడుచోట్ల ఒక్క హరిజనులపైనే ఇంత ఘోరమైన దుర్ఘటన జరిగిందంటే దీని బ్యాక్‌గ్రౌండ్ ప్రభుత్వం కానీ పోలీసు కాని ముఖ్యమంత్రి కాని బాగా ఆలోచించి ఇకముందు ఇటువంటిది జరగకుండా చూడాలని కోరుతున్నాను. శ్రీ నరసింహులుగారు అక్కడినుంచి లేచి తమ సీటులో కూర్చోవలని కూడా కోరుతున్నాను. అధ్యక్షా, మీరు, ముఖ్యమంత్రిగారు శ్రీ నరసింహులు గారికి నచ్చచెప్పి సభా కార్యక్రమం నిర్వహించాలని కోరుతున్నాను.

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):- అధ్యక్షా, గౌరవనీయులైనటు వంటి వివిధ ప్రతిపక్ష పార్టీల తాలూకు నాయకులు మాట్లాడారు. అలాగే ప్రభుత్వ పక్షం నుంచి కూడా అనేకమంది మిత్రులు మాట్లాడడం జరిగింది. ఈనాడు మనముందు రెండు అంశాలు ఉన్నాయి. ఒకటి - గౌరవనీయులైనటువంటి శ్రీ నరసింహులుగారు మొన్న చెప్పినటువంటి మాటలను పునరుద్ఘాటిస్తూ ఈ సమస్యకు వెంటనే పరిష్కారం కావాలని వెల్ లో కూర్చున్నారు. వివిధ సభ్యులు అభిప్రాయాలు ఏవైతే వెల్లడించారో వాటితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. వారు వచ్చి కూర్చొని చర్చలు చేసుకొని - ప్రభుత్వం కూడా తీవ్రంగా ఆలోచిస్తుంది కనుక - శాసనసభ్యులు అనేకమంది మీ ఆలోచనలతో మేము కూడా ఏకీభవిస్తున్నాము రండి అని చెప్పారు కనుక వారు లేచి వచ్చి కూర్చొని సభను గౌరవ ప్రదంగా నడిపించు కొనడానికి దోహద పడవలసిందిగా, తోడ్పడవలసిందిగా కోరుతున్నాను. రెండవది - ప్రధాన ప్రతిపక్షం అయినటువంటి తెలుగు దేశం పార్టీ తాలూకు శాసనసభ్యులను మొన్న ఏ పరిస్థితులలో శాసనసభనుంచి సస్పెండు చేయవలసి వచ్చిందో మీకు నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. సభకు మొత్తానికి కూడా తెలుసు. సొంత

పక్షానికి సంబంధించినంతవరకు ఒక మాట స్పష్టం చేయదలచుకున్నాను. ఇలాగ ప్రధాన ప్రతిపక్షం కాదు, – ఏ ఒక్క సభ్యుడిని ఈ రీతిగా సస్పెండుచేసి సభను నడుపుకోవాలనే ఆలోచన కాని అలాగే నడుపుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుందని కాని, అలాగ నడుపుకుంటే సభకు నిండుతనం వస్తుందని కాని మేము ఏమాత్రం ఆలోచన చేయడం లేదు. మా అభిప్రాయాలు చాలా స్పష్టంగా మనవిచేసాము. ఈ పరిస్థితి రాకూడదని అనుక్షణం కోరుతున్నాము. సభ ప్రారంభం అయినప్పటినుంచి తమరు సభను 10 నిముషములు ఎడ్జర్నుచేసి తరువాత సమావేశం అవుదామని చెప్పినా సాధ్యం అవుతుందని రెండు గంటల వరకు ఆ పార్టీ నాయకులతోను, మిగిలిన పార్టీ నాయకులతోను – మధ్యలో తమతో కూడా మాట్లాడి ఏరకంగా అయినా తీవ్రమైన చర్యకు, వాంఛనీయం కానటువంటి చర్యకు మనం పాల్పడకుండా తప్పిద్దామనే ప్రయత్నం ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసింది. చాలా పట్టుదలతో చేసింది అనే మాట నేను ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఎంత చేసినా దురదృష్టవశాత్తు ఏదైతే జరుగకూడదని అనుకున్నామో అదే జరిగింది. ఈవేళ కూడా తిరిగి ప్రభుత్వ పక్షానికి సస్పెన్షను రివోక్ చేసే విషయంలో తమరు ఆలోచన చేసినా – లేదా మిత్రులు చెప్పిన మాటలు దృష్టిలో ఉంచుకొని సభానాయకులు ముఖ్యమంత్రిగారు కూడా తప్పకుండా ఆలోచిస్తారు, అభ్యంతరం ఉంటుందని నేను అనుకోను. ఈ సభ మొన్ననే ప్రారంభం అయింది. ఇది బడ్జెటు సమావేశం మనం దాదాపుగా ఒక నెల రోజులకు తగ్గకుండా కూర్చొని సభా కార్యక్రమాలు నిర్వహించవలసిన అవసరం ఉంది. వాతావరణం సక్రమంగా ఉంటే తప్ప మొన్న జరిగినటువంటి దురదృష్టకరమైన వాతావరణం మరల తిరిగి పునరావృతం కాకుండా పాలకపక్షం, అలాగే ప్రతిపక్ష నాయకులు కూడా వారి శక్తిని, వారి తోడ్పాటును అందించాలని నేను కోరుతున్నాను. మీరు ఆలోచన చేయండి. మీరు వారితో మాట్లాడండి. మొన్న ఏవైతే జరిగాయో అవి తిరిగి పునరావృతం కాకుండా ఉంటే తప్పకుండా ఒక విషయం కూడా అదనంగా ఈ సభ సమయాన్ని వృధా చేయకుండానే బహుశా ముఖ్యమంత్రిగారు కూడా సస్పెన్షను రివోక్ చేయడానికి అంగీకరిస్తారని అనడంలో నాకు ఎటుఎంటి సందేహం లేదు వారు లేకుండా వెలితిగా ఉన్నటువంటి సభలో చర్చలు చేసుకోవాలని కాని ఏదో పాలకపక్షం పరుగులు తీసు బిల్సు పాస్ చేసుకోవాలని ఆలోచన కాని ఎంతమాత్రం లేదు. వారు కూడా ఉండి చర్చలలో పాల్గొని వారి సలహాలు కూడా ఇస్తే బాగుంటుందని అనుకున్నాము. మొన్న సస్పెండు అయినవారే కాకుండా పెద్దలు, ప్రతిపక్ష నాయకులు అయిన శ్రీ ఎన్.టి. రామారావుగారు ఉన్నారు. నేను అనుకున్నాను. వారు సస్పెన్షనులో లేరు కనుక ఈవేళ వారు సభలోకి వచ్చి వారి సలహా కానీ సభ బాగా నడుపుకునే దానికి కావలసినటువంటి ఆలోచన కాని వారు అందజేస్తే బాగుంటుందని అనుకున్నాను వారు రాక పోయినప్పటికే మీరు కూడా ఆలోచించండి సభను గౌరవప్రదంగా జరుపుకునే ఒక మంచి వాతావరణాన్ని మనం క్రియేట్ చేసుకొని చేసుకోవచ్చు. ఈ సస్పెన్షను రద్దు గురించి ఎంతసేపు ఆలోచించనక్కరలేదు దానిని మనం ఉపసంహారించుకోవచ్చు అనే మాట నేను మనవి చేస్తున్నాను

శ్రీ యన్. గణపతిరావు – నిన్న యిక్కడ సభా కార్యక్రమాలు జరుపుకున్న సందర్భములో స్పీకరు ఎన్నిక అనంతరం వెంటనే ముఖ్యమంత్రిగారు యీ సంఘటనపై ప్రకటన చేస్తామని చెప్పినట్లు విన్నాను. అది వాస్తవం అని భావిస్తున్నాను ఆ ప్రకటనను

దృష్టిలో పెట్టుకుని నరిసింహులు గారిని యధాస్థానములో కూర్చోవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, ఈ రోజు సభలో నిండుతనం కన్పించడం లేదు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ సభ్యులు వారి తీవ్ర అభ్యంతరాన్ని తెలియ చేస్తూ వారి నిరసనను వ్యక్తము చేస్తూ ఈ సభను వారు స్థంభింపచేసినటువంటి విషయం మన అందరికి తెలిసినదే. సస్పెండు చేసి సభ్యులను బయటకు పంపించినటువంటి విషయాన్ని సబబా కాదా అని చర్చనీయాంశము చేయకండి. వారము రోజులు పాటు వారిని సస్పెండు చేసినారు. వారి మీద ఉన్నటువంటి సస్పెన్షను తొలగించి వారిని సభలోకి పిలిపించి సభా కార్యక్రమాలు సవ్యముగా సాగే అవకాశం కల్పించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరు తున్నాను. ప్రజాస్వామ్యంలో యిటువంటి సాంప్రదాయాలు సాగుతూనే ఉంటాయి. నిరసన అనేది ప్రతిపక్షం, స్వపక్షం అని కాకుండా ఇటువంటి సందర్భాలలో ఇటువంటి సంఘటనలు జరిగినట్లు మన అందరికి తెలిసినదే. గతములో ఈ విధముగా కాంగ్రెసు వారు ఎన్నో సార్లు చేసినారు. రోశయ్యగారిని నేను కూడా ఎన్నో సార్లు బ్రతిమలాడాను. మీరు కూడా ప్రతి పక్షంలో ఉన్నప్పుడు మిమ్ములను కూడా బ్రతిమాలిన రోజులు ఉన్నాయి. ప్రత్యేకంగా నేను చెప్పవలసింది ఏమీ ఉందని అనుకోవడం లేదు. ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వము వారు, ప్రతిపక్ష సభ్యులనువారిని లోపలికి పిలిపించి సభ ప్రజాస్వామ్య పద్ధతిలో సక్రమంగా సాగే పద్ధతిలో నడిపే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను. శ్రీ నరిసింహులు గారిని నేను ప్రత్యేకంగా కోరేది ఏమిటంటే - వారు నిరసన వ్యక్తము చేసినారు. సభను ఆర్డరులో ఉంచేంతవరకు సభను నడిపించడం కష్టసాధ్యము అయిన విషయం. సభ సక్రమంగా సాగే అవసరం ఉంది. ప్రత్యేకంగా వారు అచ్చట లేచి వచ్చి వారి స్థానములో కూర్చుని ఈ సభ ద్వారా ఆ విషయాన్ని చర్చకు తీసుకుని వచ్చి పరిష్కారం మార్గాన్ని కనుగొనాలని కాబట్టి వారు లేచి వచ్చి వారి స్థానములో కూర్చోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా చుండూరులో జరిగినటువంటి సంఘటనలు విషయంలో మొన్నటి రోజున మేము కూడా ఈ సభలో నిరసన వ్యక్తము చేస్తూ సభ నుంచి వాకౌట్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ నరసింహులు గారు యిప్పుడు అక్కడ కూర్చున్నారు. చుండూరు సంఘటనల విషయంలో వారితో ఏకీభవిస్తున్నాము. రాష్ట్రములో ప్రతి ఒక శాసనసభ్యుడు ఈ సంఘటనను ఖండిస్తున్నారు. అందరికి భాగము ఉంటుందని మనవి చేస్తున్నాను. న్యాయం జరిగేటట్లు చూస్తామని వారికి మనవి చేస్తున్నాను. దయచేసి శ్రీ నరసింహులు గారు వారి స్థానానికి వచ్చి చర్చలో పాల్గొనే అవకాశం అందరికి కల్పించవలసిందిగా ప్రార్థిస్తూ తమ ద్వారా నరిసింహులు గారిని కోరుతున్నాను.

శ్రీ డి. నర్సింగరావు (సికందరాబాదు):- అధ్యక్షా, చుండూరులో జరిగినటువంటి దారుణ సంఘటనల విషయంలో ఈ రాష్ట్రము మాత్రమే కాదు, దేశ ప్రజలే కాదు, మొత్తం ప్రపంచం అంతా విచారించదగ్గ విషయం. కేవలం యస్.సి మెంబర్సు మాత్రమే కాకుండా యిటువంటి పరిస్థితులు ఉన్నప్పుడు ప్రతి మనిషి దారుణంగా ఖండించవలసిన అవసరం ఉంది. నీరుకొండలో, కారంచేడులో యిటువంటి సంఘటనలు జరిగినప్పుడు అప్పటి ముఖ్య మంత్రులు ఎటువంటి చర్యలు తీసుకున్నారో యిక్కడ వారికి తెలుసు. అక్కడ ఈ సంఘటనలు

జరిగిన వెంటనే ముఖ్యమంత్రి గారికి ఏ యస్.సీ మెంబర్సు చెప్పకుండానే అంతకంటే ముందుగానే ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్ళారు, జరిగిన నష్టాన్ని విచారించి వారు దయతో చనిపోయిన వారికి ఒక్కొక్క కుటుంబానికి ఒక లక్ష రూపాయలు చొప్పున ఎనౌన్సు చేయడం జరిగింది. యిప్పుడు వారు తీసుకున్న చర్యలు కంపేరు చేస్తే యిదివరలో ఎవరూ యిటువంటి చర్యలు తీసుకోలేదు. అక్కడ జరిగినటువంటి సంఘటన చాలా దారుణమైన సంఘటన. ఒక లక్ష రూపాయలతో బ్రతుకు తిరిగి రాదు. ఒక లక్ష రూపాయలు కుటుంబానికి యిస్తే చని పోయిన కుటుంబాలు జీవించలేవు. కాబట్టి 10 లక్షల రూపాయలు ఒక్కొక్క కుటుంబానికి యిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. నరిసింహులు గారు అక్కడ కూర్చున్నారు. మనం అందరం కూర్చుంటే చాలా బాగుంటుంది. వారు అక్కడ కూర్చునందుకు అభినందిస్తున్నాను. జరిగిన సంఘటన పట్ల ఆలోచిస్తే మనం అందరం అక్కడ కూర్చోవలసిన వారమే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— క్లుప్తముగా ముగించండి.

శ్రీ డి. నర్సింగరావు:— అందరికి ఎంతోసేపు మాట్లాడడానికి అవకాశం యిచ్చారు. రోశయ్య గారికి ఎంతో సమయం యిచ్చారు. నా యిష్టం వచ్చినంత సేపూ మాట్లాడుతాను. యిటువంటి సంఘటనలు యిదివరకు ఎన్నో జరిగినవి ఉన్నాయి. నేను కూడా అక్కడ కూర్చుంటే బాగుంటుంది. మరల యింకొక రోజున యిటువంటి సంఘటన జరగదని ఏమి ఉంది? జరుగుతూనే ఉంది. జరగదు, వద్దు అంటే జరుగుతూనే ఉంది....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— దీని కోసము క్రమబద్ధమైన చర్చ జరుగుతుంది.

శ్రీ డి. నర్సింగ్‌రావు :— ఎప్పుడు దీనికి ఫుల్‌స్టాప్ పెడతారు? యస్.సీలు అందరు అక్కడ కూర్చోవాలి స్థలము ఉంటే, దీని మీద యిప్పటి వరకు తీసుకున్న యాక్షన ఏమిటి? యిటువంటి సంఘటనలు ఎన్నో పర్యాయాలు జరిగినవి. యస్.సీ.లకు సంబంధించి అంటరానితనము కేసుల విషయంలో ఎవరినైనా శిక్షించిన కేసు ఒక్కటైనా ఉందా? నల్లగొండలో జరిగిన దారుణ సంఘటన వెంటనే ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్య పట్ల నేను ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను కాని ఆ తరువాత ఏమి యాక్షన్ తీసుకున్నట్లు కన్పించడం లేదు. పత్రికలలో కన్పిచడమే తప్ప ఏమి యాక్షను కన్పించడం లేదు. యిటువంటి సంఘటనలు విషయంలో అనేక పర్యాయాలు చర్చించడం జరిగింది. శాసనసభలో దీనికి ఎప్పుడు కూడా పరిష్కార మార్గం కనుకొనలేక పోయినాము. మన అందరం చర్చించి దీని మీద ఒక తీర్మానం చేసి యిటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూసినట్లయితే యస్.సి.లే కాకుండా యావత్ భారతదేశము జోహార్లు అర్పిస్తుంది. నరిశింహాలు గారు లేచి యిక్కడకు వచ్చి మొత్తం సభ అంతా మాట్లాడానికి అవకాశం కల్పించి యిటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా సభ చర్యలు తీసుకునేందుకు అవకాశం కల్పించడానికి వారు లేచి వస్తే బాగుంటుంది. దీనికి యింతటితో ఫుల్‌స్టాప్ పెట్టి దీనిమీద చక్కని తీర్మానంచేసి, పునరావృతం కాకుండా చూడాలి. ముఖ్యమంత్రి గారు తీసుకున్నటువంటి చర్యలకు అభినందిస్తున్నాను. వారు మొన్న జరిగిన సి.యల్.పి.

సమావేశములో ఒక హరిజనుడుగా వారికి సహాయం చేస్తాను అని చెప్పినారు. వారికి రక్షణ కల్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అన్ని పక్షాల వారి భావాలతోను, ఆవేశాలతోను నేను కూడా పాలు పంచుకుంటూ నరశింహులు గారిని వారి స్థానానికి వచ్చి కూర్చోవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను. వారి బాధను, వారి ఆవేదనను అర్థము చేసుకుంటూ దీని గురించి పరిష్కారము చేయాలని నేను కూడా వ్యక్తము చేస్తున్నాను. కాబట్టి నరశింహులు గారిని వారి సీటులోనికి వచ్చి కూర్చోవాలని కోరుతున్నాను.

(సభ్యులు శ్రీ యం. నరశింహులు గారని డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నాయకులు శ్రీ జె.కె. రెడ్డి గారు తీసుకుని వచ్చి వారి స్థానములో కూర్చోబెట్టారు)

(ఇంటరప్షన్)

·20 మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అవకాశము ఇస్తాను. ఇప్పుడు కాదు. కూర్చోండి. నో ఫర్దర్ డిస్కషన్. ముందూరు సబ్జెక్టు మీద అవకాశము ఇస్తాను.

వివిధ పార్టీ నాయకులు, గౌరవ సభ్యులు అనేక మంది చేసిన విజ్ఞప్తును దృష్టిలో పెట్టుకొని, ముఖ్యమంత్రిగారు, మొన్న సస్పెండు చేసిన 60 మంది సభ్యుల విషయంలో పునరాలోచన చేస్తే బాగుంటుంది. అది ప్రజాస్వామ్యానికి సభ నిండుదనానికి గౌరవప్రదంగా వుంటుందని నా అభిప్రాయం...

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. జనార్థనరెడ్డి) :- గౌరవ ప్రతిపక్ష నాయకులు, ఇప్పుడున్న వారంతా, 17వ తేదీన తమ చాంబరులో జరిపిన విషయాలు అందరికి తెలుసు. బహుశా ఇప్పుడున్న ప్రతిపక్ష నాయకులు అందరికంటే కూడా సస్పెన్షన్ వరకు సమస్య పోకుడదని భావంచి మూడు గంటలు ఈ విషయం మీద చర్చించడానికి పూనుకొన్న వాళ్లలో నేను మొదటి వాడని, సభ హుందాగా నడిచేటట్లు చూచే బాధ్యత నాపై ఎక్కువగా వుంది. కాబట్టి, పరిస్థితి చేయిదాటిపోయిందనే నిర్ణయం నేను చేసింది కాదు, అందరం చేసింది. సస్పెండు చేయాలనే కోరికతో వారు చేసింది మాత్రం కాదు. పరిస్థితులు ఆ విధంగా వచ్చాయి. నాకు బాధతో కూడిన విషయంగా ఆ రోజే చెప్పాను చేస్తున్నాననే. గౌరవ సభ్యులు సభకు హుందాతనాన్ని చేకూర్చడానికి ప్రయత్నం చేయాలని కోరినప్పుడు, మొదటి నుండి హుందాతనాన్ని కాపాడడానికే వున్నానని చెప్పడానికే ముందు నిలబడ్డాను. వారం రోజులు అవసరం లేదని నర్సిరెడ్డిగారు అన్నారు వారము కాదు. ఒక గంట కూడా అక్కర లేదనేమాటగా అంటున్నాను. తమరు ఆ గౌరవ స్థానములో వుంది. సభా కార్యక్రమాలను నిర్వహించే పెద్దలు, బాధ్యత వహించిన పెద్దలు. మీరు అక్కడ కూర్చొని వుంటే మీకు కలిగించిన ఇబ్బందిని – సభను నడవకుండా చేయడానికి ఒక వ్యక్తి చాలు. 60 మంది అవసరం లేదు. కానీ మనమందరం కలిసి నిర్వహించవలసిన బాధ్యతలో ఈ సభ జరగకూడదని నిర్ణయం చేసినప్పుడు. సభను జరిపించవలసిన ~~అవసరం~~ మనందరి దృష్టిలో వున్నప్పుడు, ఇటువంటి అన్ప్లెజెంట్ డెసిషన్ వచ్చిందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు సభ్యులందరూ కూడా కోరారు. కనుక నేను, మీ అనుమతితో. Sir, now I beg to move. "That under

Sub-clause 2 of Rule 300 of the Rules, Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, this House resolves to terminate the suspension of 60 Members, made on 17-8-1991."

Mr. Speaker:- Motion moved.

The question is:

"That this House resolves to terminate the suspension of the Members who were suspended by the House on 17-8-1991."

(Pause)

The Motion was adopted and the suspension was terminated.

సభాకార్యక్రమము

Mr. Deputy Speaker:- Now we shall go the Question Hour.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- అధ్యక్షా, చుండూరు సంగతిని గాలికి వదలివేసి, రొటీన్ మ్యాటర్‌ను తీసుకుంటూ వుంటే-We will become Neros in the eyes of the public, if we allow the Question Hour. We are fiddling.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చుండూరు సమస్యపై ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ చేస్తారు. మొన్ననే ముఖ్యమంత్రిగారు నా పర్మిషన్ తీసుకున్నారు. We shall go to the Question Hour now.

(Interruptions)

Sri Nallapareddi Srinivasul Reddi:- Sir, Tsundur issue should get a preferential priority.

Mr. Deputy Speaker:- The Hon'ble Chief Minister is going to make a Statement.

Sri Nallapareddi Srinivasul Reddi:- Sir, what is the use of giving Statements by the Chief Minister. He has given a

dozen statements outside the Assembly. What is the use? It is not desirable to take up the Question Hour and other Questions in the interest of the public and in the interest of the State. I am submitting to you and I am leaving it to you Sir.

Mr. Deputy Speaker:- That issue has already been highlighted and it will come.

Sri Ch. Vidyasagar Rao:- Sir, we have given an Adjournment Motion.

Mr. Deputy Speaker:- Because the Hon'ble Chief Minister is going to make a Statement and discussion will be held, the Adjournment Motion is disallowed.

Now Question No. 3993 please. The Minister for Animal Husbandry and Fisheries will answer.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### ఇతర రాష్ట్రాలకు మిగులు పాల సరఫరా

1-

*3993- సర్వశ్రీ టి. పురుషోత్తమరావు, సి. నర్సిరెడ్డి:- పశు సంవర్ధక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని మిగులు పాలను జాతీయ పాలగ్రిడ్ క్రింద ఇతర రాష్ట్రాలకు పంపుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, మన రాష్ట్రంనుండి ఏఏ ప్రదేశాల నుంచి, ఏఏ రాష్ట్రాలకు పాలను ఎగుమతి చేస్తున్నారు, ఆ పాల పరిమాణం ఎంత;

(ఇ) హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో పాలకున్న గిరాకీలో 50 శాతాన్ని మాత్రమే ఎ.పి.డి.డి.సి.ఎఫ్. తీర్చుతున్న విషయం వాస్తవమేనా;

(ఈ) రాష్ట్రపు అవసరాలకు లోటు వుండగా ఇతర రాష్ట్రాలకు పాలను ఎగుమతి చేయడం వెనుకగల హేతుబద్ధత ఏమి?

పశు సంవర్థక శాఖ, పాడి పరిశ్రమల శాఖల మంత్రి (శ్రీ సంగీత వెంకటరెడ్డి):- (అ) అవునండి.

(ఆ) విశాఖపట్నం, గుంటూర్ల నుండి ప్రతి రోజూ కలకత్తాకు 35 వేల లీటర్లు, చిత్తూరు, నెల్లూరుల నుండి కర్నాటకకు 50 వేల లీటర్లు, విశాఖపట్నము నుండి ఒరిస్సాకు 6 వేల లీటర్లు, నెల్లూరు, చిత్తూర్ల నుండి కేరళకు 45 వేల లీటర్లు, కడప నుండి మహారాష్ట్రకు 10 వేల లీటర్లు, పాలు డెయిలీ పంపిస్తున్నాము.

(ఇ) లేదండి.

(ఈ) తావు లేదు.

శ్రీ టి. పురుషోత్తమ రావు :- మంత్రిగారు సమాధానమిస్తూ, ఇపుడు పాల సరఫరా సరిపోయేంత చేస్తున్నామని అన్నారు. ఏ ఏ ప్రాంతములో ఎంతెంత అవసరముంది? ఎంత సప్లయి చేశారు? ఏ దామాషా ప్రకారం పూర్తిగా సరిపోయేంత పాలు చేస్తున్నారో తెలియ జేయాలి. ఇపుడు రోజూ రాష్ట్రములో పాల సరఫరా ఏ రేటు ప్రకారం అమ్ముతున్నారు? ఇతర రాష్ట్రాలకు పంపుతున్నప్పుడు ఇతర రాష్ట్రాల నుండి మీరు ఏ రేటు ప్రకారం తీసు కొంటున్నారు? రైతుల నుండి మీరు పాలు కొంటున్నప్పుడు మీరు ఇచ్చే ధర ఎంత? మీరు తీసుకొన్నప్పుడు అప్పుడున్న ఫ్యాట్ కంటెంట్ ఎంత? మీరు వినియోగదార్లకు ఇచ్చేటప్పుడు వున్న పాల కంటెంట్ ఎంత? ధర ఎంత? అంతేకాకుండా మన రాష్ట్రములో గత 10 సంవత్స రాలుగా ఉత్పత్తి రేటు డెయిర్‌వేజ్ ఎంత? మనకు సంపూర్ణంగా పాల ఉత్పత్తి జరుగు తున్నదా? జరగకపోతే కారణాలు ఏమి?

శ్రీ సంగీత వెంకటరెడ్డి:- మన రాష్ట్రములో రోజువారి ఎనిమిదిన్నర లక్షల లీటర్ల పాలు వస్తున్నాయి. కానీ మన రాష్ట్ర అవసరాలు 6 లక్షల లీటర్లు వుంది. అవి పోనూ, మిగిలిన పాలు ఇతర రాష్ట్రాలకు సప్లయి చేస్తున్నాము. అయితే గౌరవ సభ్యులు చెప్పినట్లు, మన హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో 50 శాతం మీరు ఇస్తున్నారు, 50 శాతం గొడవగా వుందని అంటున్నారు. ఇప్పటివరకు అటువంటి రిపోర్టు రాలేదు. ఇంకా మిల్కు కావలెనని, బూత్‌లు కావాలని అడిగితే సప్లయి చేయడానికి సిద్ధంగా వున్నాము. ఇంకా 2-3 ప్రశ్నలు అడిగారు సపరేట్ ప్రశ్న వేస్తే సమాధానము చెబుతాను.

Mr. Deputy Speaker:- Question No. 2556 - Minister for Tribal Welfare please.

Sri K. Prabhakara Rao (Amalapuram):- Sir, in the Agenda circulated to us that question was struck off.

Mr. Deputy Speaker:- Yes, but in view of termination of suspension of 60 members, that question is taken up. That is why I am asking the Hon'ble Minister to answer.

Tab No. 171-3

Sri K. Prabhakara Rao:- But there is none to put the question Sir. Those Members are not here.

Sri Nallapareddi Srinivasul Reddi:- Sir, I am putting the Question.

Mr. Deputy Speaker:- Yes, now the Hon'ble Minister will answer.

## ACTION PLAN FOR TRIBAL UPLIFTMENT

2-

*2556-Q.- Sri P. Ashok Gajapathi Raju:- Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) whether it is a fact that the State Government have formulated an action plan for Tribal Upliftment during 1990-91 and 1991-92 at a cost of Rs. 65 crores;

(b) whether it is also a fact that the areas covered by the ITDA of Srikakulam and Parvatipuram in the Srikakulam and Vijayanagaram Districts have been omitted from the said action plan;

(c) whether such a step result in denial of assistance to these areas; and

(d) if so, whether the State Government initiate action to correct this incongruous situation?

Minister for Tribal Welfare (Sri K. Bhim Rao):- Sir, (a) Yes, Sir.

(b) Eventhough Integrated Tribal Development Agencies of Seethampet and Parvathipuram in the Districts of Srikakulam and Vizianagaram respectively are not originally contemplated to be covered under the Action Plan for Tribal upliftment as those areas have had the benefit of intensive development programmes under Girijan Development Blocks, these two Districts have been covered later under the Special Area Development Programmes.

(c) Does not arise.

(d) Does not arise.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఈ ట్రయిబలు అభివృద్ధిమెంటు కోసము ఏక్షన్ 9 ప్లాన్ 65 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేశాము అన్నారు. ఎంత, ఎవరి సహాయముతో ఈ ఉ స్కీము, ఏ ఏజన్సీ సహాయముతో చేపట్టాము? దాని లక్ష్యము ఏమిటి? 1990-91 సంవత్సరంలో సగం భాగం అయిపోయింది కదా, ఇంతవరకు ఎంత ఖర్చు చేశారు?

(Pause)

వారికి అర్థము . . . . ఇంగ్లీషులో చెబుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- చెప్పండి.

Sri M. Omkar:- I would like to know with whose assistance we have started the scheme - whether it is Central Government or World Bank or any other agency. Secondly, half of the period of contemplated scheme was over. During that period, how much money was spent and which schemes? Thirdly, what are the areas included in this Plan?

శ్రీ కె. భీమ్‌రావు:- నేను డిటేల్డు రిపోర్టు తరువాత ఎగ్జామిన్ చేసి పంపిస్తాను.

Mr. Deputy Speaker:- He wants to know whether the amount allotted under the scheme was spent or not.

Sri K. Bhim Rao:- Originally, Srikakulam and Vizianagaram districts were not included under this Rs. 65 crores Plan. Later on, these two districts were included under the Special Area Development Programme, which our Hon. Chief Minister announced on 12th January at Paderu. The G.O. was also issued on 28th January, 1991. This programme costs Rs. 20 crores, but the budget has not yet been released.

శ్రీ ఎం. ఓంకార్:- ఈ స్కీము ఆశయాలు ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవి చాల వెడుగా ఉంటాయి.

శ్రీ ఎం. ఓంకార్:- ఒక్క సంగతి బ్రాడ్‌గా చెప్పమనండి. డిటేల్సు అక్కరలేదు. ప్లాన్ యొక్క మెయిన్ అబ్జెక్టువ్స్ ఏమిటి?

Sri K. Bhim Rao:- The main aim of the Plan is to develop tribal areas, especially communication, irrigation, electricity, etc.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):- ఈ 65 కోట్లు ట్రైయిబలు ఏరియాని డెవలప్ చేయడానికి అని మంత్రిగారు అంటున్నారు. సంతోషం. కాని ఈ ప్రశ్నలో ఆ రెండు జిల్లాలను మినహాయించిన విషయం వాస్తవమేనా అని అడగడం జరిగింది. యావత్తు ట్రైయిబలు ఏరియా ఎందుకు కవరు కావడం లేదు, ట్రైయిబలు ఏరియాలను డెవలప్ చేయాలి అని అన్నప్పుడు రెండు జిల్లాలను ఎందుకు మినహాయించవలసివచ్చింది?

Sri N. Janardhan Reddy:- There is a little bit of confusion about this. The question related to Remote Area Development Works. It is not directly looked after by the Tribal Welfare Department, but it is being looked after by the Chief Minister. మామూలుగా గిరిజన వెల్ఫేరుకి ఒకటే స్కీము ఉంది. ఈ ప్రశ్న పొరబాటుని ట్రైయబల్ వెల్ఫేరుకి పోయింది. అసలు ఇది చీఫ్ మినిష్టరు ఆన్సరు చేయాలి. దీనిని పోస్టుపోన్ చేయండి. చీఫ్ మినిష్టరు ఆన్సరు చేస్తారు.

Mr. Deputy Speaker:- The question is postponed and it will be answered by the Hon. Chief Minister.

శ్రీ ఎం. ఓంకార్:- రిమోట్ ఏరియా డెవలప్‌మెంటు స్కీము వేరు. ఈ 65 కోట్లు అది వేరు. ఈ రెండు కలపకండి.

శ్రీ ఎం.బి. చౌహాన్:- వారు రిమోట్ ఏరియా డెవలప్‌మెంటు కాకుండా ఇది స్పెషల్ అంటున్నారు. కాబట్టి దీనిని వాయిదా వేసి చీఫ్ మినిష్టరుగారిని ఆన్సరు చేయమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పోస్టుపోన్ చేశాను.

## గర్భిణీ స్త్రీలకు ప్రపంచ బ్యాంకు సహాయం

3-

*3170-(ఎ)- సర్వశ్రీ ఎ. మోహన్ రెడ్డి (మదనపల్లి), పి. వీరన్న (మహబూబ్ నగర్):- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గర్భిణీ స్త్రీలు మరియు ఆరు సంవత్సరాలలోపు వయసు పిల్లల సంక్షేమానికి ఏదేని ప్రపంచ బ్యాంకు సహాయం రానున్నదా;

(ఆ) అయినచో, ఆ సహాయం ఏ తేదీనుండి వచ్చును; ఎంతమంది గర్భిణీస్త్రీలు మరియు శిశువులు లబ్ధిపొందు అవకాశమున్నది?

మహిళా, శిశు సంక్షేమ శాఖమంత్రి డా· శ్రీమతి జి· కుతూహలమ్మ:–(అ) అవునండి·

(ఆ) ప్రపంచ బ్యాంకు సహాయం తోనే ఐ·సి·డి·ఎస్· కార్యక్రమాన్ని ఇటీవలె కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది· రూ· 130·79 కోట్ల మొత్తంతో రాష్ట్రంలో దీనిని అమలు పరచడానికి అనిమతి ఇచ్చింది· ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు, గర్భవతులకు బాలింతలకు ఈ ప్రాజెక్టు వర్తిస్తుంది· ప్రపంచ బ్యాంకు సహాయం చేసే ఈ ప్రాజెక్టు యావత్తు 6 సంవత్సరాల పాటు 110 బ్లాకులలో అంచెలంచెలుగా అమలు జరుగుతుంది· దానివల్ల 1·92 లక్షలమంది గర్భవతులు, బాలింతలు, 8·8 లక్షల మంది 6 సంవత్సరాల లోపు పిల్లలు ప్రయోజనం పొందుతారు·

శ్రీ పి·వీరన్న:– ఈ ప్రోగ్రామ్ను ఇంప్లిమెంటు చేసే దానికి ఏదైనా టైము బవుండు ప్రోగ్రాము ఉందా? ఉంటే ఈ మధ్యనే రాష్ట్ర ప్రభుత్వం వారు గర్భిణీ స్త్రీలకు పెన్షన్ ఎనౌన్స్ చేసినారు, దానికి 18 చొప్పున ఒక యూనిట్‌ని ప్రయిమరీ హెల్త్ సెంటరు యూనిట్ మండల యూనిట్ అని నిర్ధారణ చేయకుండా డబ్బు రిలీజు చేయడం జరిగింది· ఆ ప్రకారం ఎంత ఖర్చు పెడతారు? దానికి టైమ్ బవుండు ప్రోగ్రాము పెడితే బాగుంటుంది· గర్భిణీ స్త్రీల కోసం ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన డబ్బు ఏ పరిధిలో ఖర్చు పెట్టాలి అనేది నిర్దుష్టముగా ఏదైనా చెబుతారా?

జి· కుతూహలమ్మ:– వరల్డు బ్యాంకు సహాయముతో చేపట్టబోయే ఈ ప్రాజెక్టు 6 సంవత్సరాలు కాలం ఉంటుంది· ఇది 1990–91వ సంవత్సరంలో ప్రవేశ పెట్టబడింది· 1995–96 వరకు ఈ ప్రాజెక్టు ఉంటుంది· ఈ కేటాయించిన మొత్తం కూడ సంవత్సరాలవారీగా కేంద్రప్రభుత్వం నుంచి సెంటుపెర్సంటు సబ్సిడీతో సహాయం అందుతుంది· నేను మొదటే చెప్పాను· 110 బ్లాకులలో 13 జిల్లాలను ఈ ప్రాజెక్టు క్రింద తీసుకుని 13 జిల్లాలలో ఈ పథకం అమలు పరచబడుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను·

శ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, యీ పేద గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార పథకము అమలు చేయడానికి స్కీము మంత్రిగారు చెప్పినారు· ఈ పథకమును తిరిగి అమలు జరగకుండా ఉన్న పరిస్థితులు ఉన్నాయి· కాబట్టి యీ గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందించే పథకము ఏమైనా యిపుడు రాష్ట్రప్రభుత్వం ముందు సిద్ధంగా ఉందా?

శ్రీమతి జి· కుతూహలమ్మ:– సిద్ధంగా ఉంది·

## అనధికృత విద్యుత్తు కనెక్షన్లు

4–

*2801– సర్వశ్రీ పి· నాగేశ్వరరావు, సిహెచ్· విఠల్‌రెడ్డి, వి· నారాయణరావు, (మునుగోడు), ఎన్· రామకృష్ణారెడ్డి (పుంగనూరు), ఎన్· రామకిషన్‌రావు (బొప్పదండి), సిహెచ్· రామచంద్రరావు (తాళ్ళరేవు), ఎన్· రాఘవరెడ్డి (నక్రేకల్),

బి. వెంకటేశ్వరరావు (మధిర), డి. రాజగోపాల్ (ఆచంట), పి. రామయ్య (నిడుమోలు):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విద్యుత్ మండలి సిబ్బంది, బావులకు అనధికృత విద్యుత్తు కనెక్షన్ల విషయంలో, అవినీతి చర్యలకు పాల్పడి, రైతులనుండి లక్షలాది రూపాయలను వసూలుచేసి, దానిని దుర్వినియోగం చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అట్టి కనెక్షన్లపై నామమాత్రపు అపరాధములను విధించి, వాటిని క్రమబద్ధం చేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా?

ముఖ్యమంత్రి తరపున, న్యాయశాఖమంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):-

(ఎ) ఈ విషయంలో విద్యున్మండలికి నిర్దిష్టమయిన ఫిర్యాదు అంటూ ఏదీ రాలేదు.

(బి) అవునండీ.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానం మాకు అర్థం అవుతున్నట్లు కనపడుతూనే అర్థం కావడంలేదు. మంత్రిగారి సమాధానంలో యీ ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్‌కు సంబంధించి నిర్దుష్టమైన ఫిర్యాదులు ఏమీ లేవని అంటున్నారు. కాని చాలా ఫిర్యాదులు ఉన్నాయి. ఇల్లీగల్ కనక్షన్స్ రెగ్యులరైజ్ చేయడానికి ప్రతిపాదన ఏమైనా ఉందా? అంటే 'అవునండి' అని అన్నారు. ఆ ప్రతిపాదనలు ఏమిటో సభా సమక్షంలో మంత్రిగారు తెలియజేస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవనీయులైన సభ్యులను వారు వేసిన ప్రశ్న చదువుకోమని చెబితే బాగుంటుంది. ఎందుకంటే వారు ఏ విధంగా ప్రశ్నవేసారో దానికి అనుగుణంగానే సమాధానం యివ్వడం జరిగింది. వారు నిర్దుష్టంగా ఫలానా వాడు ఫలానా వాడి వద్దనుంచి యిన్ని లక్షల రూపాయలు తీసుకున్నాడు అనేది లేనపుడు దానికి సమాధానంగా మేము .... Such complaints are there in every Department and every Department is bound to take action. Accordingly, the Electricity Department has initiated action and wanted to regularise these things in consultation with all the Floor Leaders. I may recall the memory of Hon. Member that a meeting of the Floor Leaders was convened by the then Chief Minister and we wanted to take a positive step in the direction of regularising the illegal connections As per thei suggestions, a specific programme has been ....

Sri P. Nageswara Rao:- I amnot denying it. I was part and parcel of that meeting. I only want an explanation. What are the details that are worked out? Can you place them before the House?

Sri D.K. Samarasimha Reddy:- If he wants, I have the details with me.

Mr. Deputy Speaker:- You circulaed them to him.

Sri D.K. Samarasimha Reddy:- I will definitely circulated it.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మంత్రిగారు సమాధానం చెబుతూ ఎలాంటి నిర్దుష్టమైన ఫిర్యాదులు రాలేదని అన్నారు. నేను మంత్రిగారిని అడుగుతున్నది ఏమిటంటే ప్రతి మండల విద్యుచ్ఛక్తి అధికారులు, ఇతర అధికారులు అనధికారికంగా విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ ఇస్తూ ఉంటే వారికి ప్రత్యక్షంగా తమవద్ద సమాధానం లేదు అంటున్నారు. అంటే పరోక్షంగా అయినా సమాధానం లేదని చెబుతారా? ఎందుకంటే ఈ విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ విషయంలో ఏమి జరుగుతున్నది సర్వ జనానికి తెలుసు. అటువంటి పరిస్థితులలో ఈ ప్రభుత్వానికి అవేమీ తెలియదంటే నేను ఏమి చెప్పను. రెండవది ఏమంటే బి.కి. సమాధానం చెబుతూ మంత్రిగారు 'అవునండి' అని అన్నారు. పైన వ్రాసినది ఏమంటే నామమాత్రంగా అపరాధ రుసుము వేస్తున్నామన్నారు. ఆ అపరాధ రుసుము 1500 రూపాయలు దాకా ఉంటున్నది. అందువల్ల ఈ నామమాత్రము రుసుమును తగ్గించడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా? రెండవది రాష్ట్రంలో హరిజనులకు సి.ఐ. వెల్స్ త్రవ్వకోడానికి లోన్సు ఇస్తున్నారు. కనెక్షన్స్ విద్యుచ్ఛక్తికి సంబంధించి ఇస్తున్నారంటే అది మాత్రం జరగడం లేదు. కాబట్టి ఎస్.సి.లకు, ఎస్.టి.లకు, బి.సి లకు సంబంధించినవి సి.ఐ. వెల్స్ లోన్సు శాంక్షన్ ఇచ్చినపుడు వారికి వెనువెంటనే ప్రయారిటీ బేసిస్ మీద ఈ విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ హరిజనుల మేలు చూసుకొని ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారా? అంతేకాకుండా ఈ అపరాధ రుసుము అనేది లేకుండా రద్దు చేస్తారా? దీనికి మంత్రిగారు కాకుండా ఇక్కడ ముఖ్యమంత్రిగారే సమాధానం ఇస్తే బాగుంటుందని మనవి చేసుకుంటున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను మొదటే చెప్పాను. ప్రశ్న ఏవిధంగా సభ్యులు అడిగితే దానికి ఆ విధంగానే సమాధానం ఉంటుందని చెప్పడం జరిగింది. మరల కావాలంటే వారు ఏ విధంగా ప్రశ్న వేసినది నేను చదువుతాను. 'Whether there is any proposal to regularise such connections imposing nominal penalties' దానికి సమాధానం బి.లో 'అవునండి' అని అన్నాను. ఈ విద్యుచ్ఛక్తి కనెక్షన్స్‌కు సంబంధించి ఇక్కడ ఉన్న ప్రతిపక్ష సభ్యులతో కూడిన సంఘంవారు కొన్ని సలహాలు ఇచ్చారో, యీ విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ విషయంలో అనాధరైజ్డ్‌గా కనెక్షన్స్ ఇచ్చిన వాటికి ఏ విధంగా రెగ్యులరైజ్ చేయాలో వారు చెప్పిన కొన్ని కార్యక్రమాలు ఉన్నాయి. అంతకంటే ఏమీలేదు. ఆ విధంగా. I will circulate it to all the Hon. Members.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఈ ఎస్.సి. ఎస్.టి. లకు వెల్స్‌కు విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. వాటికి సంబంధించిన ఉత్తర్వులు కూడా ఇచ్చామన్నారు. ఇక అపరాధ

రుసుము రద్దు విషయంలో నేను చెప్పేది ఏమంటే యిపుడు అపరాధ రుసుము 2,500 రూపాయల నుంచి 3000 రూపాయల వరకూ ఉంది. దీనిని తగ్గించి నామమాత్రం రుసుము తీసుకొని కనెక్షన్ యివ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? 150, 300 రూపాయలు వసూలు చేసి యీ కనెక్షన్స్ యిస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– వీటిమీద వేసిన కమిటీలో ప్రతిపక్ష సభ్యులు కూడా ఉన్నారు కాబట్టి వారు పునరాలోచన చేసి వారి సలహామేరకు యీ విషయంలో ఏమి చేయాలనేది చూస్తున్నాము తరువాత నాగేశ్వరరావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం ఏమిటంటే యీ ఎలక్ట్రిసిటీని పంపుసెట్లకు కనెక్షన్స్ యివ్వడం విషయంలో ఉన్న సాధకబాధకాలు యిక్కడ అందరికీ బాగా తెలుసు. ఎలక్ట్రిసిటీబోర్డు వారితో యీ విషయంలో అన్ని విషయాలు చర్చించిన మీదట ఏ పద్ధతిలో చేస్తే బాగుంటుంది అనేది ఆలోచన చేస్తున్నాము. ఇపుడు ఎస్.సి., ఎస్.టి., బి.సి. వారికి యీ కనెక్షన్స్ యిచ్చేటప్పుడు మినహాయింపులు యివ్వడం జరిగింది. ఇకపోతే యిల్లీగల్ కనెక్షన్స్ విషయంలో రెగ్యులరైజేషన్ ఆఫ్ అన్–అథరైజ్ కనెక్షన్స్ విషయంలో యిపుడు మండల్‌ను యూనిట్‌గా పెట్టి పనులు చేస్తున్నపుడు యిబ్బందులు వస్తున్నందువల్ల విలేజ్‌ను యూనిట్‌గా పెట్టుకొని చేయడం జరుగుతున్నదని యీ విషయంలో ఎలెక్ట్రిసిటీ బోర్డువారికి యీ విధంగా చేయాలని చెప్పడం జరిగిందని కూడా మనవిచేస్తున్నాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి.(రామన్నపేట):– అధ్యక్షా, యీ యిల్లీగల్ కనెక్షన్స్ పేరుతో డి.ఆర్.డి.ఏ., ఎస్.సి., ఎస్.టి., బి.సి., బోర్ వెల్ కనెక్షన్స్ స్కీములకు కూడా కనెక్షన్స్ యివ్వకుండా ఎలక్ట్రిసిటీ బోర్డువారు నిలుపుదల చేస్తున్నారు. అలా జరగకుండా యీ వెనుకబడిన వర్గాలవారికి వెంటనే విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ వారి బోర్‌వెల్స్‌కు యిప్పించడానికి మంత్రిగారు ఆదేశాలు జారీచేస్తారా?

50 శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, నేను ఈ ప్రశ్నకు జవాబు చెప్పాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):– వరంగల్లు జిల్లాలో ఈ ఇరెగ్యులర్ కనెక్షన్స్ విషయములో దాదాపు 8300 బావులకు రైతులు ఒక్కొక్క హెచ్.పి.కి రు. 1300 చొప్పున కట్టారు. డిశంబరు నెల నుంచి కట్టిన వారికి ఈరోజు వరకు కావలసినటువంటి పోల్స్. మెటీరియల్స్ ఇవ్వడం జరగలేదు. నేను ఎన్నో సార్లు సంబంధిత బోర్డు అధికారులను, అదే విధంగా జిల్లా అధికారులకు మనవిచేశాను. కానీ, నా నియోజక వర్గములో 900 బావులకు కడితే ఈరోజువరకు 300 బావులకు పోల్స్, వైర్ ఇవ్వడం జరగలేదు. దానికి వెంబడే ఇతర జిల్లాల నుంచి గాని, ఎక్కడి నుంచి అయినా గాని పోల్స్ డైవర్టు చేసి వాటికి కనెక్షన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎంతో ఇబ్బంది పడి రైతులు తమ ఇంటిలో ఉన్న ధాన్యం, పశువులు అమ్మేసి వారు కనెక్షన్స్ వస్తే వ్యవసాయం జేసుకొని బాగు పడదామనే ఉద్దేశముతో డబ్బు కట్టారు. అందుకోసం వెంబడే చర్య తీసుకొని పోల్స్ వెంటనే ఇవ్వవలసిన అవసరం ఉంది. మరి పోల్స్, వైర్స్ ఇచ్చినా ట్రాన్స్‌ఫార్మర్స్ లేకుండా ఉన్న పరిస్థితి ఉంది. నో పోల్స్ కొరకు రు. 1300 కడితే రెగ్యులరైజ్ చేస్తామన్నారు.

క్రాని డేట్ అయిపోయిందన్న ఉద్దేశముతో, పర్మిషన్ ఆగిపోవడం వల్ల కట్టినవి ఇవ్వకూడదనడం వల్ల నో పోల్స్ రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదు. నో పోల్స్ స్కీమును పొడిగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– గౌరవసభ్యుడు వరంగల్లు జిల్లా విషయం ప్రత్యేకంగా ప్రస్తావించారు. వాస్తవానికయితే వారు ప్రత్యేకమైన ప్రశ్న చేస్తే బాగుంటుంది. కాని, గౌరవసభ్యుడు అడిగిన దానికి నా దగ్గర కొద్దిగా ఉన్న ఇన్ఫర్మేషన్ ఇస్తాను. ఇప్పుడు వరంగల్లు జిల్లాకు సంబంధించి మాకు ఉన్నటువంటి ఇన్ఫర్మేషన్ ప్రకారం ఈ టోటల్ అనాథరైజ్డ్ సర్వీసెస్ 10,901 ఉన్నాయి. ఇంతవరకు మేము ఇచ్చిన రాయితీల వల్ల, మేము ఇచ్చిన రిలీఫ్ ఎచీవ్‌మెంట్ వల్ల తద్వారా లాభపడిన రైతులు 7,474 ఎచీవ్‌మెంట్ ఇంతవరకు చేయడం జరిగింది. ఇకపోతే జనరల్ ఎచీవ్‌మెంట్ విషయములో గౌరవసభ్యులు స్థంభాలు ఇవ్వడం లేదని, కండక్టర్స్ ఇవ్వడం లేదని ఏదయితే అడిగారో దానికి ఒక స్పెసిఫిక్ ప్రొసీజర్‌ని ఎలక్ట్రిసిటీ బోర్డులో తయారుకాబడిందన్నది తమందరికి బాగా తెలుసు. ప్రతి నియోజకవర్గములో ఎంతెంత కోటా ఇవ్వడం జరిగింది, ఏ పద్ధతిలో ఇవ్వవలసి వస్తుంది, దీనిలో సగం ఏ విధంగా అనాథరైజ్డ్ రెగ్యులరైజ్ చేయడం, మిగతా సగం సీనియారిటీ ప్రకారం ఏ విధంగా ఇవ్వడం జరుగుతుంది అనేది ఉంది. ప్రత్యేకంగా గౌరవసభ్యులకు సర్వీస్ కనక్షన్స్‌లో ఆలస్యం జరుగుతోంది అనే భావన ఉంటే తప్పకుండా పరిశీలన చేస్తాము. వారు స్పెసిఫిక్‌గా వ్రాసిస్తే సంబంధిత బోర్డు అధికారులకు చర్య తీసుకోవలసిందిగా ఆదేశాలు ఇస్తాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– అధ్యక్షా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ క్వశ్చన్‌కి చాలా టైమ్ స్పెండ్ చేశాము. మీకు ఆన్సర్ వచ్చేసింది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– ఉదాహరణకు నా నియోజకవర్గములో 900 బావులకు హెచ్.పికి రు. 1300 చొప్పున డిశంబరు 1990లో కట్టినా పెండింగులో ఉన్నాయి.

Mr. Dy. Speaker:- That he has already answered. Satisfactory answer has already come, Mr. Redya Naik. There are number of other questions. Let us go further. The Minister has sufficietly dealt with the question.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పమంటున్నారు. అసలు వరంగల్లు జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కువ డబ్బు కట్టిన జిల్లా. ఆ డబ్బు అంతా కూడా మా జిల్లాకు కేటాయించి కావలసిన ఇంప్రూవ్‌మెంట్స్, ట్రాన్స్‌ఫార్మర్స్, కనక్షన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. 6,-7 నెలల నుంచి పోల్స్ ఇవ్వకపోవడం పెండింగులో ఉంది మంత్రిగారు ప్రొసీజర్ ప్రకారం అంటున్నారు. డబ్బు కట్టిన వాటికే మేము అడుగుతున్నాము. వేరేవి అడగడం లేదు. దీనితోపాటు ఏ స్కీము కూడా తీసుకోవడం లేదు ఇది చేయడానికి పోల్స్, మెటీరియల్స్ లేవంటున్నారు. దానికి ప్రత్యేకంగా చేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టర్ గారు ఆయన అప్పీలు చేస్తున్నారు, అది ఏమిటో వరంగల్లు జిల్లా విషయం చూడండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి.- నేను పరిశీలన చేయిస్తాను.

ఉద్యోగం చేస్తున్న వ్యక్తులకు ఎం.డి.ఎస్. కోర్సులో ప్రత్యేకింపు

5-

*4649- సర్వశ్రీ టి. వెంకటేశ్వరరావు, ఎన్. రాఘవరెడ్డి, డి. రాజగోపాల్, పి. రామయ్య:- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములో తెలిపెదరా.

(అ) రాష్ట్రంలో పనిచేయుచున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు ఎం.డి.ఎం.ఎస్. కోర్సులలో సీట్ల ప్రత్యేకింపు ఏదైనా కలదా;

(ఆ) డెంటల్ అసిస్టెంట్ సర్జన్లుగా పనిచేస్తున్న వారి విషయంలో ఎం.డి.ఎస్. కోర్సులో అట్టి నిబంధన వున్నదా;

(ఇ) లేనిచో, ఉద్యోగం చేయుచున్న డెంటల్ అసిస్టెంట్ సర్జన్లకు కూడా ఎం.డి.ఎస్.లో చేరుటకు అట్టి నిబంధనను కల్పించెదరా?

శ్రీ కె. రోశయ్య:- (అ) అవునండి.

(ఆ) లేదండి.

(ఇ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ ఎమ్. ఓంకార్:- 'బి'కి సమాధానం చెపుతూ 'లేదు' అన్నారు. 'సి'కి సమాధానం చెపుతూ పరిశీలనలో ఉంది అన్నారు. ఈ పరిశీలన ఎంత కాలం ఉంది. ఎప్పుడు పూర్తవుతుందో కాస్త దయచేసి తెలవిస్తారా?

శ్రీ కె. రోశయ్య:- నేను సమాధానం గౌరవనీయ సభ్యుల సౌకర్యం కోసం మరల చదువుతాను. (ఎ) అవునండి అని చెప్పాను. (బి) లేదండి అన్నాను. ఏమైనా ఎమ్.డి.ఎస్‌లో ఇన్‌సర్వీస్ వారికి రిజర్వేషన్ కావాలనేటటువంటి విషయం గౌరవనీయ శాసన సభ్యులు కొందరు ప్రభుత్వానికి వ్రాశారు. అలాగే ఎ.పి.సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ వారు కూడా ఒక ప్రత్యేకమైన రిప్రజెంటేషన్‌లో కోరారు. దానిని పరిశీలన చేసేటప్పుడు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సర్వీసెస్, వారి ఒపీనియన్, అలాగే డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ - వారందరి ఒపీనియన్స్ తీసుకొని వాటిని సమన్వయం చేసి ఆలోచించ వలసిన అవసరం ఉంటుంది. ఇక్కడ మనకు ఎమ్.డి.ఎస్‌లో సీట్స్ మొత్తం 14. ఈ 14లో 7 ట్రేడ్స్ ఉన్నాయి. రెగ్యులర్‌గా కానిస్టిట్యూషనల్‌గా ఉన్నటువంటి రిజర్వేషన్స్‌ను అమలు

జరుపుతే-మిగిలినటువంటివి 2 సీట్స్ ఉంటాయి. ఈ 2 సీట్స్ ఇన్‌సర్వీస్ వారికి ఇవ్వడం అనేది ఎంతవరకు సాధ్యం అనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది. త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- సీట్స్ సంఖ్య పెంచవచ్చు కదా! ఏదయినా అవసరమనే భావించి నప్పుడు, న్యాయం అనుకున్నప్పుడు, ఉన్న ఇబ్బందులను తొలగించడానికి ప్రత్యామ్నాయంగా ఆలోచించవలసి ఉంటుంది. పోతే హెల్త్ యూనివర్శిటీ, మిగతావారిని సంప్రదించాలని అన్నారు. ఇప్పటివరకు ప్రోగ్రెస్ ఏ స్టేజ్‌లో ఉంది. ఎప్పటివరకు పూర్తి చేస్తారు.

శ్రీ కె. రోశయ్య:- వారు చెప్పినటువంటి, సీట్స్ పెంచే విషయాన్ని కుడా కలిపి టోటల్ ఇస్యూ, మొత్తం పరిశీలనలో ఉంది. నేను ఎస్యూర్ చేస్తున్నాను ఒక మూడు నెలల్లో we will decide.

## ప్రకటన: మిగిలిన ప్రశ్నలు - వాగ్రూప సమాధానముల గురించి

Mr. Dy. Speaker:- The remaining questions are deemed to have been answered. I request the concerned Ministers to communicate the answers to the concerned Members.

## సభాసమక్షములో వుంచిన పత్రములు

1 "A.P. (Krishna, Godavari and Pennar Delta Area) Drainage Cess (Amendment) Ordinance, 1991."

'A copy of the Andhra Pradesh (Krishna, Godavari and Pennar Delta Area) Drainage Cess (Amendment) Ordinance, 1991 (Andhra Pradesh Ordinance No. 7 of 1991) as required under sub-clause (a) of clause 2 of article 213 of the Constitution of India.'

2. "A.P. Entertainment Tax (Second Amendment) Ordinance, 91."

'A copy of the Andhra Pradesh Entertainment Tax (Second Amendment) Ordinance, 1991 (Andhra Pradesh Ordinance No. 9 of 1991) as required under sub-clause (a) of clause 2 of article 213 of the Constitution of India.'

6. 19 ఆగస్టు 1991 (1) శ్రీ తోటసుబ్బారావు, డా॥ డి. వెంకటేశ్వరరావుగారల సభ్యత్వానికి రాజీనామా గురించి.

3. "Hyderabd Municipal Corporation (Second Amendment) Ordinance. 1991."

'A copy of the Hyderabad Municipal Corporation (Second Amendment) Ordinance, 1991 (Andhra Pradesh Ordinance No. 6 of 1991) as rquired under sub-clause (a) of clause 2 of article 213 of the Constitution of India.'

4. A.P. Co-operative Societies (Amendment) Amending Ordinance, 1991."

'A copy of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Amending Oridnace, 1991 (Andhra Pradesh Ordinance No. 8 of 1991) as required under sub-clause (a) of clause 2 of article 213 of the Constitution of India.'

ప్రకటనలు:-

(1) శ్రీ తోటసుబ్బారావు, డా॥ డి. వెంకటేశ్వరరావు సభ్యత్వానికి రాజీనామా గురించి.

Mr. Deputy Speaker:- I am to announce to the House that Sri Thota Subba Rao Member elected from Jaggampet and Dr. D. Venkateswara Rao, Member elected from Parchur Assembly Constituencies respectively have resigned their seats in the Andhra Pradesh Legislative Assembly with effect from 29th June and 1st July, 1991 respectively.

ప్రకటనలు:- (2) శ్రీ బి. జనార్ధన్ అరెస్టు, తరువాత విడుదల గురించి.

Mr. Deputy Speaker :- I am also to announce to the House that Sri B. Janardhan, MLA was arrested at 13.00 Hrs on 12.8.1991 while organising 'Rastaroko' programme at Mancherial Crossroads protesting the incidents at Tsundur village of Guntur district and later released on the same day. Now, we take up condolence motions.

సంతాప ప్రతిపాదనలు

1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ సి. వెంకటరెడ్డి మృతి పట్ల సంతాపము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ సి. వెంకటరెడ్డి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నది."

శ్రీ సి. వెంకటరెడ్డి 1957 నుంచి 1962 వరకు శాసనసభ మిర్యాలగూడ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. శాసన సభ్యునిగా ఆయన తన నియోజకవర్గ పురోగతికి ఎంతో కృషి చేశారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు మృతి పట్ల సంతాపము-

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది". శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు కృష్ణా జిల్లా మైలవరం నియోజకవర్గం నుంచి ఎన్నికయి 1955 నుంచి 1967 వరకు 12 ఏళ్ళు పాటు శాసన సభ్యునిగా ఉన్నారు. శాసనసభ్యుడిగా తన సుదీర్ఘ అనుభవముతో శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతమయిన తన నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు తన 83వ ఏట నిన్న అంటే 18-8-91వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2-15 గంటలకు గాంధీ హాస్పటల్‌లో గుండెపోటుతో కన్ను మూసారు. ఈ ఇరువురి మాజీ గౌరవ సభ్యుల ఆత్మశాంతికై మనమంతా రెండు నిమిషాలపాటు మౌనం పాటిద్దాం.

(గౌరవ సభ్యులు నిలబడి రెండు నిముషాలు మౌనం పాటించారు)

## సభాపతి ఎన్నిక

Mr. Dy. Speaker :- Under the Rules of Procedure and Gonduct of Business in the Andhra Pradesh Legilsative Assembly firstly, I will have to read out the names of the duly nominated members to the Officers of the Speaker and that of the Proposers.

1. Name of the Candidate: Sri D. Sripada Rao,
   Name of the Proposer : Sri N. Janaardhana Reddy.

2. Name of the Candidate : Sri D. Sripada Rao,
   Name of the proposer : Sri N.T. Rama Rao.

3. Name of the Candidate : Sri D. Sripada Rao,
   Name of the Proposer : Sri B. Venkateswara Rao.

4. Name of the Candidate : Sri D. Sripada Rao,
   Name of the Proposer : Sri D.K. Samarasimha Reddy.

5. Name of the Candidate : Sri D. Sripada Rao.
   Name of the Proposer : Sri J.K. Reddy.

6. Name of the Candidate : Sri D. Sripada Rao.
   Name of the Proposer : Sri P. Rajam.

7. Name of the Candidate : Sri D. Sripada Rao.
   Name of the Proposer : Sri G.V. Sudhakara Rao.

8. Name of the Candidate : Sri D. Sripada Rao.
   Name of the Proposer : Sri Alluri Subashchandra Bose.

9. Name of the Candidate : Sri D. Sripada Rao.
   Name of the Proposer : Sri K. Rosaiah.

10. Name of the Candidate : Sri D. Sripada Rao.
    Name of the Proposer : Sri Goli Veeranjaneyulu.

11. Name of the Candidate : Sri D. Sripada Rao.
    Name of the Proposer : Sri P. Narayana Reddy.

12. Name of the Candidate : Sri D. Sripada Rao.
    Name of the Proposer : Sri K. Ramachandra Rao.

13. Name of the Candidate : Sri D. Sripada Rao.
    Name of the Proposer : Sri G. Mukunda Reddy.

14. Name of the Candidate : Sri D. Sripade Rao.
    Name of the Proposer : Sri K. Sai Reddy.

15. Name of the Candidate : Sri D. Sripada Rao.
    Name of the Proposer : Sri J. Ratnakara Rao.

16. Name of the Candidate : Sri D. Sripada Rao.
    Name of the Proposer : Sri P. Ramachandra Reddy.

17. Name of the Candidate : Sri D. Sripada Rao.
    Name of the Proposer : Sri A. Veerappa.

18 Name of the Candidate : Sri D. Sripada Rao.
Name of the Proposer : Sri V. Jagapathi Rao.

19. Name of the Candidate : Sri D. Sripada Rao.
Name of the Proposer : Sri C. Narsi Reddy.

20. Name of the Candidate : Sri D. Sripada Rao.
Name of the Proposer : Sri Ch. Vidyasagara Rao.

21. Name of the Candidate : Sri D. Sripada Rao.
Name of the Proposer : Sri M. Omkar.

As Sri D. Sripada Rao is the only duly nominated candidate I declare Sri D. Sripada Rao as duly elected to the Office of the Speaker. I heartily congratulate Sri D. Sripada Rao on his unanimous election to the Office of the Speaker and request him to occupy the Chair.

I request the Leader of the House and leaders of the opposition and other Members to conduct Sri D. Sripada Rao to the Chair.

(At this juncture, Chief Minister, Ministers *who just entered the House and other Members and Sri K. Vidyadhara Rao and other opposition leaders conducted Sri D. Sripada Rao towards Podium and seated Sri D. Sripada Rao in the Chair)

(At this stage, rest of the Telugu Desam Members and Members of CPM also entered the House.)

Mr. Speaker:- Many, many thanks to all the Hon'ble Members. Hon'ble Chief Minister will speak.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయులైన సహచరులు శ్రీ డి. శ్రీపాద రావుగారు 13వ సభాధ్యక్షుడిగా ఈ సభకు ఎన్నిక కావడం ముదావహం. వారికి నా పక్షాన, కాంగ్రెస్ పార్టీ పక్షాన, ఈ సభ పక్షాన హృదయపూర్వకంగా అభినందనలు అర్పిస్తున్నాను (అన్ని పక్షాల సభ్యులనుంచి చప్పట్లు). ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరగడం ఈ సభయొక్క గౌరవప్రతిని పెంచిందని చెప్పడంలో అతిశయోక్తిగాని, అలంకారంగాని లేదు. శ్రీపాదరావుగారికి రెండు 'శ్రీ'లు ఉన్నాయి. అవేమిటంటే గౌరవసూచకమైన 'శ్రీ' ఒకటైతే, రెండవ 'శ్రీ' వారి పేరులోనే ఉంది. శ్రీ శ్రీపాదరావుగారు ఎంతోకాలంగా ప్రజా సేవా రంగంలో ఉన్నారు

వారు మామూలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి, ధన్వాడ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికై, ఆ తరువాత ఎంతో పరిణతి చెందిన వ్యక్తిగా ఎదిగి 1983లో శాసన సభ్యత్వానికి ఎదగగలిగాడు. ఆయన మంథెన నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యాడు. మంథెన మహత్యం చాలా గొప్పది. ఈనాడు ప్రధానమంత్రిగావున్న శ్రీ పి.వి. నరసింహారావుగారు మంథెన నుంచే శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. వారు ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్నో పదవులను అలంకరించారు. ముఖ్యమంత్రికూడా అయ్యారు. అందువల్ల మహానుభావా, మీ జాతకం గొప్పగా వుంటుందని చెప్పడంలో అనుమానంగాని, అతిశయోక్తిగాని లేదు.

(సభలో నవ్వులు)

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:- ముఖ్యమంత్రి అవుతారా?

గౌరవ సభ్యులు:- ముఖ్యమంత్రి అవుతారా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అవ్వాలనే నా కోరిక. శ్రీపాదరావుగారు 1983 నుంచి మూడు దఫాలుగా శాసన సభకు ఎన్నికయ్యారు. మంథెనలో ఒక సామాన్య కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించిన వ్యక్తి ఈనాడు ప్రజాస్వామ్యంలో ప్రధానమంత్రి కాగలిగాడంటే అందుకు మనందరం గర్వించాలి, సంతోషించాలి. ఇక శ్రీపాదరావుగారు మంథెననుంచి వరుసగా మూడు పర్యాయాలు ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన వ్యక్తి. వారు మంచి వక్తకూడా. అధ్యక్షా, నేను తమకు చెప్పనక్కరలేదు, ఇక్కడ మీ ఉపన్యాసాలు ఉండకూడదు, సభ్యులచేత ఉపన్యాసాలు చేయించాలన్న సంగతి. నియమబద్ధంగా ఉపన్యాసాలు చేయించే బాధ్యత ఇప్పుడు తమరు స్వీకరించారు. వ్యక్తిగతంగా శ్రీపాదరావుగారు సౌమ్యులు. ఎవరినీ నొప్పించరు. చెరగని చిరునవ్వు ఆయన గుర్తు – సింబల్. ఎప్పుడూ నవ్వుతుంటాడు ఆ నల్లటి మీసాలతో వారు ఆ నవ్వుతోనే ఈ సభను కంట్రోల్ చేయగలుగుతాడన్న నమ్మకం నాకు ఉంది. శ్రీపాదరావుగారు తమ విశిష్టమైన వ్యక్తిత్వంవల్లే ఈ సభను హుందాగా నడప గలరన్న నమ్మకం ఈ సభకు ఉందని మనవిచేస్తున్నాను. పార్టీ విభేధాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా, నిర్దిష్టంగా, నిర్మొహమాటంగా ఈ సభను తాము నిర్వహించగలరన్న నమ్మకం నాకు ఉంది. ఆ ప్రజ్ఞ, ప్రతిష్ట మీకు ఉందని మనవిచేస్తున్నాను. అయితే తమ దయ ఆ వైపున (ప్రతిపక్షాలవైపున) మాత్రమే కాకుండా ఈవైపు కుడా ప్రసరించాలని మనవిచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

స్పీకర్‌గా వున్నవారు ఎవరైనాసరే ప్రతిపక్షాలవైపే మొగ్గుచూపించే సాంప్రదాయం ఒకటి ఉంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇటీజ్ నేచురల్.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- కాని ఈ వైపు సభ్యులమీద కూడా తమ చూపు ఎక్కువగా ఉండాలని నా మనవి. శ్రీపాదరావుగారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంద్వారా ఒక మంచి

సాంప్రదాయాన్ని మనం మొదలు పెట్టాము. తాము కామన్వెల్త్ స్పీకర్స్ కాన్ఫరెన్స్‌కు ఈ సమావేశాల సమయంలోనే వెళ్ళబోతున్నారు. అంతేకాకుండా దానికి అధ్యక్షత వహించబోయే లోక్‌సభ స్పీకర్ శివరాజ్ పాటిల్‌గారు మీ క్లాస్‌మేట్. అందువల్ల మీతో చదివిన వ్యక్తుల పరిచయం, క్రియాశీలక రాజకీయాలలో మీకు ఉండే అనుభవం వల్ల ఈ సభను నిర్వహించ డంలో మీకు ఎలాంటి ఇబ్బందులు ఉండవనే అనుకొంటున్నాను. మావైపునుంచి మీకు పూర్తి సహకారం వుంటుందని కూడా సవినయంగా మనవిచేస్తున్నాను. మీ విధి నిర్వహణలో విజయ వంతం కావాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(చప్పట్లు)

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):— అధ్యక్షా, ఈనాడు మనలో ఒకరైన శ్రీపాదరావుగారు శాసన సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికకావడం వల్ల శాసనసభయొక్క ఔన్నత్యం పెరిగిందని నేను మనవిచేస్తున్నాను. శ్రీపాదరావుగారు, నేను 1983లో శాసన సభకు మొట్టమొదటి సారిగా ఎన్నికైనప్పటినుంచి వారితో కలిసిమెలిసి వుంటున్నాను. ముఖ్య మంత్రిగారు చెప్పినట్లు వారు ఎప్పుడూ నవ్వుతూ వుండేవారు. వారి మొహంలో ఏనాడూ ఒక్క క్షణమైనా కోపం, ఆగ్రహం అనేది మేము ఎరుగం. ఈనాడు ఉన్న పరిస్థితులలో శాసన సభయొక్క చరిత్రను గురించి నేను చెప్పనక్కరలేదు. గత కొద్ది రోజులుగా జరుగు తున్న సంఘటనలగురించి వేరే చెప్పనక్కరలేదు. ఇలాంటి సందర్భంలో శాసనసభాపతిగా ఏకగ్రీవంగా మీరు ఎన్నికైన అనంతరం కూడా మీ మొహంమీద చెరగని ఆ చిరునవ్వే వుండాలని మనవిచేస్తున్నాను. నేను మీకు వేరే చెప్పనక్కరలేదు, ఇంతకుముందు లీడర్ ఆఫ్ ది హౌస్ చెప్పారు. తమరు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వారు చెప్పారు. మీ బాధ్యతను గురించి మేము గుర్తుచేయనవసరంలేదు. ఈ సందర్భంలో ప్రస్తావన వచ్చింది కాబట్టి మీకు ఒక విషయం చెప్పదలచుకొన్నాను. అందరం నీతులు చెపుతాం, కాని గిన్నెలోని రొయ్యలు మాత్రం మాయం అవుతాయి. అలాకాకుండా, మీరు ఎలాంటి వత్తిడులకు లొంగకుండా వ్యవహరిస్తూ, ఈ శాసనసభలో ప్రజా సమస్యలపై మేము స్పందించినప్పుడు చక్కగా చర్చలు జరపడానికి తాము అవకాశం కల్పించాలని కోరుతున్నాను. నా మనవి ఒక్కటే, ఈనాడు శాసనసభా స్థాయిని ఏవిధంగా దిగజారుస్తున్నారో తమరు గమనించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మనవిచేస్తున్నాను శాసన సభ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజునే అంటే మొన్న 17వ తేదీన ప్రతి పక్షాలకు చెందిన మేము మా నిరసనను తెలియజేసినప్పుడు సభనుంచి మమ్మల్ని బహిష్క రించారు. మాకు అభ్యంతరం లేదు. లీడర్ ఆఫ్ ది హౌస్ అందుకు ప్రతిపాదించినపుడు మీరు బహిష్కరించారు. ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేస్తున్నాను. ఈరోజు ఉదయం 10–00 గం.లకు శాసనసభాపతి ఎన్నికలు పెట్టుకొని ఏడు రోజులపాటు 60 మంది శాసన సభ్యులను సభ నుంచి బహిష్కరించి ప్రభుత్వం ఏవిధంగా ఎన్నికలు జరపదలచుకొన్నదని ప్రశ్నిస్తున్నాను.

(అంతరాయం)

అసలు కార్యదర్శిగారు ఈ ఆర్డర్‌ను ఎలా ఇచ్చారు? ఇది కానిస్టిట్యూషనల్ ఇర్రెగ్యులారిటీ అయినా సరే మీపట్ల గౌరవంకొద్దీ మా నాయకుడు ఎన్.టి రామారావుగారు ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలని ప్రతిపాదించారు.

Mr. Speaker:- No disturbance while speeches going on please. I request all the Members to maintain decorum.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇక భవిష్యత్తులో శాసన సభలో చట్ట వ్యతిరేకంగా వుండే రూలింగ్స్ ఇవ్వకుండా చూడాలని మనవిచేస్తున్నాను. ఈనాడు సెక్రటరీగారినుంచి మాకు ఒక సర్క్యులర్‌వచ్చింది. మా ఎక్స్‌ప్లనేషన్‌ను రివోక్ చేస్తూ సర్క్యులర్ ఇచ్చారు. రూల్ 148లో చాలా స్పష్టంగా పేర్కొనబడింది, కేవలం సభలో రెజల్యూషన్‌ను పాస్ చేయడం ద్వారానే ఎక్స్‌ప్లనేషన్‌ను రివోక్ చేయవచ్చునని అందులో ఉంది. కాని సెక్రటరీగారు మాకు ఇలా సర్క్యులర్ ఇచ్చారు. ఇది శాసన సభ రూల్స్ ఆఫ్ ప్రొసీజర్‌కు వ్యతిరేకం కాదా అని అడుగుతున్నాను. భవిష్యత్తులో ఇలాంటివి జరగకూడదని మనవి చేస్తున్నాను. మీరు అనవచ్చు, స్పీకర్‌గారికి అన్ని అధికారాలు ఉన్నాయి. రూల్స్‌ను సస్పెండ్ చేయవచ్చు అని అనవచ్చు. కాని ఈవిధంగా శాసన సభ కార్యక్రమాలను నిర్వహించడం అనేది మంచి పద్ధతి కాదు. ఈనాడు ఏపట్ల గౌరవంతో ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలన్న ఉద్దేశంతో మీ పేరును ప్రతిపాదించింది. ఏ స్థాయిలో సభా కార్యక్రమాలు జరగాలన్న ఉద్దేశంతో ప్రధాన ప్రతిపక్షమైన మా పార్టీ ఈ ప్రతిపాదనచేసిందో - ఆ స్థాయికి తమరు ఎదిగి నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజా సమస్యలపైన మేము స్పందించినప్పుడు చర్చలకు తగు అవకాశం కల్పించాలని మనవిచేస్తూ మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మిమ్మల్ని మరొకమారు అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి నాగేశ్వరరావు:- అధ్యక్షా, అందరికి మిత్రుడు, స్నేహశీలి శ్రీ డి. శ్రీపాదరావుగారు స్పీకర్ పదవికి ఏర్పడిన ఖాళీలో ఏకగ్రావంగా ఎన్నిక కావడం సంతోషకరంగా ఉంది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఎప్పుడు నవ్వుతూ, మృదువుగా. సెట్రికల్‌గా కూడా ఎలాంటి సిట్యుయేషన్ అయినా కంట్రోల్ చేయగలిగే ప్రతిభగల శ్రీపాదరావుగారు స్పీకర్‌గా ఎన్నికైనందుకు మా పార్టీ తరఫున అభినందనలు తెలపుతున్నాను. మనం డెమక్రసీలో ఉన్నాం. ఈ డెమక్రసీలో అపొజిషన్ రోల్‌ను ప్లే చేస్తున్నాం. ఈ
20 డెముక్రసీని అప్‌హోల్డ్ చేయడంలో, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మావంతు బాధ్యతగా మీకు సహకారం ఇస్తాము ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారు ఒకటి చెప్పారు. ఇటువైపే కాకుండా, ఇటువైపు కూడా చూడమని అన్నారు. చూస్తే చూడండి. వారికి మార్గం చూపండి మాది వినండి. The Government has a way, that we have to say.పాత పద్ధతుల ద్వారా సాంప్రదాయాల ద్వారా అనేక అనుభవాలున్నాయి. ఆ అనుభవాలు మరింత ఇనుమడించేలా, మీరు శాసనసభా స్పీకరు స్థానంలో ఉండి. సభ నడపాలని కోరుతూ, మా పార్టీ తరఫున సహకరం ఉంటుందని చెబుతూ, తమకు అభినందనలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి వెంకటేశ్వరావు (మధిర) :- అధ్యక్షా, ఖాళీ ఏర్పడిన శాసనసభా స్పీకరు స్థానంలో మీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషించవలసిన విషయం. మా పార్టీ తరఫున మిమ్మలిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. 1985వ సంవత్సరములో మాత్రమే నేను శాసన సభకు మొదటి సారిగా ఎన్నికయినాను. వారు రెండవ సారి

శాసనసభకు వచ్చారు ఎంత క్రొత్తవారినయినా ఇట్టే ఆకర్షించే సౌమ్యత చిరునవ్వు వారిలో తాండవిస్తుంది వారిని ప్రతిపక్షంలో ఉండగా, అధికారపక్షంలో ఉండగా కూడా మాశాను అన్ని సందర్భాలలో కూడా సమస్య మంచిచెడ్డలను విరవరించేటప్పుడు, చెప్పేటప్పుడు ప్రతిపక్ష పార్టీనా, అధికార పక్ష పార్టీనా అనేది లేకుండా మాట చెప్పే తీరు బాగాఉంటుంది సమస్యకు సంబంధించి విమర్శ కూడా కటువుగా ఉంటుంది అది వారి ప్రత్యేకత శాసనసభ సభాపతిగా బాధ్యత చాలా క్లిష్టతరమైనది అన్నది మనకు తెలుసు సభలో ప్రతి యొక్క సభ్యుని హక్కులను కాపాడడం, దాంతోపాటు అందరికీ సరైన న్యాయం కలుగజేయడం చాలా కష్టంతో కూడుకున్న సమస్య కానీ కొన్ని సందర్భాలలో చిరునవ్వు ద్వారా సమస్య మంచిచెడ్డలను బట్టి వ్యవహరించడం మాత్రమే కాదు అవసరం వచ్చిన సందర్భంలో కఠినంగా కూడా వ్యవహరించవచ్చు శాసనసభను సరైన పద్ధతిలో నడిపించడంలో మా తోడ్పాటు ఎప్పుడూ ఇస్తాము ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు మావైపు మాత్రమే కాదు వారి వైపు కూడా చూడాలన్నారు అయితే నేను అనేది మా వైపు చూడడమే న్యాయం ముఖ్యమంత్రిగారు అధికార పార్టీ సభ్యులూ కూడా అర్థం చేసుకుంటారనుకుంటాను మా వైపు చూడమంటే అన్యాయం చెయ్యమని కాదు మీరు అన్యాయం చేయ్యరు ఆ నమ్మకం మాకుంది స్వపర బేధం రానివ్వకుండా, సరైన పద్ధతులలో, సభా సాంప్రదాయాలను, ఉన్నత విలువలను, కాపాడతారని ఆశిస్తూ, మా పార్టీ తరపున తమరికి హృదయపూర్వకంగా సహకరిస్తామని చెబుతూ, ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు తమరిని మరోకసారి అభినందిస్తూ, సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు – అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో మంథని గ్రామం చాలా ప్రాముఖ్యత కలది. ఆ నియోజకవర్గమే భారతదేశంలో ప్రాముఖ్యతను సంతరించుకున్నది మంథనిలో బురద దారులైనా, మట్టిగోడలైనా, ఈ నియోజకవర్గం ఒక వేద పాఠశాల. పేద, వైదిక కుటుంబానికి చెందిన మీరు స్పీకరు కావడం, అదే నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించిన శ్రీ పి వి. నరసింహారావు ప్రధానమంత్రి కావడం ఈ నియోజక వర్గ ప్రజలకు గర్వ కారణం మా పార్టీ తరఫున మీకు నేను హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా మీ చిరునవ్వుతో మాకెటువంటి అభ్యంతరం లేదు దాని వెనుక స్పీకరు స్థానం యొక్క గంభీరత బాధ్యత గురించి ఒక మాట చెబుతాను మన దేశంలో స్పీకర్ ఇన్స్టిట్యూషన్ ఒక పార్టిజన్ ఇన్స్టిట్యూషన్‌గా వోలున్న సందర్భంగా ముఖ్యమంత్రిగారి చొరవతో, అందరి ఆమోదం తీసుకుని స్పీకరుగా మీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా ముదావహం ఒక చక్కటి ఉదాహరణ రాష్ట్రం చూపిందని చెప్పవచ్చు దాదాపు యూనానిమస్‌గా స్పీకర్ ఎన్నిక ఉండేది 1835వ సంవత్సరం నుంచే బ్రిటీష్ వారి నుంచి ఈ సాంప్రదాయం వస్తోంది 1971వ సంవత్సరంలో కొంత బేధాభిప్రాయం వచ్చి డివియేషన్ అయింది అటువంటి సాంప్రదాయమే ఆంధ్రప్రదేశ్‌లో ఉందని చెబుతున్నాను బ్రిటీష పరిపాలనతో వచ్చిన రెండు అంశాలు స్పష్టంగా చూడవచ్చును. స్పీకర్ రోల్ చాలా క్రూషియల ఇది ఒక పోస్టు కాదు, ఇదొక ఇన్స్టిట్యూషన్ అనే అంశాలు రెండు గుర్తుకు వస్తున్నాయి వీటి గురించి ఆలోచించాలి "Once Speaker always Speaker" అనే నానుడి ఉంది స్పీకరుగా ఎన్నికయిన మీకు స్పీకరుగానే ఉంటాను అనే భావన మీకు ఉండాల గతంలో శ్రీ రామచంద్రారెడ్డిగారి గురించి మీరు ఆలోచించరాదు. వారు మంత్రి అయితే అయ్యారు మీరు ఆ కోవలో ఉండవద్దు

ఒకసారి స్పీకర్ అయిన తరువాత కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, హుందాగా, నిష్పక్షపాతంగా శాసన సభా వ్యవహారాలు నడపాలనే ఆలోచన చెయ్యాలి. ప్రథమంగా శ్రీ విఠల్ భాయ్ పటేల్ లోక్‌సభ స్పీకరుగా ఎన్నికయినారు. I am no more a congress man. I belong to all parties అని అన్నారు. అగ్గాగే మీరు చెప్పాలి. 1967 లోక్‌సభ స్పీకరుగా సంజీవరెడ్డిగారు కాగానే పార్టీకి రాజీనామా చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. మీకు గల విస్తృతమైన అధికారాల గురించి కూడా ఆలోచించాలి. 1952వ సంవత్సరంలో మౌలాంకర్‌గారు స్పష్టంగా చెప్పారు. స్పీకరుగారి విస్తృతమైన అధికారాల గురించి చెప్పారు. స్పీకరు రూలింగ్ తిరుగులేదని, అప్పీలు లేనిదనీ, దానికి భిన్నంగా ఏ సభ్యుడూ వాకవుట్ చేయరాదనీ చెప్పారు. మన శాసన సభకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రపంచ దేశాల రాజ్యాంగాలు ఏట్లా నిర్వచించినా, ప్రథమంగా మన రాష్ట్ర శాసన సభలో కాంగ్రెస్ కార్యకర్తలను జైలుకు పంపడానికి రూలింగ్ ఇస్తే దానిపై భిన్నంగా సుప్రింకోర్టు ఇంటీరం ఆర్డర్ ఇచ్చింది. ఈ విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ వారి వైపు చూడమన్నారు. మాకు అభ్యంతరం లేదు. మానుంచి కంటే మీకు ఎక్కువ ప్రతిబంధకాలు అధికారపక్షం నుండే వస్తాయి. ఏదేమయినా ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి మీరు పాటుపడతారనీ, మేము ఇచ్చే రూల్ 304, 74 నోటీసులు, క్వశ్చన్స్ సభకు వచ్చి, ఖచ్చితంగా చర్చించేందుకు అనుమతి ఇస్తారనీ ఆశిస్తూ, తమరికి హృదయపూర్వకంగా అభినందనలు మరీమరీ తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, తమరు కాంగ్రెస్ పార్టీ సభ్యులు అయినప్పటికీ ఏకగ్రీవంగా సభాధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఒక ప్రత్యేకత. ప్రత్యేకంగా రెండు, మూడు రోజులుగా జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుంటే, మీ పైన అన్ని పక్షాల వారూ ఎంతో విశ్వాసం ఉంచి, మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకుని అధ్యక్ష స్థానంలో కూర్చోపెట్టడం అన్న దానిలో ప్రత్యేకత ఉందనే విషయాన్ని మరచిపోరని ఆశిస్తున్నాను. ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు మా పార్టీ తరఫున నేను అభినందిస్తున్నాను. సాదారణంగా ఎంతో మంది అధ్యక్ష పదవులను అలంకరించినవారున్నారు.

30 అయితే నేను అనుకొంటున్నాను - తమరు మా అందరి మధ్యలో మా అందరి భావాలు అర్థం చేసుకుని - అటు కాంగ్రెసు వారయితేనేమి, ఇటు వేరయితేనేమి - మీరు అధికారంలో ఉన్నప్పుడు అటు కూర్చుని ఉంటారు, అధికారంలో లేనప్పుడు ఇటు మా ప్రక్కన కూర్చున్నారు. మా అందరి విషయాలూ మీకు బాగా తెలుసు. అయితే నేను కోరేది ఏమంటే ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. అదేమంటే మీరు మా పక్షమే చూడాలి ఏ పక్షం చూడకుండా అని ఒక మాట చెప్పారు. న్యాయం చెప్పడంలో తప్పేమి లేదు. వారు చెప్పిన దానిని పురస్కరించుకుని ఇటు న్యాయం చెప్పడం మర్చిపోవద్దు. ఎప్పుడూ ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసి అడిగే హక్కును కలిగి ఉంటాయి. ప్రభుత్వం ప్రతిపక్షాలకూ, ఈ అసెంబ్లీకి జవాబుదారీ గమనించవలసిన అవసరం ఉంది. దానిని మీరు కూడా గుర్తు పెట్టుకుని ఈ సభకు జవాబు చెప్పించవలసిన బాధ్యతను గుర్తించాలని ప్రార్థిస్తున్నాను. ఎంతవరకూ ఈ సభ సాగదో, ఈ సభకు సక్రమమయిన గౌరవం లేకపోతే విలువ కానీ, ప్రాధాన్యత కానీ లభించదూ అన్న విషయాన్ని తమరు కూడా తప్పకుండా గుర్తుంచుకుంటారని ఆశిస్తున్నాను.

అంతేగాక తమరు కాంగ్రెసు పార్టీ వారు. తమరు కాంగ్రెసు పార్టీకి రాజీనామా చేయమని చాలామంది చెప్పారు. నేను ఆవిధంగా రాజీనామా చేయమని నేను చెప్పను కానీ మీరు అక్కడ కూర్చున్నప్పుడు మాత్రం నేను కాంగ్రెసు పార్టీ వాడిని అని మాత్రం గుర్తించుకోకండి. నేను ఏ పార్టీ కాదూ, నిష్పక్షపాతంగా నా కర్తవ్యాన్ని నిర్వహించడం నా బాధ్యత అని గుర్తు పెట్టుకుంటే మాత్రం చాలని నేను మనవి చేస్తున్నాను. నాకు సంపూర్ణ విశ్వాసం మీ పట్ల ఉంది. మీరు ఆ పక్క, ఈ పక్క అనకుండా ఏ వైపు ప్రాధాన్యతనివ్వాలి, ఏవైపు వారిని అడగనిస్తే, మాట్లాడనిస్తే ప్రజాస్వామ్యం కాపాడబడుతుందీ అన్న విషయాన్ని మీరు అన్ని విధాలా ఎరిగిన వారు. అంతేకాదు ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. అక్కడ ప్రధాన మంత్రి గారు కూడా తమ నియోజకవర్గం నుంచే ఉన్నారు. మీరు ఎంత మంచి స్పీకర్‌గా ఎదిగితే అంత పెద్ద గౌరవం ప్రధాన మంత్రి గారికి లభిస్తుంది, అన్న విషయం మీరు కూడా మర్చిపోరని నేను ఆశిస్తున్నాను. దానిని దృష్టిలో పెట్టుకుని మా పక్ష హక్కులను ప్రభుత్వం హరించే విధంగా, కాకుండా మా హక్కులను కాపాడడానికి మీరు సంపూర్ణంగా ప్రయత్నం చేయాలని భగవంతుడు ఆ హృదయాన్ని, ధ్వార ఇవ్వాలని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب - آج واقعی بڑی خوشی کی بات ہے کہ آج آندھرا پردیش میں اسپیکر کی حیثیت سے ایک ہمارے قدیم ساتھی شری ڈی۔ سری پاد راؤ صاحب کو منتخب کیا گیا جو تلنگانہ سے تعلق رکھتے ہیں اور انھیں اردو بھی اچھی طرح سے آتی ہے - میں یہ کہونگا کہ آج اردو داں کی حیثیت سے آپ یہاں پر حکومت کی جانب سے اردو کی ترقی کیلئے جو ناانصافیاں ہو رہی ہیں آپ ہمارے ساتھ ملکر اردو کو انصاف دلانے کی کوشش کرینگے - آپ بالخصوص اس اسمبلی کے اٹانمس اتھارٹی ( Autonomous authority ) ہیں - یہاں پر اردو داں اسٹاف بہت ہی کم ہے - ہمیں جو سوالات اور ایجنڈہ ٹائپ کیا ہوا سپلائی کیا جاتا ہے وہ برابر پڑھے نہیں جا رہا ہے - اس سوالات کی کاپی اور ایجنڈہ کو نستعلیق میں سپلائی کیا جائے - یہاں پر اردو کی جائیدادیں خالی پڑی ہوئی ہیں - میں سمجھتا ہوں کہ جب اسپیکر کی حیثیت سے مسٹر پی - راجیندرا ریڈی صاحب تھے انھوں نے کچھ کرنے کی کوشش کی تھی لیکن ان کو زیادہ مہلت نہیں ملی - مسٹر اسپیکر صاحب آپ ایک اچھے اردو جاننے والے ہیں - آپ ضرور اردو کو انصاف دلائینگے - آج ریاست میں جو ہریجنوں اور مسلمانوں پر جو ظلم ہو رہے ہیں اس ایوان میں ان کے مسائل کو اٹھانے کا زیادہ سے زیادہ موقع دیں - میرے دوستوں نے کہا کہ آپ کو پارٹی سے استعفیٰ دینا چاہئیے - ابھی مسٹر سی - نرسا ریڈی صاحب نے کہا کہ استعفیٰ نہیں دینا چاہئیے - یہ ایک فارمل چیز ہے - آپ کیسا بھی ہو کانگریس پارٹی سے ہی تعلق رکھتے ہیں - آپ کو اپوزیشن پارٹیوں نے متفقہ طور پر منتخب کیا ہے - آپ ہمیشہ ہنستے ہی رہتے ہیں لیکن اب کچھ غصہ بھی رکھنا پڑیگا - آپ ٹریژری بنچس کی طرف نرم رویہ اور اپوزیشن کی طرف سخت گیر رویہ نہیں رکھینگے - بلکہ زیادہ سے زیادہ آپ اپوزیشن پارٹیوں کو موقع دینا چاہئیے - میں اور میری پارٹی کی جانب سے آپ کو مبارکباد دیتا ہوں -

శ్రీ జె. కె. రెడ్డి:- అధ్యక్షా, శాసన సభాపతి అధ్యక్షులుగా మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మా పి. డి. ఎఫ్. తరఫున మేము అందరమూ కూడా ఎంతో సంతోషంగా సభకు విజయం సాధించాలనీ, ఈ సభను మంచి పద్ధతులలో నడిపేదానికి పూనుకోవాలనీ, ఆ భగవంతుడు మీకు శక్తిని ఇవ్వాలని మేము అందరమూ కోరుకుంటున్నాము. విద్యాసాగర రావుగారు మాట్లాడుతూ ఈ అత్యుత్తమమయిన స్థానంలో ఎన్నో అధికారాలున్నాయని తిరుగులేని అధికారాలున్నాయనీ ఉటంకించారు. మొన్న జరిగిన సంఘటనలు చూస్తే అన్ని అధికారాలు లేవని అనిపించింది. దానిని అందరూ ఒక్కసారి ఆలోచన చేయాలి. నేను కూడా కొత్తగా వచ్చాను. అటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఈ సభ సక్రమమైన పద్ధతిలో నడిపేదానికి మీ చేయూతను మా సహకారాన్ని అందిస్తామని తెలియజేసుకుంటూ, మీ యొక్క ఏకగ్రీవ ఎన్నికపట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, అందరికీ మిత్రులు మీరు. అందరి యొక్క శుభాసీసులతో ఏకగ్రీవంగా ఎన్నికయి స్పీకర్ పదవిని అధిష్ఠించినారు. ఇప్పుడు మనకు ఒక చరిత్ర ఉంది. ఇప్పటివరకూ వచ్చిన ప్రతి స్పీకరూ కూడా ఒక విశిష్టతను, ఒక ప్రత్యేకతనూ నిలబెట్టుకుంటూ వచ్చారు. సభ యొక్క హుందాతనాన్ని పెంచుతూ వచ్చారు. మీరు కూడా మరొక ప్రత్యేకమయిన హుందాతనాన్ని, విశిష్టతను నిలబెట్టుకుంటారని నేను ఆశిస్తున్నాను. సభా కార్యక్రమాలకు సంబంధించినప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి వాళ్ళం - రాజకీయ విధానాలను అనుసరించి, ఆ యొక్క సమస్య తీవ్రతను అనుసరించి కానీ మీకు కష్టమయ్యే పద్ధతులకు పూనుకోక తప్పదు. అటువంటి సందర్భంలో మీరు చాలా సౌమ్యంగా ఎంతో ఓపికగా, హుందాతనంగా, సాధ్యమయినంతవరకూ సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకునే విధానం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. పాలకపక్షం ఎంత రెచ్చగొట్టే పద్ధతిలో ముందుకు వస్తే, ఆ వాయిస్ చూసుకుని పోయే పద్ధతి ఉంటే మాత్రం బాగుండదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత ప్రతిపక్షంలో కూడా సభ్యుల యొక్క సంఖ్యను బట్టి తేడాలు కూడా ఉన్నాయి. కాస్త మీ అనుగ్రహం ఇటు ఉన్నప్పుడు క్రింది నుంచే పైకి ఉంచండి. మైనారిటీలకు, బలహీన వర్గాలకు ఏ విధంగా ఉంటుందో ఆ విధంగా కాస్త తక్కువ సంఖ్య కలిగిన సభ్యులకు ప్రత్యేక ఆదరణ, ప్రతేకంగా ఎక్కువ టైం ఇవ్వడానికి అది కూడా సాపేక్షికంగా చూసుకోండి. మీ విధి నిర్వహణలో కృతకృత్యులు కావాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ప్రభాకర రావు:- అధ్యక్షా, మంచి మనసుగల, మంచి మనిషిగా, స్నేహశీలిగా ఈ శాసన సభలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పక్షాలకూ సంబంధించినటువంటి గౌరవ సభ్యుల యొక్క ఆదరణ పొంది ఈ రోజున తమరు ఏకగ్రీవంగా ఆ గౌరవ ప్రదమైన అధ్యక్ష స్థానాన్ని అలంకరించిన సందర్భంలో తమరిని హృదయపూర్వకంగా అభినందిస్తు న్నాను. తమరు ఈ రోజున కూర్చున్నటువంటి స్థానం గతంలో పూజ్యులూ, పెద్దలూ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారూ, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గారూ, శ్రీ పిడతల రంగారెడ్డి గారూ మొదలైన గొప్ప వ్యక్తులు ఆ స్థానాన్ని అలంకరించి ఆ స్థానానికి ఎంతో గౌరవాన్ని, ప్రతిష్ఠనూ తీసుకు వచ్చారు. ఈరోజు తమరు ఆక్రమించిన ఆ స్థానానికి ఉన్నటువంటి, ప్రత్యేకమయినటువంటి గౌరవాన్ని పురస్కరించుకుని ఈ సభ యొక్క డిగ్నిటీ అండ్ డెకోరమ్ మెయిన్‌టెయిన్ చేయడంలో తమతోబాటు బాధ్యత ఈ శాసన సభ్యులందరికీ

ఉందని చెప్పి మనవిచేస్తూ, ఈ సందర్భంగా మిత్రులూ, ప్రతిపక్ష ఉపనాయకులూ శ్రీ కె. విద్యాధరరావుగారూ, కొంతమంది పెద్దలూ తమను ఈ సభను నిష్పక్షపాతంగా, గౌరవాన్ని మెయిన్‌టెయిన్ చేస్తూ నిర్వహించమని మనవి చేసారు. అదే సందర్భములో ఆ 10. పెద్దలకు ఒక సీనియర్ శాసనసభ్యుడిగా నేను హృదయపూర్వకంగా మనవి చేసేది ఏమంటే, ఉ. Let charity begin at home. మరి నిన్నటి యిన్సిడెంటు చూస్తే, పోడియం దగ్గరకు సభ్యులు వెళ్ళడం, స్పీకరు గారి టేబులు మీద పెట్టినటువంటి మైక్‌ను విరవడం, స్పీకరు గారి చేతిలోని ఫైలును లాక్కొని కాగితాలు చింపడం లాంటి సంఘటనలు రిపీట్ చేస్తే మనలను ఎన్నుకున్న ప్రజలకు ఏ విధమైనటువంటి అభిప్రాయం కలుగుతుంది? ఆ విధమైనటువంటివి పునరావృతం గాకుండా చూడాలని నేను హృదయపూర్వకంగా మనవి చేసుకుంటున్నాను తప్ప ఎవరిని కూడ విమర్శించడం లేదు. అందుకే నేను అంటున్నాను. Let charity begin at home. ముందు మన యిల్లును సరిదిద్దుకొని ...

శ్రీ కె. విద్యాధరరావు:- గతములో ఎవరు చేశారు?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:- ఎవరో తప్పు చేశారని చూపించవద్దు. ఎదుటి వాడు తప్పు చేశాడని చూపించే సమయములో యీ మూడు వేళ్ళు మనలను చూపెడుతూ వుంటాయి, నీవు ఏమి చేశావని చెప్పి - అందుకని గతం గత: నాస్తి. ఫ్యూచర్‌లో అయినా To maintain dignity and decorum in this House .... కోర్టులో ఒక కోర్టులో ఒక జడ్జి న్యాయం చేయడములో పొరపాటు చేశాడంటే, కోపం వచ్చి ఆ జడ్జి ఛైర్ దగ్గరకు వెళ్ళి గొడవ చేయడానికి అవకాశం వుండదు. అదే విధంగా, ఆ రకమైనటు వంటి డిగ్నిటీ, డెకొరం మెంటేన్ చేయాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా తమరు ఏ రాజకీయ పక్షము నుండి ఎన్నుకోబడినప్పటికీ, ఆ స్థానములో కూర్చున్న తరువాత ఏ పార్టీ నుండి ఎన్నుకోబడ్డాను అనే మాటను విస్మరించి ఒక జడ్జి స్థానములో కూర్చున్నట్లుగా భావించి, యీనాడు సమాజములో ...కమైన మార్పులు వస్తున్నాయి - According to the changing needs of the society .....యివాళ సభ్యులు స్పందించి యిక్కడికి వచ్చి సమస్యలు మూవ్ చేసే అవకాశం వుంది - కాబట్టి మీరు కూడ జ్యుడిషియస్ అండ్ మ్యాచూర్డ్ విజ్డమ్ ఒక నిర్ణయం తీసుకొని సమగ్రమైనటువంటి అవకాశం యిచ్చి సమాజములో వచ్చే మార్పులకు అనుగుణంగా యిక్కడ చర్చలు జరిపే దానికి అవకాశం కల్పించాలని ఆ రకంగా తమ విధి నిర్వహణలో తమరు యీ సభ యొక్క మన్ననలను పొందడానికి పరమేశ్వరుడు తమకు తగిన శక్తిని, యుక్తిని, ఆత్మ ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ, యీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా యీ సభ యొక్క అత్యున్నత స్థానానికి ఎన్నిక అయినందుకు అభినందనల గుచ్ఛం అంద జేస్తున్నాను. మీరు న్యాయశాస్త్ర కోవిదులు, విజ్ఞాన ఖని అని నేను అభివర్ణిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు తమ వైపు చూడుమని, ప్రతిపక్ష నాయకులు తమ వైపు చూడుమని

మిమ్ములను కోరుతున్నారు. మరి మా గతి ఏమిటీ_అని అడుగుతున్నాను. అందులో అక్కడ వుండేది మంత్రులు, యిక్కడ వుండేది ప్రతిపక్ష నాయకులు .....

(నవ్వులు)

శ్రీ కె. విద్యాధరరావు:— మీది ఏ పక్షము?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— మిగిలిన శాసన సభ్యుల తరఫున నేను అడుగుతున్నాను. నేను ఆ పక్షము శాసన సభ్యుల తరఫున, యీ పక్షము శాసన సభ్యుల తరఫున అడుగుతున్నాను...కేవలం ప్రతిపక్ష నాయకులకు, మంత్రులకు, ముఖ్యమంత్రికి పరిమితం చేయకుండా — రెండు దశాబ్దాలుగా వున్నాను నేను యిక్కడ యీ శాసన సభలో— అందులో పొడుగాటి చేయి గలిగినటువంటి మనిషిని శాసన సభ అంతటికి కూడా — నేను చేయి ఎత్తినప్పుడు గమనించి — నేను ఎప్పుడు అన్‌పార్లమెంటరీ భాషను మాట్లాడను, అన్‌డిగ్నిఫైడ్ భాషను మాట్లాడను, పాయింటు వుంటేనే చెబుతాను — అందుకని నేను చేయి ఎత్తినప్పుడు — దయచేసి నన్ను పిలవండి అని నా తరఫున అర్జీ చేసుకుంటున్నాను, యిప్పుడు సంతోషమా మీకు ..... ఇక సత్సంప్రదాయాలను నెలకొల్పినటువంటి శాసనసభ యిది. కుడిపూడి ప్రభాకర రావుగారు అన్నట్లుగా ఆనాడు స్వాతంత్ర్య సమర యోధుడు కాశేశ్వరరావుగారు అధిష్ఠించినటువంటి అత్యున్నత స్థానము. ఒక న్యాయ మూర్తి స్థానము యిది. ఇది ఒక వ్యవస్థగా నేను అభివర్ణిస్తున్నాను, ఒక వ్యక్తిగా నేను భావించను. ఆ ట్రెడిషన్సు, కన్వెన్షన్స్, మీరు మేము అందరము సహకరించి కాపాడాలని కోరుకుంటున్నాను. అంతే గాదు, అత్యున్నతమైనటువంటి సాంప్రదాయాలను, నూతన సాంప్రదాయాలను సృష్టించి మనలను ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేయడానికి ప్రతి ఒక్కరం, మీరు, మేము, అందరము కలిసి పని చేయాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా మీకు రెండు సూచనలు మాత్రము చేయదలచుకున్నాను. అంబేద్కర్ గారు నెహ్రూగారు ఆనాడు కోరుకున్నది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా యీ దేశములో మనాలని. కొన్ని కొన్ని సందర్భాలలో జ్యుడిషియరీ మన ప్రొసీడింగ్సులో జోక్యం పెట్టుకోవడం, ఎగ్జిక్యూటివ్ పెత్తనం చేయడానికి ప్రయత్నించడం జరుగుతున్నదని విస్పష్టమైనటువంటి నగ్న సత్యంగా నేను అభివర్ణిస్తున్నాను. రాజ్యాంగం ప్రకారము మన ప్రొసీడింగ్స్‌లో జ్యుడిషియరీ జోక్యం పెట్టుకోకూడదు. అదే విధంగా లెజిస్లేచర్ సెక్రటేరియట్‌కు ఎటానమీ వుండాలని కోరుకునే వ్యక్తిని నేను. మీ కంట్రోలులో లెజిస్లేచర్ సెక్రటేరియట్ వుండాలి గాని ఎగ్జిక్యూటివ్ కంట్రోలులో వుండడానికి వీలు లేదు. అది రాజ్యాంగాన్ని సృష్టించినటువంటి, తయారు చేసినటువంటి, ఆమోదించినటువంటి వ్యక్తుల సదుద్దేశముగా నేను మనవి చేస్తున్నాను. ఇదేదో అపార్థం చేసుకోవద్దని నేను మనవి చేస్తున్నాను. You are riding on a horse without reing. Executive is having control over your Legislature Secretariat. నేను మంచి నూతన సాంప్రదాయాలను సృష్టించడానికి విజ్ఞప్తి చేస్తున్నాను. లెజిస్లేచర్ సెక్రటేరియట్‌కు ఎటానమీ అనేది లేకపోతే, Executie can extend its domain over Legislature. It must be an autonomous body.

వారి సర్వీసు మేటర్స్, ట్రాన్స్‌ఫర్స్, రిక్రూట్‌మెంట్ అన్ని మీ చేతులోనో లేక మీ ఆధ్వర్యములో వున్నటువంటి ఒక కమిటీ చేతుల్లోనో వుంటే తప్ప, లేకపోతే Sir, I submit to you ..... కనీసం రూలు 39 కూడ మనము సరిగా యింప్లిమెంట్ చేయలేనటు వంటి పరిస్థితిలో వుంటామని కూడ నేను మనవి చేస్తున్నాను. మీరు వెడుతున్నారు రేపు స్పీకర్స్ సమావేశానికి, అక్కడ యీ విషయాలు ప్రస్తావించడమే గాదు, యిక్కడ కూడ అందరితో ఒక రూల్స్ కమిటీని కావాలంటే మళ్లీ ఫార్మ్ చేయండి, ఎగ్జిక్యూటివ్‌తో సంప్రదించండి. జ్యుడిషియరీ జోక్యం ప్రొసీడింగ్సులో వుండకూడదనేదే గాకుండా ఎగ్జిక్యూటివ్ పెత్తనం దీని మీద వుండకూడదని నేను మరొకసారి మనవి చేస్తున్నాను. ఎక్కువ సేపు మాట్లాడలేను, నా ఆరోగ్యం బాగా లేదు. సామాన్యంగా ఒక ఆత్మీయుడు ఒక అత్యున్నత స్థాయికి ఎదిగినప్పుడు ఒక వ్యక్తి మురిసిపోతాడు. ఆ విధంగా మహా ఆనందముతో మిమ్ములను చూచి ఒక సౌజన్యమూర్తి, ఒక సౌమ్యుడు ఒక ఆత్మీయుడు ఆ స్థానములో కూర్చున్నాడని ఎంతో మురిసి పోతూ ఒక గిఫ్టును కోరుతున్నాను. కాబట్టి యీ ఒక్క వరాన్ని ప్రసాదించండి. ఈ వయస్సులో, ఎంతో సర్వీసు వుండి రెండు దశాబ్దాలుగా యీ శాసనసభలో వుండి ఒక్క రోజు కూడ గైరాజరు కాకుండా వుండి, యిప్పుడు కూడ హాస్పిటల్ నుండి మిమ్ములను ఒక్క వరము కోరడానికి వచ్చాను. ముఖ్యమంత్రిగారి ప్రక్కన ఒక కుర్చీని వేయించకపోతే మరి యీ శాసనసభ్యుల గతి ఏమిటీ అని నేను అడుగుతున్నాను. తల పండినటువంటి రోశయ్య గారు ప్రక్కన నిల్చోని మాట్లాడుతూ వుంటే న్యాయమేనా అని అడుగుతున్నాను. ఒక కుర్చీ వుండినది, ఎందుకు తీసివేశారు? మీరు అయినా చూడండి. precincts of the House is under your control. అందువల్ల ఒక కుర్చీ ప్రక్కన వేయకపోతే కనీసం, చెవిలో ఊదాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అక్కడ ముఖ్యమంత్రిగారు ఏదో చెబితే వెనుకాల వున్నవారు నవ్వుతున్నారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- తల పండిన వారు అంటే తల మీద వెంట్రుకలు వుంటే గదా పండడానికి అన్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి.- సర్, కనీసం మీరు ఆమె దించినట్లేనని నేను అనుకుంటున్నాను. ప్రజా ప్రతినిధులు, మంత్రులు, మహా మంత్రులు తల పండినటు వంటి విజ్ఞాన కోవిదులు ప్రక్కన నిల్చోని చెవిలో వూదవలసిన దుస్థితి మాకు వస్తే న్యాయమేనా? ఒక కుర్చీని ప్రసాదించలేరా అని వేడుకుంటూ మరొకసారి మీకు అభినందన గుచ్ఛాన్ని అందజేస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి.- అధ్యక్షా, తమ రికార్డులో చూడండి పోయిన తరువాత- సీటింగు మార్చివేస్తున్నారు, నా సీటు పెద్దది చేస్తున్నారు, యిద్దరు కూర్చోవచ్చు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి.- సర్, సీట్సు మార్చేది యిక్కడ ముఖ్యమంత్రి గారా మీరా? అందుకని నేను చెబుతున్నాను .....

Job No. 171-6

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, అందుకే మిమ్మల్ని చూడమన్నది, మీరు, మీ వద్ద వున్న రికార్డును చూడమన్నాను. మీ వద్దనే వుంది రికార్డు, నేను కాదు ...

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- అందుకనే, ఎగ్జిక్యూటివ్ వారు వచ్చి సీట్సులో కూడ పెత్తనం చేస్తే మన గతి ఏమిటి? మీ గతి ఏమిటి?

1.50 భారీ, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ సి. రామచంద్రారెడ్డి):- అధ్యక్షా, మీరు స్పీకర్ కావడం ఈ హౌస్‌లో వున్న సభ్యులందరికీ సంతోషకరంగా ఉంది. స్పీకర్ డ్యూటీకి కావలసిన క్వాలిఫికేషన్స్ ఏవి ఉండాలి అంటే, సహనం, ప్రేమపూర్వకంగా మాట్లాడడం, నవ్వుకుంటూ కార్యక్రమాలు చేపట్టడం. ఈ క్వాలిఫికేషన్స్ అన్నీ పీపుల్స్ రిప్రజెంటేషన్ యాక్టులో లేవు కానీ ప్రాక్టికల్‌గా చాలా అవసరం అని నా అభిప్రాయం. ఈ హౌస్ మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ నామినేట్ చేయడం, ప్రతిపక్షాలు ఆ అభిప్రాయంతో ఏకీభవించి, సహకరించి ఎన్నిక ఏకగ్రీవంగా చేయడం చాలా సంతోషంగా వుంది. ఇది ప్లెజెంట్ జాబ్ కాదు. కాళేశ్వర రావుగారు, రంగారెడ్డిగారు శాసనసభ స్పీకర్స్‌గా వున్నారంటే, ఆ మనుషులు వేరు. ఆ పద్ధతులు వేరు, ఆ కాలం, ఆ సాంప్రదాయాలు వేరు.

మీరు హౌస్‌ను ఎంత విశాలహృదయంతో కండక్టు చేస్తారో అంత ఫరమ్‌నెస్ ఉండాలి. అది లేకపోతే ఈ హౌస్ నడపడం కష్టం అవుతుంది. చాలా కష్టమయిన పదవి మీద తమరు కూర్చున్నారు. నేను యింతకు పూర్వం స్పీకర్‌గా వుండి ఇప్పుడు మంత్రిని అయినదానికి చాలా పశ్చాత్తాప పడుతున్నాను. ముఖ్యమంత్రిగారి కోరికప్పైన ఆ పదవి వదిలి యిక్కడకు వచ్చాను. నేను మంత్రిపదవి కోరలేదు. ఆ పదవి మీద తాము ఉండాలని నేను కోరుకునే వాడిని. తమపేరు నా హృదయంలో ఉంది. కాంగ్రెస్ పార్టీవారు అదే అభిప్రాయానికి వచ్చారు.

నేను ఎంతమంది ప్రతిపక్ష నాయకులను కలిశానో వారందరూ సంతోషంగా వున్నారు. ఇటువంటి వాతావరణంలో, ఆంధ్రప్రదేశ్ అంటే అల్ఫాబెట్స్‌లో మొదటిది. అదేవిధంగా సత్ సాంప్రదాయాలకు కూడా మొట్టమొదటిగా వుండాలని నా కోరిక. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో రూల్స్‌కు వ్యతిరేకండా కానీ, సంప్రదాయాలకు వ్యతిరేకంగా కానీ ఏ సంఘటన జరిగినా దానిని సరిదిద్దుకోవాలని, తమరి అధ్యక్షతలో ఈ హౌస్‌లో వున్న అందరం సహకరించి, ప్రజాస్వామ్య రక్షణ. శాసనసభ్యుల హక్కుల రక్షణ చేస్తూ, ఈ సభను హుందాగా నడిపించాలనే నాకు ఆశగా వుంది. ఈ శుభ సమయంలో మా సహకారం మీకు ఎప్పుడూ వుంటుందని మనవి చేస్తున్నాను. చాలా పనులు చేయాలి. కుర్చీ యాడ్ చెయడం కాదు. చేంజ్ చేయాలి. మూడవ వ్యక్తి వస్తే నిలబడి మాట్లాడవలసి వస్తున్నది. ప్రభుత్వం మంజూరు చేసింది. మన సెషన్ పూర్తికాగానే రిమోడల్ చేస్తాము. హౌడవు వాళ్ళు కూర్చోవడానికి యిబ్బందిగా వుంటుంది. అలాగే స్పీకర్‌గారికి ముఖ్యమయిన ప్రతి పక్ష నాయకుడు కనపడడు. వాటిని రెక్టిఫై చేయవలసిన అవసరం ఉంది. ఈ శాసనసభ కట్టినవారికి 40 మంది మంత్రులమౌతాము అవుతామని తెలియదు. మంత్రులకు గదులు కూడా

లేపు డ్యూటీలో వున్న పోలీస్‌మ్యాన్ నుండి ప్యూన్ వరకు యిక్కడకు రావలసి వుంటుంది. వారికి రెస్ట్ బిల్డింగ్ లేదు. ఇవన్నీ లిస్టవుట్ చేసి, గవర్నమెంట్ పెండింగులో వున్న వాటిని ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని, ఈ వర్క్ పూర్తి చేస్తే బాగుంటుంది

ఇకపోతే సర్వీసెస్‌కు సంబంధించి రిక్రూట్‌మెంట్ పాలసీ చేసి ఇంకా ఎక్కువ సంఖ్యలో రిక్రూట్‌మెంట్ చేస్తే రిటైరయిన వారి స్థానంలో వచ్చిన వారు అనుభవజ్ఞులు వస్తారు. ఇంకొంత కాలం పోతే అసెంబ్లీలో ప్రొసీడింగ్స్ తెలిసినవారు ఒక్క ఉద్యోగికూడా వుండరు. ఈ విషయంలో మనం జాగ్రత్త పడాలి. చాలా వరకు రిటైర్‌మెంట్‌కు దగ్గర పడ్డారు కాబట్టి ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

ఈ శాసనసభను నేను మరోసారి అభినందిస్తూ, ఈ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డె.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, తమరు శాసనసభాపతిగా ఈ రోజు, ఈ సభలో అత్యున్నతస్థానం అలంకరించడం నాకు సంతోషంగా వుంది. ఒక ప్రక్క ఎప్పటికీ నేను మిమ్మల్ని సంబోధించే ఏ పద్ధతయితే వుందో ఆ పద్ధతిలో సంబోదించలేక పోతున్నాను అనే బాధ కలుగుతున్నప్పటికీ, అత్యున్నతస్థానం తమరు అలంకరించినందుకు సంతోషంగా, మనస్పూర్తిగా మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. మీతోపాటు నేను ముఖ్యంగా ప్రతిపక్షాలకు సంబంధించిన నాయకులకు, ప్రతిపక్ష సభ్యులను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను చక్కటి సంప్రదాయాన్ని సృష్టించారు. ఎలాంటి పోటీ లేకుండా సహకరించి ఈ శాసనసభ గౌరవాన్ని ఇనుమడింపజేసినందుకు ప్రతిపక్షాలను మనఃపూర్తిగా అభినందిస్తున్నాను. ఈనాడు మీరు ఏ జిల్లానుంచయితే వచ్చారో, ఆ జిల్లా దేశాన్ని పరిపాలిస్తున్నది. అదే జిల్లా ఈ రోజు శాసనసభను కూడా పరిపాలించబోతుంది. ఈ సందర్భంగా, తమ ముందున్న సమస్యల గురించి ఎంతో అనుభవంతో, రామచంద్రారెడ్డిగారు ఉన్న యిబ్బందులు చెప్పారు. ఇటువంటి వాతావరణంలో తమ ఎన్నిక జరిగినప్పుడు ఒకలోటు కనిపిస్తున్నది. ప్రతిపక్ష నాయకులు శ్రీ రామరావుగారు కూడా సభలో వుంటే చాలా బాగుండేది. ఈ రోజు శాసనసభాపతిగా ఇప్పుడు వున్న పరిస్థితి, అలాగే అప్పుడు వున్న పరిస్థితులు, రేపు రాబోయే పరిస్థితుల గురించి మీరు పెద్దగా ఆలోచించవలసిన అవసరం లేదు. ఎందుకంటే, చట్టపరిధిలో మనకున్న రూల్స్ ప్రకారం, పార్లమెంటరీ ప్రిసిడెంట్స్ ప్రకారం, సత్ సాంప్రదాయాలను నిలబెడుతూ సభ నడుపవలసిన బాధ్యత ప్రతిసభ్యుడికీ ఉంది. తాము ఆ పాత్ర నిర్వహించడంలో పరిపూర్ణంగా విజయ వంతులవుతారనే విశ్వాసం మాకు ఉంది. మీకు విజయం కలగాలని, ఈ సభను హుందాగా, గౌరవంగా నడపడంలో తాము అందరి సహకారం పొందాలనీ, అటువంటి శక్తిని పెంపొందింపజేయాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, మరొకసారి మిమ్మల్ని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంలో మీకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అన్ని పక్షాలు కలిసి

ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకోవడం, అదికూడా కొంచెం వాతావరణం బాధాకరంగా వున్న పరిస్థితి అయినప్పటికీ కూడా అందరూ పెద్ద మనసుతో వ్యవహరించి మిమ్ముల్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకున్నారు. నేను విశ్వసిస్తున్నాను. మీ పదవీకాలం సవ్యంగా ఎలాంటి అవరోధాలు, అడ్డంకులు లేకుండా, జయప్రదంగా కొనసాగుతుంది. తమరు 83, 85, 89 సంవత్సరాలలో కూడా ఒకే శాసనసభా నియోజకవర్గం, పెద్ద నియోజకవర్గం, విస్తీర్ణంలోనూ, సమస్యలు కూడా కోకొల్లలుగా వున్నాయి. అయినా కూడా అక్కడి ప్రజలు తమ విశ్వాసం సడలనివ్వకుండా తమను ఎన్నిక చేశారు. ఈ శాసనసభ నిర్వహణ
·00 కూడా మీరు చక్కగా నిర్వహిస్తారని మా విశ్వాసం. శాసన సభాపతి అంటే అత్యున్నత గౌరవమయిన స్థానం. అలాగే సమస్యలు కూడా చాలా చిక్కుగా వుంటాయి. సభ్యులందరు కూడా మాకు అవకాశం కావాలని, మా ఆలోచనలో వున్న తీవ్రమైన సమస్యలు తమ అనుమతితో సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆరాటపడడం, ఆలోచన చేయడం, కొన్ని సందర్భాలలో ఆవేశపడడం కూడా కద్దు. తమరు తమకున్న అనుభవం మేరకు వున్న చతురత, సామర్థ్యాన్ని ప్రదర్శించి, సర్దుబాటు చేసి ఎవరికి ఏ మేరకు సమయం యివ్వాలి, ఎవరికి ప్రాధాన్యత యివ్వాలి. ఎవరికి తరువాత యివ్వాలి అని ఆలోచన చేయడం కొంచెము కష్టం. అయినా కూడా ఆ కష్టం అయిన కార్య క్రమాలను నిర్వహించవలసిన అవసరం వున్నది. అందువలన శాసనసభ హుందాతనాన్ని పెంచే సందర్భంలో కూడా కేవలం మేమందరం కూడా అయ్యా, అధ్యక్షులుగా ఈ శాసనసభా స్థాయిని పెంచమని, గౌరవాన్ని పెంచమని తమకు మాత్రం చెప్పడమే గాకుండా, మేము కూడా తగిన విధంగా దోహదం కల్పించి అందరం కలసి తమ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ గౌరవ ప్రతిష్టలు పెంచే దానికి ప్రయత్నం చేద్దామని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

వాణిజ్య పన్నుల శాఖామంత్రి (శ్రీ కె. బాపిరాజు):- అధ్యక్షా, స్పీకర్‌గా తమరు ఇవాళ ఏకగ్రీవంగా ఎన్నిక అవడం చాలా సంతోషించదగ్గ విషయం. అయితే నాకు తెలిసిన కొద్ది అనుభవంతో చెబుతున్నాను. తమరిని స్పీకర్‌గా కూర్చోబెట్టి మేమందరం పొగుడ్తూ పోతూ వుంటే తమరు కొంత ఇబ్బంది పడతారు. అంతకన్నా ఇబ్బందికరమైనది వేరే లేదు. ఎందుకంటే కూర్చుని పొగడడం కూడా చాలా ప్రమాదకరం. వినడం అంతకన్నా ఇబ్బందికర మైనది. అయినప్పటికి ఈ ప్రొసీజర్ అలా వున్నది. ఏ స్పీకర్‌గారు వచ్చినా అభినందించడం ఒక సాంప్రదాయం. ఈ సాంప్రదాయం తరువాత కార్యక్రమం అంతా ఎవరి శక్తిని బట్టి వారు నిరూపించుకునే పరిస్థితి. అధ్యక్షా, 1978వ సంవత్సరంలో తొలి సారిగా నేను శాసన సభకు ఎన్నిక అయినప్పుడు కొండయ్య చౌదరిగారు స్పీకర్‌గా వున్నారు. అప్పుడు ఎంతో మంది నాయకులు ఆయన గురించి ఎంతగానో శ్లాఘిస్తూ వుంటే నేను ఒక విషయం చెప్పడం జరిగింది. నేను తమరిని ఎప్పుడూ చూడలేదు, తమరి గురించి వినలేదు. ఇప్పుడు మిమ్ముల్ని ఎంతో మంది పొగుడుతూ వుంటే నాకు ఈర్ష్యగా కూడా లేదు. కాబట్టి నాలాంటి క్రొత్త శాసనసభ్యులు వున్నారు కాబట్టి వారు ప్రజల సమస్యలను ఇక్కడకు తీసుకువస్తే పరిష్కారం చేసి మాకు ఒక దారి చూపించమని అప్పుడు అభినందన సభలో నేను వారికి చెప్పడం జరిగింది. అనవసరంగా మిమ్ముల్ని పొగిడి, నేను పాడయి, మిమ్ముల్ని పాడు చేసే దానికంటే ఈ అవకాశాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవాలని .....

(గౌరవ సభాపతి నవ్వు)

తమరు చక్కగా నవ్వారు అధ్యక్షా. తమరిది మీసాల మధ్యన చెరగని చిరునవ్వని ముఖ్య మంత్రిగారు కూడా చక్కగా వర్ణించారు. అయితే ఇక్కడ విషయం ఏమిటంటే తమరు నవ్వితే చిన్న మీసాల మధ్య చక్కగా ఆకర్షణీయంగా కనబడుతున్నారు. నాకు నవ్వు వస్తుంది. మీసాలు వున్నాయి. కానీ దురదృష్టం ఏమిటంటే నా పెద్ద మీసాలలో నవ్వు కనిపించదు. అదే నా బ్యాడ్ లక్.

(నవ్వులు)

అయినా నా అదృష్టం ఏమిటంటే తమరిని చూచి ఈర్ష్యపడక సంతోషపడడమే. శాసన సభ్యుడిగా ఆనాడు ఇంకొకటి కూడా కోరడం జరిగింది. శాసనసభ సభ్యుడిగా ఏదో ఒక రోజున మనం శాశ్వతంగా వెళ్ళిపోవాలి. ప్రతి శాసన సభ కండొలెన్స్‌తో మొదలు అవుతుంది. 'అయ్యో మన సభలో ప్రతి వాడు కూడా చాలా ఉత్తముడని, ఆయన లేకపోతే దేశం, రాష్ట్రం ఎంతో నష్టపోతుందని ఎంతో మంది శ్లాఘిస్తూ వుంటే వింటూ వున్నాము. శాసన సభ్యుడిగా వున్నంత కాలం ఎంత హింసించబడుతున్నామో అనుభవిస్తూ వున్నాము. చనిపోయిన తరువాత సానుభూతి, బ్రతికి వున్నప్పుడు ఇబ్బంది గ్రహించి అప్పుడు అధ్యక్షున్ని చెయ్యాల్తి కోరాను. అధ్యక్షా, అవకాశం వుంటే ఎం.ఎల్.ఎ.గా మమ్మల్ని గౌరవించమని, మాకు కావలసిన కార్యక్రమాలు చేయాలని, దాని తరువాత ప్రజల సేవ చేయాలని కోరాను. చచ్చిన తరువాత శ్లాఘించడం మానమన్నాను. ఏదో ఒక రోజున వెళ్ళి పోతాము కాబట్టి మిగతా వారి సంగతి ఎలా వున్నా ఈ కండొలెన్స్ కార్యక్రమంలో మాత్రం నా పేరు వుండకూడదని కోరడం జరిగింది. ఏమయినా ఇవాళ ప్రధాన కార్యక్రమం - తమరు ఎలా నడుచుకోవాలని చెప్పే హక్కు నాకు లేదు. అది ధర్మం కాదు. It is unfair on the part of any Member to give suggestions to the Hon'ble Speaker as to how to act. ఏ రకంగా సభ నడపాలని సజెషన్స్ యివ్వడం కూడా It is unfortunate to give suggestions. We must have faith in him. ఆ కుర్చీ మీద నమ్మకం వుండాలి. ఆ నమ్మకం మీద, తమరి కార్యక్రమం ఆధారపడి వుంటుంది. తరువాత ఇక రేపటి నుంచే వుండనే వుంటుంది. ఈ అభినందనలు చేసిన వారందరినీ ఒకసారి గుర్తు వుంచుకుంటే వాళ్ళు తమరి జోలికి రాకుండా వుంటే అంతే చాలు. మిగితా వారి సంగతి తరువాత చూసుకుందాము. అధ్యక్షా, రోశయ్యగారు చక్కగా చెప్పారు. ఇది స్పీకర్‌గారి హుందాతనమే కాదు, మనందరం కూడా చక్కగా కో ఆపరేట్ చేయాలని అనుభవజ్ఞులు చాలా చక్కగా జ్ఞాపకం చేశారు. సంతోషం. అదే రీతిగా విద్యాసాగరరావు - స్పీకర్ అయిన తరువాత కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి హుందాతనం పెంచుకోవాలని అన్నారు. అప్పుడు నాకు చిన్న నవ్వు వచ్చింది. ఆ మాట అన్నప్పుడు నేను అనుకున్నాను. 'పెళ్ళి అయి ఇద్దరు పిల్లలు పుట్టిన తరువాత భార్య భర్తలుగా గాకుండా మరో రకంగా బ్రతికేదానికి ప్రయత్నం చేయాలన్నట్లు వున్నది. భార్యా భర్తలు జీవితాంతం ఒకరికొకరు తోడు'.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- ఉపన్యాసం ఏమిటో అర్థం కావడం లేదు.

శ్రీ కె. బాపిరాజు:- వారికి ఇది అర్థం కాదు. కొన్నే అర్థం అవుతాయి. వారు చాలా తెలివి అయిన వారు. వారికి సలహా యివ్వడానికి మేము తగమనే దానికి నేను చెబుతున్నాను తప్ప ఇంకో రకంగా కాదు. అసలు శ్రీనివాసులరెడ్డిగారు ఆ ప్రక్కన వుంటే చాలా బాగుండేది. ఆ మహానుభావుడు రెండు దశాబ్దాలుగా ఇక్కడ వున్న మనిషికోరినారు. ఏదో నేను కూడా ఒకటిన్నర దశాబ్దంగా వున్నాను. తమరికి కూడా బాగా తెలుసు. రాజుగారు, అయ్యగారు, మియాగారు అని చీఫ్ విప్‌గా నేను, విప్‌లుగా అయ్యగారు, మేయాగారు చక్కగా వున్నాము. ఇవాళ ఇక్కడ రాజుగారు, అక్కడ అయ్యగారు, ఇంకా మేయాగారు ఎక్కడ వున్నారో తెలియదు. ఈ ముగ్గురిని గుర్తు ఎరిగి ఈ స్థానం ఇచ్చినందుకు సంతోషమే. అది కార్యరూపంలో తప్పనిసరిగా చేస్తారనే విశ్వాసం తోటి, మేము వున్నాము. అటు చూస్తున్నారు, ఇటు చూస్తున్నారు, నన్ను చూడడం లేదు, నన్ను కూడా చూడండి మహా ప్రభో అని శ్రీనివాసులరెడ్డిగారు అంటున్నారు. ఆయనను చూడని వాళ్లు లేరు. అన్ని పార్టీల వాళ్లు, ప్రజలు కూడా ఆయనను చూస్తున్నారు. కాబట్టి ఆయనకు ఏ లోటు లేదు. ఆనాడు అంజయ్యగారి ప్రభుత్వంలో వారు పంచాయతీ రాజ్ మంత్రిగా వున్నపుడు వారు కాంగ్రెస్‌ను శ్లాఘిస్తూ వుంటే నేను వెనుక బెంచీలో కూర్చుని వారిని చాలా గౌరవించాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఇప్పుడు కూడా ఆ గౌరవం

శ్రీ కె. బాపిరాజు:- సార్ నర్సిరెడ్డిగారు ఇచ్చిన సలహా మేరకు - ఆయనను నేను ఎప్పుడు హృదయపూర్వకంగా గౌరవించే మనిషిని ఏనాడు ఆయనను వదులుకోలేము. మేము, వారిని అడుక్కునే పరిస్థితిలో లేమని చెప్పడానికి తప్ప మరొకటి కాదని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తమరికి ధన్యవాదాలు తెలుపుతూ చిరునవ్వు అన్నారు కాబట్టి దానికి చాలా ప్రాధాన్యం వచ్చింది. అయితే బాపిరాజు గారు వారి యొక్క నవ్వును మా అందరికి చూపే భాగ్యం లేదని వారు బాధపడుతున్నారు. కాబట్టి వారి నవ్వును తిలకించే విధంగా ఏ చర్యలు తీసుకోవలయునో ఆ చర్యలు తీసుకొని .....

శ్రీ కె. బాపిరాజు:- ఆ సలహా వారే యివ్వాలి.

(నవ్వులు)

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు చెప్పిన దానిపైన రూలింగ్ ఈజ్ ఆల్‌వేస్ రిజర్వ్డ్.

Shri P. Ashoka Gajapati Raju:- Sir, it is a pleasure to congratulate a person of such cheerful disposition as you are!

Sir, I have also had the good fortune of being a representative in this House from 1978. I have also noticed certain things - whenever there have been a long absence of the Speaker, somehow, this House never functioned as democratically as it ought to. The Leader of the House, the Chief Minister was very very kind in professing that you will, on some day adorn that office. Actually, we in the Opposition don't mind even if you adorn it in this minute - but it is the responsibility of the responsible Government to see that the institute of the Speaker is not left vacant for a very very long time. This creates very great strains. In fact you are the first Speaker Sir, that I have seen in the short tenure in the House. I am forced to say and I pray my own people to continue me here - but this is the first time I have seen the Speaker's election, when the major Opposition itself is unceremoniously thrown out of the House Sir. This is patted with the tremendous strain. We know the strain of you. We also know that in any democracy in the world, the Ruling Party - the Treasury Benches have their 'Say and their way! The Opposition should have their 'Say' atleast. When the Treasury Benches tried to have their way and their say and don't even have their tolerance and do not demonstrate the tolerance, atleast they should listen to the 'Say' of the Opposition; then the democratic institution starts collapsing Sir.

Left to yourself we are confident that you are amply capable of running this House properly. Unfortunately, the same confidence, as an individual, I do not have on the Treasury Benches - that much I am very very clear Sir. So. Sir, your responsibility is much - much more.

Sir, some Hon'ble Members have said that it is wrong to tell the Speaker as to what he should do and went on telling the Speaker what he should do. I do not want to go into that.

I wish you a proper tenure and memorable tenure and also purposeful tenure. I would probably say that "purposeful

Tenure" should come first in your tenure and I hope it will not be short.

Thank you.

వెనుకబడినతరగతుల సంక్షేమ శాఖమంత్రి (శ్రీ జె. చిత్తరంజన్‌దాస్) :- అధ్యక్షా, మీరు స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో మిమ్ములను అభినందిస్తున్నాను. మీ వెంబడి గతంలో 5 సంవత్సరాలు శాసనసభలో ప్రతిపక్షంలో ఉన్నాను. ఇప్పుడు కూడా దాదాపు 2 సంవత్సరాల కాలం మీకు సహచరునిగా ఉండే అవకాశం లభించింది. మీరు సహృదయులు, మానవతావాదులు. మీ గురించి నేను ఎక్కువగా పొగిడి మిమ్ములను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన నాకు లేదు. మీ బాధ్యతలు మీకు గుర్తు చేయాలనేటటువంటి ఆలోచన నాకు లేదు. కాని మీరు ఉన్నటువంటి ఉన్నత స్థానానికి మీరు న్యాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. గత 7 సంవత్సరాలుగా ఈ శాసనసభలో ఉంటూ ఎన్నడూ ఈ శాసనసభలో సమస్యల గురించి కాని ఈ రాష్ట్రాభివృద్ధి గురించి కాని ఎక్కువగా కాన్‌సెంట్రేట్ చేయలేకపోయానని మనవి చేస్తున్నాను. స్కైకిల్ మోటర్ల దొంగతనానికి లేదా చిన్నచిన్న తగాదాలకు లేదా రాజకీయమైన ఆలోచనలకు ఈ సభలో గంటల తరబడి సమయాన్ని వృథా చేసినటువంటి సంగతి మీకు నేను మనవిచేస్తున్నాను. అటువంటి సమయాన్ని వృథా చేయకుండా ఈ శాసన సభకు ఉన్నటువంటి ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఈ శాసనసభలో మీరు ప్రతిబింబించ వలసిన అవసరం ఎంతో ఉందని మనవిచేస్తున్నాను. మీరు ఇటు ప్రభుత్వం, అటు ప్రతిపక్షాల మధ్య సంధాన కర్తలై ఈ రాష్ట్రంలో జరుగుతున్న అనేక అత్యాచారాలకు శాశ్వత పరిష్కారం తీసుకొని రావలసిన అవసరం ఉందని కూడా మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చి 45 సంవత్సరాలు అయినా ఈ రాష్ట్రంలో అనేకమైన సంఘటనలు జరుగుతున్నాయి. కారంచేడులో, పదిరికుప్పంలో హరిజనులపై అత్యాచారాలు జరిగాయి. మొన్న చుండూరులో హరిజనులపై అత్యాచారం జరిగింది. ఈ విధంగా జరుగుతున్నప్పుడు వాటిని రాజకీయ ప్రయోజనాలకు కాకుండా శాశ్వత పరిష్కారం కోసం ఆలోచన చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇన్ని పార్టీలు ప్రజాస్వామ్య బద్ధంగా ఉన్నా, అనేకమంది మేధావులు ఉన్నా, అనేకమంది వక్తలు ఉన్నా, అనేకమంది కార్యకర్తలు ఉన్నా ఈ రాష్ట్రంలో ఒక స్త్రీని వివస్త్రని చేసి త్రిప్పినటువంటి సంఘటనలు కూడా జరుగుతున్నాయి. నేను మంత్రిగా కాకుండా ఈ శాసనసభలో ఒక మెంబరుగా విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు సమస్యల గురించి ఆలోచన చేయండి. ఏవరైనా కానీ రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకొనుటకు ఈ సమస్యను డైవర్టు చేయడానికి ప్రయత్నం చేస్తే బలహీన వర్గాలకు న్యాయం జరుగదని మనవి చేస్తున్నాను. మీరు శాశ్వతమైన పరిష్కారానికి ఒక ఆలోచన చేయండి. ప్రతి పక్షాలవారిని, అధికార పార్టీవారిని కలిపి శాశ్వత పరిష్కారం చేస్తే ఈ రాష్ట్రంలో బలహీన వర్గాల మనుగడ సాగుతుందని మనవిచేస్తున్నాను. తమ ఇష్టం వచ్చినట్టుగా పార్టీల ప్రయోజనాలకు వినియోగించుకోవద్దు. స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకోవద్దు. అధ్యక్షా, చట్టాన్ని పరిరక్షించడం ఒక్కటే మీ పని కాదు. ఈ రాష్ట్ర ప్రజలు అంతా

చూస్తున్నారు. ఈ శాసనసభను రాష్ట్ర ప్రజలు పర్యవేక్షిస్తున్నారనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మీకు మరొకసారి అభినందనలు తెలియజేస్తూ ఈ రాష్ట్ర చరిత్రలో ఏ స్పీకరు చేయనంత ఉన్నతమైన కర్తవ్యం మీరు నిర్వహించాలని, ఈ రాష్ట్ర చరిత్రలో మీకు మహోన్నతమైన స్థానం కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri Mohd. Virasat Rasool Khan (Charminar) :- Mr. Speaker Sir, on behalf of the M.I.M. Party, I congratulate you on being elected as the Hon'ble Speaker of the Andhra Pradesh Legislative Assembly, unanimously.

Sir, your goodself have a long standing as M.L.A., and you are fluent in many languages; like, Marathi Urdu, Kannada, English, Telugu etc., just like our Prime Minister. You are very soft spoken with pleasing manners and I hope your filling face will always continue to smile even after sitting on that Chair. We have seen the people, after sitting on the unique Chair, having forgotton to smile. Sir, I hope you will continue to smile even after sitting on that Chair.

There are many problems facing our State and I hope you will give us maximum time to solve the problems of minorities, to solve the problems of Harijans and specially, in Hyderabad city we have got problem of Drainage - Water - Electricity etc., and I hope you will give us maximum time to discuss our problems in this Assembly. Sir, please don't see as to how many Members are in a particular party and please give us as much time as possible - to this party. We once again congratulate you and we assure you of our full co-operation with you.

Thank you Sir.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి) :- అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందులకు చాలా సంతోషము. కాని బాధ ఎక్కడ కలిగింది అంటే మీ ఏకగ్రీవ ఎన్నిక గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందులకు చిరునవ్వు లేకుండా బాగా మాట్లాడినారు. మీ ఏకగ్రీవ ఎన్నిక అనేది ప్రతిపక్షాల

సహాయంతో జరిగింది అని ఒక్క మాట చెప్పలేదు; మీ ఏకగ్రీవ ఎన్నిక విషయంలో సహకరించిన ప్రధాన ప్రతిపక్షమైన మాకు కృతజ్ఞతలు చెప్పవలసిన మాట ముఖ్యమంత్రి గారు మరచిపోయారు. మీ మూలాన్నే ఏకగ్రీవ ఎన్నిక జరిగింది మీరు నాన్ కాంట్రవర్షియల్ కనుక మీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ...

శ్రీ యస్. జనార్ధనరెడ్డి:- నేను చెప్పినది ఏమిటంటే ఏకగ్రీవంగా సభను మొత్తం అభినందించాను. ప్రతిపక్ష సభ్యులు అని కాని, ప్రతిపక్షాలు అని కాదు .....

శ్రీ డి. శివరామరాజు:- సభ్యులే మంత్రులవుతారు, ముఖ్యమంత్రులు అవుతారు. సభా నాయకులు పద్ధతిగా వ్యవహరించితే బాగుంటుంది. తమరు ఆ అత్యున్నత స్థానములో కూర్చున్న తరువాతనే గౌరవము పెరిగినది. కొందరు వ్యక్తులు ఆ స్థానాన్ని ఆక్రమించి నప్పుడు కొన్ని సాంప్రదాయాలు సృష్టించినవి అనేకము ఉన్నాయి. నేను అప్పర్ హౌస్‌లో 11 సంవత్సరాలు సభ్యుడుగా ఉన్నాను. అప్పటి నా ఎక్స్‌పీరియన్సు తమ దృష్టికి తీసుకొని వస్తున్నాను. శ్రీ మెఖసిర్ షా అప్పర్ హౌస్ ఛైర్మనుగా ఉండేవారు. వారు సభను నడిపిన హుందాతనాన్ని శాసనమండలి సభ్యునిగా నేను మరచిపోలేని పరిస్థితులు వున్నాయి. మేము యిక్కడ మైనారిటీలము. రాష్ట్రములో రక్షణ ఎట్లాగూ పోయింది. అధికార పక్షములో 17, 18 మందికి మంత్రిపదవులు ముఖ్యమంత్రిగారు యిస్తారు అనేటటువంటి వార్త వచ్చేటప్పటికి ముఖ్యమంత్రిగారి ఐ క్యాచ్ చేయడం కోసము వారు అవలంబించే పద్ధతులు చూస్తే ఈ హౌస్ డిగ్నిటీ పోతున్నదని మనవి చేస్తున్నాను. మరల మినిష్టరీ ఎక్స్‌పేన్షను జరిగితే హౌస్ డిగ్నిటీ పోయే ప్రమాదం ఉందని మనవి చేస్తున్నాను. మైనారిటీస్‌కు సభలో రక్షణ యివ్వాలి. మా పార్టీ తరఫున 72 మంది సభ్యులము ఉన్నాము. ప్రధానమైన ప్రతిపక్షము మాది. తమరు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని మెజారిటీ ప్రతిపక్షమైన మాకు మాట్లాడే విషయంలో సరియైన న్యాయం జరిగేలాగున చూడవలసిందిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సాయిరెడ్డి:- (హుజూరాబాద్):- అధ్యక్షా, తమరు ఈ సభకు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, అందులో మీరు కరీంనగరు జిల్లాకు చెందినటువంటివారు కావడము, మీరు ఈ అత్యున్నత స్థానాన్ని పొందడం పట్ల మేము ఎంతో గర్వంగాను, సంతోషంగాను భావిస్తున్నాము. తమరు గత 15 సంవత్సరాలుగా నాకు సుపరిచితులు. తమరు సర్పంచ్ నుంచి శాసనసభ్యులై ఆ తరువాత ఈ స్థాయి వరకు ఎదగడమనేది చాలా సంతోషకరమైనటువంటి విషయం. నేను శాసనసభ్యుడిగా మొదటిసారి ఎన్నిక అయిన వాడిని. నేను గత 20 మాసాలుగా ఈ సభలో జరుగుతున్న కార్యకలాపాలు గమనించినప్పుడు నాకు బాధ కలుగుతున్నదని నేను ఈ సందర్భంగా చెప్పక తప్పదు. సంతాప తీర్మానాలు విషయంలో కాని, అభినందనలు వ్యక్తము చేసే సందర్భములో కాని సీనియరు సభ్యులకు, మంత్రులకు అవకాశం యివ్వడం జరుగుతున్నది. చర్చలలో మాట్లాడేందుకు మాకు అవకాశం యివ్వడం లేదు. ప్రధాన ప్రతిపక్ష సభ్యులకు, అధికారా పక్ష సభ్యులకు తప్ప ఇండిపెండెంటు సభ్యులమైన మాకు గాని, బిజెపికి గాని, యంఐయం కు గాని, సిపియం కు గాని, సిపిఐ కు కాని మాట్లాడేందుకు అవకాశం రాక నిర్లక్ష్యానికి గురి అవుతున్నామని చెప్పక తప్పదు. ప్రధాన ప్రతిపక్షం తరువాత

ఇండిపెండెంట్లము 10 మంది సభ్యులము ఉన్నాము, తరువాత మాదే పెద్ద పార్టీ అవుతుంది. కాని మాకు మాట్లాడేందుకు అవకాశం యివ్వడం లేదు. మిమ్ముల్ని ఈ పదవికి ఎన్నుకున్నప్పుడు పొగడ్తలతో మాట్లాడితే మరొక ఛాన్సు లభించే అవకాశం కలుగుతుందని అభిప్రాయ పడుతున్నాము. గత 10, 12 సంవత్సరాలు జిల్లా పరిషత్తులో కూడా మీరు సభ్యులుగా ఉన్నారు. నేను జిల్లా పరిషత్తు ఛైర్మనుగా ఉన్నప్పుడు బాగానే ఉన్నారు. కాని అక్కడ కూడా సమావేశాలలో నాకు మాట్లాడే అవకాశం యిచ్చేవారు కాదు. కరీంనగరు జిల్లా పరిషత్తులో ఎన్నో సమావేశాలు జరిగినవి. అక్కడ కూడా ఏ సమావేశములోను మాట్లాడే అవకాశం కలగనివ్వలేదు. ఈ శాసనసభలో ఇండిపెండెంటు సభ్యులము ఎక్కువమంది కరీంనగరు జిల్లాకు చెందినవారము ఉన్నాము. ప్రతి సబ్జెక్టు లోను మాకు అవకాశం యివ్వాలని కోరుతూ మీ ఏకగ్రీవ ఎన్నికలో అందరి సంపూర్ణ సహకారం దొరికినట్లుగానే — మీరు మాకు కూడా శాసనసభా కార్యక్రమాలలో మాట్లాడేందుకు సంపూర్ణ అవకాశం యివ్వాలని కోరుతూ, మీరు సభను హుందాతనంగా నడిపేందుకు భగవంతుడు సంపూర్ణ శక్తిని యివ్వాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. హనుమంతరావు (హిమాయత్‌నగర్) :— అధ్యక్షా, తమరు శాసనసభ స్పీకరుగా యూనానిమస్‌గా ఎలక్టు కావడం పట్ల నా హృదయపూర్వక అభినందనలు తెలుపుకుంటున్నాను. మీ మీద ఉన్నటువంటి మంచి అభిప్రాయం వల్లనే మిగతా పొలిటికల్ పార్టీస్ అన్నీ కూడా మీ ఏకగ్రీవ ఎన్నికకు సంపూర్ణ సహకారాలు అందచేయడం జరిగింది. మీరు ఏకగ్రీవంగా ఎలక్టు కావడానికి దోహద పడిన మిగతా పొలిటికల్ పార్టీస్‌కు కూడా నేను నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు యిక్కడ సీనియరు సభ్యులుగా ఉండి ఎన్నో ఒడుదుడుకులు చూశారు కాబట్టి మీరు స్పీకరు పదవిని అతి చాకచక్యంతో నిర్వహించగలరని తప్పనిసరిగా మీకు పాలక పక్షము నుంచి ప్రతిపక్షము నుంచి కూడా సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని నాకు పూర్తి విశ్వాసం ఉంది. అట్లాగే రాష్ట్రములో తీసుకుంటున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా, రాష్ట్రములో వీకరు సెక్షన్సుకు జరుగుతున్నటువంటి అన్యాయాలు మొదలైన ఇస్యూస్ మీద మాట్లాడడానికి సభ్యులకు అవకాశం యిస్తారని నాకు కాన్ఫిడెన్సు ఉంది. అంతే కాకుండా, మీరు ఉర్దూ గాని, హిందీ గాని మరాఠీ గాని మాట్లాడగలరు. అందువల్ల ఏ భాషలో మాట్లాడినా మీరు తెలుసుకొనే అవకాశముంది గనుక, ముఖ్యంగా మైనారిటీ మిత్రులయిన ముస్లిం సోదరులు వారికి ఉర్దూలో మాట్లాడే మంచి అవకాశం ముంది వారు ఏమి మాట్లాడినా మీరు జవాబు చెప్పగలరు. మొదటినుండి మీకు కోపమనేది లేదు. ఒక వేళ మనసులో వున్నా దానిని మనసులోనే వుంచుకొని బయటికి కనిపించకుండా నవ్వుతూ సభలో కనిపించేవారు. సభలో గొడవలు జరుగకుండా, ప్రతిపక్ష సభ్యులతో సంప్రదించి, సభను హుందాగా నడిపిస్తారనే పూర్తి నమ్మకం వుంది. సభలో అందరితో కలిసికట్టుగా ప్రజల సమస్యలపై చర్చించడానికి దేనికి ఎక్కువ సమయం ఇవ్వాలో ధానికి ఇచ్చి, దానిపై ఎక్కువ కాన్‌సెంట్రేట్ చేసి, అదేవిధంగా మిగతా డెవలెప్‌మెంటల్ యాక్టివిటీస్‌కు కూడా టైం ఎక్కువగా ఇచ్చి, అందరికి మాట్లాడే అవకాశమిచ్చి, సభకు మంచి పేరు తెస్తారని పది కాలాలపాటు వుండి ఆ సీటుకు మంచి పేరు తెచ్చుకొంటారని ఆశిస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker:- I request all the Hon.Members to cooperate. We have only ten minutes more. The Hon. Chief Minister has to make a statement. I have to reply. Please maintain the dignity of the House.

శ్రీ పి. జగపతి రావు (కరీంనగర్):- అధ్యక్షా, మీరు స్పీకరు స్థానాన్ని అలంకరించిన సందర్భంగా తమరు యునానిమస్‌గా హౌస్ యొక్క కాన్‌సెన్‌సెన్స్ ఎన్నికయిన సందర్భంగా నేను మీకు అభినందలను తెలుపుతున్నాను. ఏ తగాదాలులేని తమరు అత్యుత్నత మైన స్థానంపై కూర్చొని, దీక్ష, పట్టుదలతో అన్ని రంగాలలో అన్ని విషయాలు తెలిసిన తమరు సభను సమగ్రంగా మంచి మార్గములో నడిపించగలనడంలో నాకేలాంటి సందేహము లేదు. ఈ సందర్భములో మన పరిచయాన్ని పురస్కరించుకొని కొన్ని విషయాలు చెప్పేది వుంది. అయితే ముందుగా 2-3 సూచనలు మాత్రమే చేస్తున్నాను. అవి తెలవని విషయాలు కాకపోయినా, - డెమొక్రాటిక్ పీపుల్స్ గ్రూప్ అనేది ఇక్కడ ఒకటుంది. ఇది రికొగ్నయిజుడు గ్రూపుగా గుర్తించడం జరిగింది. మాకు బి.ఎ.సి.లో స్థానం కల్పించారు గానీ, అసెంబ్లీలో మాట్లాడే విషయంలో సరియైన అవకాశాలు కల్పించడం లేదు. తెలుగు దేశం, సి.పి.ఐ., సి.పి.ఎం., వారికితప్ప, మిగతా గ్రూపుల వారికి ముఖ్యంగా వెనుకే వున్న వారికి మాట్లాడే అవకాశాలు తక్కువ. ఇకమీదట ఆ విధంగా జరుగకుండా చూడాలని మనవి చేస్తున్నాను. మేము ఇంతమంది పేర్లు ఇచ్చినా 10 శాతం సభ్యులకు మాట్లాడే అవకాశము కలుగలేదు. కారణం అపోజిషనా లేకపోతే ప్రభుత్వ పక్షమా అనేది మీరు ఆలోచించండి. ప్రతి సభ్యుడు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవాలని ఆశతో వుంటారు. అపోజిషన్‌లో వుండే కొంత మంది నాయకులకు మాట్లాడే అవకాశము ఎక్కువగా ఇవ్వడంవల్ల వెనుక సీట్లలో వున్న వారికి ఛాన్స్ రావడం లేదు. కాబట్టి, తప్పకుండా టైం వారికి కేటాయించాలని కోరుతున్నాను. బిల్లుపై మాట్లాడటానికి పేర్లు ఇవ్వడం, చివరకి మాట్లాడే అవకాశము రాక, వెళ్లి పోవడం జరుగుచున్నది. అందువల్ల బిల్లుపై మాట్లాడే అవకాశము ఎక్కువగా మాకు కలిగిస్తూ వుండాలని కోరుతున్నాను. మరొకసారి మిమ్ములను అభినందిస్తూ, సభకు గౌరవము తీసుకొని వచ్చే దీక్ష, పట్టుదల తమకు వుందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, మీ విధానాలు, లక్ష్యాలు, అన్ని పక్షాల పట్ల అవినాభావ సంబంధముండడం వల్ల, ఈ వున్నత పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అందుకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. తమరు ప్రతిపక్షములో వున్నారు. చాలా రోజులు ప్రతిపక్ష సభ్యులకు ఏర్పడే ఇబ్బందులు, సమస్యలు తమకు బాగా తెలుసు. అందువల్లనే మీరు, అవినీతిని నిర్మూలించే విషయంలో ప్రతిపక్ష సభ్యుల నుండి ఏ ఇస్యూస్ వచ్చినా, వాటిపై చర్చించడానికి హౌస్‌లో ఎక్కువ సమయం ఇవ్వాలని మనవి చేస్తున్నాను. రాష్ట్రములో స్త్రీలపై అత్యాచారాలు, బలహీనవర్గాలపై అత్యాచారాలు జరిగితే వాటిని సభ్యులు సభ దృష్టికి తెచ్చినప్పుడు, వెంటనే అసెంబ్లీలో ఆ సమస్య పరిష్కారము చెయటానికి మీరు అన్ని విధాలా తోడ్పడాలని మనవి చేస్తున్నాను. ఏవయినా అవినీతికి సంబంధించిన ప్రశ్నలు వచ్చినా, అత్యాచారాలకు సంబంధించిన ప్రశ్నలు వచ్చినా,

విచక్షణ లేకుండా అడ్మిట్ చేయుటలో మీ సహకారముండాలని కోరుతున్నాను. మీపై గురుతరమైన బాధ్యతలు ఈ హౌస్‌లో వున్నాయి. ప్రతిపక్షాలు గాని, పాలక పక్షాలు గానీ ఏవయినా అవకతవకలపై విమర్శించేటప్పుడు నిర్మాణాత్మకంగా పరిష్కరించడానికి తగు తోడ్పాటు చేయవలసిన బాధ్యత పాలకపక్షము మీదుంది. ఏ సమస్యలన్నైనా పరిష్కారము చేయడానికి మీరు తోడ్పడుతారని మాకు సంపూర్ణ విశ్వాసముంది. మీరు సమస్యలు 11.40
పరిష్కారం చేయడంలో మా పార్టీ ఎల్లప్పటికి మీకు తోడ్పాటు ఇస్తూ ఉంటుందని మనవిఉ. చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):– అధ్యక్షా, ఈ రోజు మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మా పార్టీ మహిళా శాసన సభ్యుల తరఫున మీకు అభినందన తెలియ జేస్తున్నాను. అంతేకాకుండా ఈ సభ మర్యాద, గౌరవమే కాకుండా సభ్యత సంస్కారం కూడ మీ ద్వారాగా పెరుగుతుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, 1985లో నేను ఈ శాసన సభకు ఎం.ఎల్.ఏగా వచ్చిన రోజున మీతో ఒకసారి నేను కలవడం జరిగింది. ఆ రోజున మీరు సోదరభావంతో చక్కని పదజాలంతో నాతో మాట్లాడడం ఆ రోజుననే నేను మీకు ఒక గౌరవమైన స్థానం ఉంటుంది అని అనుకుని మీ యొక్క ఔన్నత్యం నాకు ఆ రోజే అర్థమయింది. ఈ రాష్ట్రములో మహిళలమీద అనేక అన్యాయాలు జరుగుతూ ఉన్నాయి, అనేక అత్యాచారాలు జరుగుతూ ఉన్నాయి. అనేక సమస్యలు ఇక్కడ మాట్లాడవలసిన సమయం ఉంది. అయినప్పటికి మహిళా శాసన సభ్యులకు చక్కని అవకాశం, సరిఅయిన అవకాశం కూడ ఇవ్వడం జరగడంలేదు. అందుచేత నేను మనవి చేసేది ఏమిటంటే ఇక్కడ ఉన్న మహిళలకు, ఇక్కడ ఉన్న వారు గాని అక్కడ ఉన్నావారు గానీ మహిళా శాసన సభ్యులకు మీ ద్వారాగా మంచి అవకాశం ఉంటుందని నేను నమ్ముతున్నాను. అంతేగాక ఇక్కడ ఉన్న చాలా మంది శాసన సభ్యులు కొన్ని జోకులు వేస్తూ ఉన్నారు. కొన్ని సామెతలు వేస్తూ ఉన్నారు. అవి మహిళలకు సంబంధించిన జోకులు కానివ్వండి, సామెతలు కానివ్వండి ఈ సభ్య సమాజానికి ఇక్కడ ఉన్న ఈ శాసన సభకు మర్యాదగా అండదు అని చెప్పి మీతో నేను మనవి చేస్తూ అలాంటివి ఏమైనా వచ్చినప్పుడు వాటిని రికార్డునుంచి తొలగించవలసిందిగా కోరుతున్నాను. అట్లా మాతో సహకరించవలసిందిగా కోరుతూ ఉన్నాను. రాజుగారు ఒకమాట చెప్పారు. పెళ్లి అయిన తరువాత ఇద్దరు బిడ్డలు పుట్టిన తరువాత మళ్లీ వేరే దారులు త్రొక్కుతారు అని చెప్పివారు అన్నారు. అలాంటి విషయాలు వస్తే అవి మేము ఖండిస్తాము అని చెప్ప అలాంటి సమాయాలలో మాకు మాట్లాడడానికి సమయం ఇచ్చి మాకు తప్పకుండా తోడ్పడవలసిందిగా మిమ్ములను కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు నేను మీకు మరొకసారి ధన్యవాదాలు తెల్పుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. జానారెడ్డి (చెలకుర్తి):– అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడి నందుకు, అందుకు ప్రతిపక్షాలు, అన్ని పక్షాలు అధికార పక్షంతో సహకరించి నందుకు ధన్యవాదాలు తెల్పుతూ మీకు నా అభినందనలు తెలుపుతున్నాను. అధ్యక్షా, మన విద్యాసాగరరావుగారు తమరు పార్టీకి రాజీనామా చేసి నిష్పక్షపాతంగా ఉంటే బాగుంటుందని

అన్న విషయాన్ని చిన్న క్లారిఫికేషన్ అడుగుతూ ఫిరాయింపుల బిల్లు చట్టము ద్వారా ఒకవేళ మీరు ఏదైనా ఆ త్యాగము చేస్తే అది ఏమి అవుతుంది అనే విషయాన్ని కొంచెము గుర్తు ఉంచుకోవలసిందిగా కోరుతూ ఈ న్యాయమైన పీఠాన్ని అలంకరించినటువంటి మీరు ప్రజాస్వామ్య పద్ధతులలో సభ నియమనిబంధనలకు అనుగుణంగా ఈ సభ యొక్క గౌరవాన్ని ఇనుమడింప చేస్తారని అందుకు అనుగుణంగా మీరు సమయాన్ని సంయమనాన్ని పాటిస్తూ ప్రాముఖ్యము గల విషయాలకు ఎక్కువగా సమయాన్ని కేటాయిస్తారని సభ్యులందరు ఆ విధంగా మీకు సహకరిస్తారని ఆశిస్తూ మీకు అభినందనలను తెల్పుకుంటూ విరమించుకుంటున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపూర్):- అధ్యక్షా, శాసన సభ స్పీకరు స్థానానికి మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు ముందుగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియపర్చుకుంటున్నాను. ముఖ్యంగా ప్రతిపక్షాలలో ఉన్నటువంటి మేము ప్రజల సంక్షేమం కొరకు ప్రజాభ్యుదయం గురించి కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి మాకు చక్కటి సమయాన్ని కేటాయించాలని కోరుతూ ఈ సందర్భంగా మిమ్ములను అభినందిస్తున్నాను. మీరు శాసన సభ స్పీకరు కాకముందు, శాసన సభ్యుడుగా ఉన్నప్పుడు ఎంతో చక్కగా చిరునవ్వుతో వెనుక బెంచీవారి దగ్గరకు వచ్చి చక్కగా అప్పుడప్పుడు ఎక్కువగా మాట్లాడడం చేసే వారు. ఇప్పుడు మీరు వెనుక బెంచీ వారికి అవకాశం ఇస్తూ ఉండాలని కోరుతూ స్పీకరుగా మీరు భారత దేశంలో అనేక రాష్ట్రాల స్పీకర్లకంటే మీరు అత్యుత్తమమైన స్పీకరుగా మీరు గుర్తింపు పొందేలాగ మీరు ఈ శాసనసభను నడిపించాలని భారతదేశంలోని మిగిలిన రాష్ట్రాల కంటే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు ఒక ప్రత్యేకమైన గౌరవాన్ని మీరు తెస్తారని ఆశిస్తూ మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేస్తూ నేను శలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగత్యాల):- అధ్యక్షా, స్నేహశీలి, మృదు భాషి, ఎప్పుడూ చిరునవ్వుతో కనబడే అజాత శత్రువు అయినటువంటి మీరు ఈ శాసనసభలో అత్యున్నత స్థానమైన శాసన సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం నిజంగా అభినందనీయము. అధ్యక్షా, మీరు న్యాయ శాస్త్రములో పట్టాపుచ్చుకుని ఒక గ్రామ సర్పంచిగా మీ ప్రజా జీవితాన్ని ఆరంభించి, వ్యవసాయాభివృద్ధి బ్యాంకు అధ్యక్షులుగా, పంచాయతి సమితి ఉపాధ్యక్షులుగా మరి కరీంనగరు జిల్లాలోని మారుమూల ప్రాంతం అయినట--- ఈనాడు ప్రధాన మంత్రిగా ఉన్న మన నాయకులు పి.వి. నరసింహారావుగారు రిప్రజెంటు చేసినటువంటి మంథెని నియోజకవర్గం నుంచి 1983 నుంచి ఈనాటివరకు ఎన్నిక కావడం నిజంగా మీ పై ప్రజలకు ఉండేటటువంటి ప్రేమ, అభిమానాలను తెలియజేస్తుందని చెప్పక తప్పదు. అధ్యక్షా, ఈనాడు మీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి అన్ని రాజకీయ పక్షాలు తోడ్పడం అది మీ పై వారు ఉంచే విశ్వాసాన్ని గోచరిస్తుందని చెప్పక తప్పదు. అధ్యక్షా. ప్రజా జీవితంలో అతి ఉన్నతమైనటువంటి రాజకీయ పదవులను అధిరోహించడానికి తోడ్పడుతున్న మంథెని నియోజకవర్గ ప్రజలను ఈ సందర్భంగా అభినందిస్తూ మీరు మా జిల్లా, అంటే కరీంనగరు జిల్లా వాస్తవ్యులు కావడం మాకు కూడ గర్వ కారణంగా ఉందని మనవిచేస్తూ ఈ చూపట్టు శాసన సభ్యులు మీ పై ఉంచిన ఈ గురుతర బాధ్యతలను

నిర్వహించడంలో మీరు సఫలీకృతులు కాగలుగుతారని మీకు దానికి అన్ని రాజకీయ పక్షాలు ఎప్పటికీ తోడ్పడతాయని నేను ఆశిస్తూ ఈ సందర్భంగా మరొకసారి మిమ్ములను అభినందిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి):- అధ్యక్షా, కరీంనగరు జిల్లా మారుమూల ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అయినటువంటి మంథని నియోజకవర్గానికి చెందిన మీరు సభాపతిగా ఎన్నిక కావడం వ్యక్తిగతంగా నాకు చిరకాల మిత్రులుగా నేను చాలా సంతోషించవలసిన విషయం. ఈ సందర్భంలో హృదయపూర్వకంగా అభినందిస్తూ గతములో, మంథని నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించినటువంటి పెద్దలు, పూజ్యులు పి.వి. నరసింహారావుగారు దేశ ప్రధాన మంత్రిగా కావడం అదే నియోజకవర్గం నుంచి మూడు సార్లు వరుసగా ఎన్నిక అయినటువంటి మీరు ఈ శాసన సభాపతిగా ఎన్నిక కావడం చాల సంతోషించతగ్గ పరిణామం. గత 20 మాసాలుగా కరీంనగరు జిల్లా ప్రజలు ముఖ్యంగా మంథని నియోజకవర్గానికి చెందినటువంటి ప్రజలు మీకు ఏదో ఒక పదవి వస్తుంది అనేటటువంటి ఆతృతతో ఎదురుచూస్తున్నారు. ఈరోజు వారి యొక్క కోరికకు తగినట్లుగా మీరు శాసన సభాపతిగా ఎన్నిక కావడం చాలా సంతోషించవలసిన పరిణామంగా నేను భావిస్తూ ఉన్నాను. ముఖ్యంగా ఈ రోజు దేశవ్యాప్తంగా తరచు అల్లర్లు అలజడులు జరుగుతూ మన యొక్క ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుచున్నది. ఈ సందర్భంలో మీరు ఈ సభకు అధ్యక్షులుగా ఎన్నిక కావడం మీ బాధ్యతను ఇనుమడింప చేస్తున్నది అన్న విషయాన్ని విస్మరించకుండా మీరు గతములో మీ నియోజకవర్గ ప్రజల యొక్క అపారమైనటువంటి అనుభవాన్ని సంపాదించి ఏ విధంగా మూడు సార్లు ఎన్నిక అయినారో అదే విధంగా ఈ సభలోని ప్రతి యొక్క సభ్యుని యొక్క విశ్వాసాన్ని అన్ని రాజకీయ పార్టీల విశ్వాసాన్ని చూరగొని సభా సాంప్రదాయాలను కాపాడడంలో మీరు కృతకృత్యులు అవుతారని ఆశిస్తున్నాను. ఆకాంక్షిస్తున్నాను. ముఖ్యంగా సభ్యుల హక్కుల పరిరక్షణ కొరకు సభ్యుల యొక్క ఎమినిటీస్ గురించి గతములో శ్రీ రామచంద్రారెడ్డిగారు ఏ విధంగా కృషి చేశారో దానికి మీరు ఎక్కువగా కృషి చేసి సభ యొక్క ప్రీతికి పాత్రులవుతారని ఆశిస్తూ మరొకసారి హృదయపూర్వకంగా మిమ్ములను అభినందిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చిన్న మల్లయ్య:- అధ్యక్షా, తమరు మా సహచర సభ్యులుగా కరీంనగరు జిల్లా నివాసిగా, మా జిల్లావారుగా ఆ ఉన్నత స్థానాన్ని అలంకరించడం అన్ని పార్టీల వారు కూడ మిమ్ములను ప్రతిపాదించడం, మీరు ఎన్నిక కావడం చాల ముదావహం, చాల సంతోషకరమైన విషయం. అధ్యక్షా, ఇప్పుడు మీ మీద ఉన్నటువంటి బాధ్యత చాల గురుతరము అయినది అనే విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేయదలచుకున్నాను. అయితే ఏదో నాకు వ్యక్తిగతంగా మా పార్టీకి వ్యక్తిగతంగా ఇవ్వమని కాదు గాని అనేక ప్రశ్నలు అవినీతికి సంబంధించినవి ప్రజాస్వామ్య విలువలను పెంచడానికి అవసరమైనటువంటివి నీతి నియమాలను పెంచడానికి పనికి వచ్చే ప్రశ్నలను ఇస్తున్నప్పుడు అవి ఎవరు ఇచ్చారు, ఎందుకు ఇచ్చారు అని ఆలోచించి వాటిని చర్చించడానికి అవకాశం కలిగించి అధికార పక్షము అయినటువంటి ప్రభుత్వము చేత సరిఅయినటువంటి సమాధానాలను ఇప్పించే బాధ్యతను గురుతర బాధ్యతగా గుర్తించి వాటిని సమానం చేసేటటువంటి పద్ధతులలో

నడిపించాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను. ఈ సందర్భంలో మంత్రులకు, ఇతరులకు ఉన్నటువంటి వసతులే కాకుండా శాసన సభ్యులకు కూడ వసతులలో దోమల బాధ, ఈగల బాధగా ఉన్న ఎం.ఎల్.ఏ. క్వార్టర్సును వాసయోగ్యముగా ఉంచి వారి ఆరోగ్యాలను కాపాడడానికి ఇంకా వసతులను పెంచడానికి కూడ సరిఅయిన చర్యలు తీసుకోవలసిందిగా మమ్మల్ని అనారోగ్యానికి పాలుకాకుండా కాపాడవలసిందని కోరుతున్నాను. శాసన సభలో చాలా హుందాగా గౌరవంగా సభ ఔన్నత్యాన్ని పెంచి పోషించేటట్లు నియమ నిబంధనలకు భిన్నంగా కాకుండా నడపడానికి మీకు ప్రతిపక్షంలో ఉన్న నేను అన్ని విధాల సహకరిస్తానని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):– అధ్యక్షా, మరి ఈ రోజు ఏ స్థితిలో మన రాష్ట్ర రాజకీయాలు సాగుతున్నవో తమరు గుర్తించిన విషయం. ఇటువంటి క్లిష్ట సమయంలో మీరు రావడం మాకు ఎంతో హర్షదాయకం. అనుభవజ్ఞులు మీరు. రాజకీయంగా అందరికి సంబంధించిన వ్యక్తిగా మంచి మనిషిగా మీరు ఇటువంటి ఘనతను పొందారు. కాబట్టి మీవంటి వారు అధ్యక్ష స్థానంలో ఉండడం మాకు ఎంతో వాంఛనీయమే కాకుండా మా ఈ ప్రతిపక్షాల వారికి గాని ప్రజల సమస్యలకు స్పందించే టటువంటి మా అందరికి గాని సరిఅయినటువంటి న్యాయం జరుగుతుంది అనేటటువంటి నా ఆశను మీ పట్ల ఉన్న గౌరవంతో నేను వ్యక్తం చేస్తున్నాను. అనుభవజ్ఞులుగా సర్పంచిగా మీరు బాధ్యతలు నిర్వహించారు. సమితి ఉపాధ్యక్షులుగా మీరు బాధ్యతలు నిర్వహించారు. సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్‌గా మీరు బాధ్యతలు నిర్వహించారు. గౌరవనీయ శాసన సభ్యులుగా మీరు మీ బాధ్యతలను నిర్వహించారు. కాబట్టి ఇన్ని అనుభవాలు సంతరించు కున్నటువంటి మీరు ఈనాడు సభాపతిగా రావడం అన్నది మాకు ఎంతో ఆనందదాయకం అని మా తెలుగుదేశం పార్టీ తరఫున మీకు నా హృదయపూర్వకమైనటువంటి అభినందనలు. మరి ఇటువంటి సందర్భంలో నిష్పక్షపాతమైనటువంటి విధానంతో ఈనాడు అట్టడుగున ఉన్నటువంటి బడుగు, బలహీన, దళితవర్గాల వారికి, వెనుకబడిన తరగతుల వారికి ఈనాడు సమాజంలో జరుగుతున్న అకృత్యాలకు అన్యాయాలకు ప్రతిస్పందించేటటువంటి శాసనసభను పూర్తిగా సరిఅయినటువంటి న్యాయపరమైనటువంటి విచక్షణతో, ఉద్వేగంతో, స్ఫూర్తితో పూర్తిగా ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా మీరు నిర్వహించగలరని నా యొక్క హృదయపూర్వకమైన నమ్మకం తమ పట్ల గౌరవం వ్యక్తం చేస్తూ ఈ మానసికమైనటు వంటి భారాన్ని రాజకీయానికి అతీతమైనటువంటి స్థానాన్ని మానవత్వ విధానంతో కూడినటు వంటి సర్వోత్కృష్టమైనటువంటి సేవా భావాన్ని మీకు కలిగించాలని భగవంతుడిని నేను కోరుకుంటూ మరొకసారి మీరు ఈ సభాధ్యక్షులుగా ఎంతో ఘనత, గౌరవం, ప్రత్యేకత సంతరించుకోవాలని నేను హృదయపూర్వకంగా అపేక్షిస్తూ నా శుభాకాంక్షలు తమకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– మీరందరు అభిమానంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నదానికి నా కృతజ్ఞతలు. ఇంకా చాల మంది పెద్దలు రజబ్ అలి గారు ఇతర పెద్దలు చాలా మంది మిగిలిపోయారు. ఇంక సమయం లేదు. కాబట్టి ఇంకా మీ అందరికి సమయం కేటాయించనందుకు క్షమించమని కోరుతూ ఉన్నాను. ముఖ్యమంత్రిగారు ఎప్పుడైతే

నా పేరు ప్రతిపాదించి నన్ను నామినేషను వేయాలి అని అన్నారో అప్పుడే మెయిన్ అపొజిషన్ లీడర్సు, ఫ్లోరు లీడర్సు, అపొజిషన్ మెంబర్లు మాతోటి కాంగ్రెస్ శాసన సభ్యులు అందరు సహకరించి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోడానికి నా పైన చూపిన ఆప్యాయతకు అందరికి నేను నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను. నేను మీలో ఒకడిని. నిమిత్త మాత్రుడిని అని చెప్పడంలో నేను వెనుకంజవేయడం లేదు. ముఖ్యమంత్రిగారు నన్ను నామినేషన్ వేయమన్నప్పుడు శ్రీపాదరావుకి ఇస్తే అపొజిషన్ లీడర్సు అందరికి ఆమోద యోగ్యముగా ఉంటుంది అన్న వాచ ఏదైతే వచ్చిందో అది నాకు కొంత బలము చేకూర్చినట్లు అయింది అపొజిషన్ లీడరుగా ఉన్న ఎన్.టి రామారావుగారి ఆశీర్వచనం కావాలని నేను, రామచంద్రారెడ్డిగారు వారి దగ్గరకు వెడితే ఎంతో గౌరవప్రదంగా ఆహ్వానించి లోపలికి తీసుకువెళ్లి నన్ను నామినేషన్ చేయమని ప్రతిపాదించారు. సామాన్యంగా అపొజిషన్ వారు సపోర్టు చేయుట జరుగుతుంది గాని ప్రతిపాదించడం జరగదేమో అన్న అపోహను తొలగించిన అపొజిషన్ లీడర్లు అందరికి శాసన సభ్యులందరికి నేను నా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను. 'ఏదీ ఏమైనా ఎవరైనా ఒకరు సభాపతిగా మంత్రులుగా ఎం.ఎల్.ఏలుగా ఉన్నవారిలో నుంచి ఎవరో ఒకరు కావలసిందే. నేను ఇంత పెద్దవాడినా నాకు అంత కారక్టరు ఉందా అని ఆశ్చర్యపోతూ నా మీద చూపిన ఈ ప్యాయతకు ఆనందభాష్పాలు రాలుస్తున్నాను అని చెప్పితే అతిశయోక్తి కాదని మనవి చేస్తున్నాను. నాకు ఒకటే యాదికి ఉంటుంది – 'ఢిల్లీకి రాజు అయినా తల్లికి కొడుకునే అని'. నేను సభాపతి అయినా ఒక సేవకుడనే. ఈవేళ ఈ స్థానంలో ఉండవచ్చు. రేపు ఎక్కడో ఉండవచ్చు; దేశాన్ని కాపాడుతాము అని మనం అనుకున్ననాడు, ఈ సాంప్రదాయాలు అన్ని మనకు సౌలభ్యముగా నిర్మాణం చేసుకున్ననాడు, ఈ దేశం బాగుపడుతుందేమో అనుకునే వారిలో మీ తీరుగానే నేను ఒకడిని అనుకుంటున్నాను. మీరు చూపిన అప్యాయతకు నా కృతజ్ఞులు, అని చెపుతున్నాను. మరి డెమొక్రటిక్ నార్మ్సు మీద 12.00
కూడా చెప్పవలసి ఉంది. ఈ సభలో మీరు అంతా చూసే ఉంటారు. ఒక విధంగా పోడియమ్‌ను ముందుకు రావడం, ఆ కాలములో గాని, ఈ కాలములో గాని, ఏ పార్టీ గాని మైకులను- ఇప్పుడే అనడం లేదు, ఆనాటి నుంచి ఈనాటి వరకు జరుగుతున్నాయి. మీరు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు, చాలా సమయం తీసుకుందాము అనుకున్నాను గాని సమయం లేదు, పెద్దలందరికి ప్రత్యేకంగా నన్ను నామినేట్ చేసిన గౌరవనీయ పెద్దలు ముఖ్యమంత్రిగారికి, ప్రత్యేకంగా హైకమాండ్ నుంచి వచ్చిందని, చెప్పిన హైకమాండ్ నేతలకు, ఈ ప్రక్క నుంచి ఎన్ టి రామారావుగారికి, నాగేశ్వరరావుగారికి, వెంకటేశ్వరరావుగారికి, విద్యాసాగర రావుగారికి, నర్సిరెడ్డిగారికి, అమానుల్లాఖాన్‌గారికి, జగపతిరావుగారికి, జె.కె.రెడ్డిగారికి, ఓమ్‌కార్‌గారికి, అందరికి, మరి ప్రతిపాదించి సంతకం పెట్టినప్పుడు మీరు అప్యాయత చూపించినట్లు కాకుండా నన్ను ఈ సేవకునిగా, సభాపతిని చెసినందుకు నా ప్రత్యేక కృతజ్ఞతలు చెపుతూ నేను ఈ పదవిలో ఉన్నంత కాలములో మీరు ఏ గౌరవం చూపించారో ఆ గౌరవానికి బద్ధుడినయి ఉంటానని మరొకసారి మీ అందరికి మనవి చేస్తున్నాను సభ ఇంతకు పూర్వం ఏ విధంగా ఉన్నది అని నేను అనకుండా అటువంటి పదజాలముతో కాకుండా ఇంక ఏవిధమైనటువంటి అభ్యంతరాలు రాకూడదని నేను అందరితో మనవి చేస్తున్నాను. శాసనసభ గౌరవాన్ని అవతల చూస్తున్నారు మనము ఏమి అనుకుంటున్నాము, అట్టడుగున ఉన్న బలహీనవర్గాలకు ఏమి సేవ చేస్తున్నాము, లేక అసెంబ్లీకి వచ్చి

పోడియం దగ్గరో, అక్కడో ఇక్కడో పోట్లాడుతున్నామని, ప్రజలు చాలా మటుకు అనుకుంటున్నారు గ్రామ పంచాయితీ మీటింగే బాగా జరుగుతోంది అని, ఆ భావనను తొలగించాలని మీ అందరితో మనవి చేస్తూ మీరు చూపిస్తున్న ఆప్యాయతకు ఎప్పుడూ బద్ధునిగా ఉంటానని, సేవకునిగా ఉంటానని మనవి చేస్తూ మీరు చూపించిన గౌరవానికి మరొకసారి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

ముఖ్యమంత్రిగారు ఇచ్చే స్టేట్‌మెంట్‌కు డెప్యూటీ స్పీకర్‌గారు ఇంతకుముందే పర్మిషన్ ఇచ్చారు గాని దానిని ఎల్లుండి వరకు వాయిదా వేయడం జరిగింది. మరి ఇప్పుడు ఆర్థికశాఖా మంత్రిగారిని బడ్జెట్ ప్రవేశ పెట్టవలసిందిగా కోరుతున్నాను.

## 1991-92 సంవత్సరమునకు బడ్జెటు

**అధ్యక్షా మహాశయా,**

1991-92 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌ను సభవారికి సమర్పిస్తున్నాను.

1991 సెప్టెంబరు వరకు ఆరు మాసాల ఖర్చుకు ఆమోదాన్ని కోరుతూ, ఈ ఏడాది మార్చిలో 'ఓట్-ఆన్-ఎకౌంట్' బడ్జెటును గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు సభకు సమర్పించిన విషయం గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. దేశం ప్రస్తుతం ఆర్థిక రంగంలో సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న విషయంకూడా గౌరవనీయులైన సభ్యులకు తెలుసు. దేశం ఈ కష్టకాలం నుంచి బయటపడాలంటే అత్యంత స్థాయిలో పొదుపు పాటించ వలసి వుందన్న విషయం వేరే చెప్పనవసరంలేదు. మనకున్న పరిమితమైన వనరులను తప్పనిసరిగా పొదుపుగా వినియోగించుకోవలసివుంటుంది. అయితే ఈ మిత వ్యయమన్నది ఆర్థికాభివృద్ధి వేగానికి అవరోధంకారాదు. అందువల్ల రాష్ట్రంలో అభివృద్ధి కార్య క్రమాలకవసరమైన నిధుల కేటాయింపులతో రాజీపడకుండానే పొదుపు పాటించడం, బీద ప్రజల సంక్షేమానికి తగుదోహదం చేయ్యడం అన్న రెండు ఆశయాలతో ఈ బడ్జెట్‌ను రూపొందించే ప్రయత్నంచేశాం. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు 'ఓట్-ఆన్-ఎకౌంట్' బడ్జెట్‌ను సమర్పించిన సందర్భంలో వివిధ రంగాలలో చేపట్టదలచిన పథకాల వివరాలను గౌరవ సభకు తెలియజేశారు. కొన్ని ప్రధాన విజయాలనూ ప్రతిపాదనలనూ మాత్రమే నా యీ ప్రసంగంలో ప్రస్తావిస్తాను.

### ఆర్థిక ధోరణుల సమీక్ష

1990-91 సంవత్సరంలో వాతావరణ పరిస్థితులు మొత్తంమీద అనుకూలంగానే వున్నాయని చెప్పాలి అయితే 1990 ఆగష్టు రెండో పక్షంలో వాయుగుండం కారణంగా అధిక వర్షాలు కురియటం వల్ల కొంతనష్టం జరిగింది. 1991-92లో నైరుతి రుతు పవనాలు సకాలంలో ప్రారంభమై సజావుగా సాగుతున్నాయి.

1989-90 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి కోటి 27 లక్షల 71 వేల టన్నులు కాగా తాత్కాలిక అంచనాలను బట్టి 1990-91లో కోటి 20 లక్షల 34 వేల టన్నుల ఆహార ధాన్యాలు

ఉత్పత్తి అయినట్లు తెలుస్తోంది. టంగ్రో వైరస్ వల్లా, డ్రయినేజి పనుల కోసం కృష్ణా, గోదావరి డెల్టాల్లో పరిమిత కాలం కాలువలు మూసివెయ్యటం వల్ల రబీకాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గుదల కారణంగా ఈ తగ్గుదల ఏర్పడింది. అయితే – 1988–89 సంవత్సరపు 23 లక్షల 10 వేల టన్నుల రికార్డు ఉత్పత్తిని అధిగమిస్తూ 1990–91లో 26 లక్షల 81 వేల టన్నుల నూనెగింజలు ఉత్పత్తి అయినాయి.

ప్రస్తుత ధరల (అందిన అంచనాల) ప్రకారం 1989–90 సంవత్సరపు రాష్ట్ర నికర ఉత్పాదన 21 వేల 96 కోట్ల రూపాయలుంటుందని అంచనా వెయ్యగా, స్థిరీకరించిన (1980–81) ధరల ప్రకారం అది 10 వేల 861 కోట్ల రూపాయలు. రంగాలవారీగా నికర ఉత్పాదన చూసినట్లయితే ప్రాథమిక రంగపు ఆధిక్యత కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్రంలో తలసరి ఆదాయం 1988–89 లో 3 వేల 340 రూపాయలు కాగా, 1989–90 లో 3 వేల 364 రూపాయలకు పెరిగింది. అలాగే స్థిరీకరించిన ధరల ప్రకారం రాష్ట్రంలో 1988–89లో తలసరి ఆదాయం ఒకవేయి 724 రూపాయల కాగా 1989–90 లో ఒకవేయి 732 రూపాయలకు పెరిగింది.

1990–91లో పారిశ్రామిక ఉత్పత్తి సూచిక అంతకు ముందు సంవత్సరంకంటే 8·7 శాతం పెరుగుదలను చూపింది. విద్యుత్సరఫరా, కార్మిక పరిస్థితి మెరుగుపడడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణం.

రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల టోకుధరల సూచిక సంఖ్య 1990 మార్చిలో 404·1 కాగా, 1991 మార్చిలో 481·6 కి – అంటే 19·2 శాతం పెరిగింది. అఖిల భారత స్థాయిలో ఈ సూచిక ఇదే కాలంలో 418·5 నుంచి 505·6 కి అంటే 20·8 శాతం పెరిగింది.

రాష్ట్రంలో పారిశ్రామిక కార్మికులకు చెందిన వాడకందార్ల ధరల సూచి 1990 మార్చిలో 851 వద్ద వుండగా 1991 మార్చిలో 959కి, అంటే 12·7 శాతం పెరిగింది. కాగా, అఖిలభారత స్థాయిలో ఈ సూచి ఇదేకాలంలో 873 నుంచి 991కి, అంటే 13·5 శాతం పెరిగింది. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు చెందిన వాడకందార్ల ధరల సూచి 1990 మార్చి నాటి 601 నుండి 1991 మార్చిలో 675కి అంటే 12·3 శాతం పెరిగింది. కాగా, అఖిలభారతస్థాయిలో ఈ సూచి 1990 మార్చిలో 736 వద్దనుండగా, 1991 మార్చిలో 858కి – అంటే 16·6 శాతం పెరిగింది.

## ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక

ఏడవ పంచవర్ష ప్రణాళిక 1990 మార్చి 31వ తేదీతో ముగిసింది. 1990–95 సంవత్సరాల మధ్య అమలు జరగవలసివున్న ఎనిమిదో పంచవర్ష ప్రణాళికను

ప్రణాళికా సంఘం ఇంకా ఖరారు చెయ్యలేదు. 1990–91, 1991–92 సంవత్సరాల ప్రణాళికలను వార్షిక ప్రణాళికలుగా పరిగణించి, 1992–93 సంవత్సరం నెండి ఎనిమిదో పంచవర్ష ప్రణాళికను అమలుపర్చాలని భారత ప్రభుత్వం ఇప్పుడు నిర్ణయించింది. ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక పట్ల జాతీయదృక్పధం, ఈ ప్రణాళిక రూపొందించడానికి కావలసిన మార్గదర్శక సూత్రాలు ఇంకా ఖరారుకాలేదు.

## వార్షిక ప్రణాళిక

1990–91 సంవత్సరానికి ప్రణాళికా సంఘం ఆమోదించిన పెట్టుబడి ఒక వెయ్యి 323 కోట్ల రూపాయలు కాగా, ఈ పెట్టుబడిని ఒక వెయ్యి 450 కోట్ల రూపాయలకు సవరించిన విషయం గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. ఇదే విధంగా 1991–92 సంవత్సరానికి ప్రణాళికా సంఘం ఒక వెయ్యి 410 కోట్ల రూపాయల పెట్టుబడిని ఆమోదించగా, 'ఓట్–ఆన్–ఎకౌంట్' బడ్జెట్‌లో ఒక వెయ్యి 716 కోట్ల 49 లక్షల రూపాయల పెట్టుబడిని మేము ప్రతిపాదించడం జరిగింది. అయితే కొన్ని అదనపు బాధ్యతల కారణంగా, ఈ బడ్జెట్‌లో పెట్టుబడిని కొద్దిగా, అంటే ఒక వెయ్యి 724 కోట్ల 9 లక్షల రూపాయలకు పెంచుతున్నాము.

కొత్తగా చేపట్టే ప్రణాళికా కార్యక్రమాలకు ఆర్థిక పెట్టుబడులప్పైగల పరిమితుల గురించి నేనింతకుముందే ప్రస్తావించాను. రాష్ట్ర ప్రణాళికకు కేంద్ర సహాయమన్నది ఒక నిర్థిష్ట సూత్రాన్ని అనుసరించి జరుగుతుందనీ, రాష్ట్ర ప్రణాళికా పరిమాణాన్ని బట్టి ఈ సహాయం లభించదనీ గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. అయితే – రాష్ట్ర ప్రణాళికా పెట్టుబడిలో భాగంగా, విదేశీ సహాయంతో అమలు జరుగుతున్న పథకాలకు మాత్రం, నిర్దిష్ట సూత్రంతో సంబంధంలేకుండా కేంద్ర ప్రభుత్వం అదనపు సహాయం అందజేస్తుంది. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది సంవత్సరాలలో అనేక పథకాలను రూపొందించి, విదేశీ సహాయాన్ని కోరింది. మా ప్రయత్నాలు ఫలించి, అనేక పథకాలకు విదేశీ సంస్థల ఆమోదాన్ని పొందగలిగామని సభవారికి తెలియ జెయ్యడానికి సంతోషిస్తున్నాను. వివిధ రంగాలకు ప్రణాళికా పెట్టుబడుల గురించి వివరించే సమయంలో పలుమార్లు విదేశీ సహాయానికి సంబంధించిన ప్రస్తావన వస్తుంది.

## విద్యుచ్ఛక్తి

సుస్థిరమైన, విశ్వసనీయమైన విద్యుత్సరఫరాపై రాష్ట్రాభివృద్ధి ఆధారపడివుంది గనుక విద్యుచ్ఛక్తి రంగానికి ఎప్పటిలా ప్రాధాన్యం లభిస్తూనే వుంది. 1990–91 సంవత్సరంలో, 3 వందల మెగావాట్ల ఉత్పాదక శక్తిని అదనంగా చేర్చడంతో, రాష్ట్రంలో మొత్తం ఉత్పాదకశక్తి 4 వేల 893 మెగావాట్లకు చేరుకుంది. ఇందులో 4 వేల 131 మెగావాట్ల ఉత్పాదకశక్తి రాష్ట్రరంగానిది కాగా, మిగతా 7 వందల 62 మెగావాట్ల ఉత్పాదకశక్తి కేంద్ర రంగానిది. ఈ విధంగా సంవత్సరపు లక్ష్యాన్ని సాధించడం జరిగింది. మన విద్యుదుత్పాదక కేంద్రాలు ప్రశంసనీయంగా పనిచేస్తున్నాయి. విజయవాడ థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం వరుసగా ఏడవ సంవత్సరం కూడా 'ప్రతిభావంతమైన ఉత్పాదన

అవార్డు' గెల్చుకుంది. దక్షిణ ప్రాంతంలో మొట్టమొదటిదైన 33 మెగావాట్ల సామర్థ్యంగల గ్యాస్ టర్బయిన విభాగాన్ని విజ్జేశ్వరంలో సంయుక్తరంగంలో ప్రారంభించడం జరిగింది. మహారాష్ట్ర, పశ్చిమ ప్రాంతాల నుండి లభ్యమైనప్పుడు విద్యుత్తు తీసుకోవడానికి వీలుగా, పశ్చిమ - దక్షిణ ప్రాంతాలను కలిపే 400 K.V. చంద్రపూరు - రామగుండం విద్యుత్మార్గ నిర్మాణం మరో గణనీయమైన విజయం. విజయవాడ థర్మల్ విద్యుత్కేంద్రం - మూడవ దశ, విశాఖపట్నం థర్మల్ విద్యుత్కేంద్రం, రాజమండ్రి సమీపంలో జేగురుపాడువద్ద గ్యాస్ ఆధారంగా పనిచేసే విద్యుత్కేంద్రాల నిర్మాణానికి భారత ప్రభుత్వం, కేంద్ర విద్యుచ్ఛక్తి సంస్థల ఆమోదం లభించింది. గ్యాస్ ఆధారంగా పనిచేసే విద్యుత్కేంద్రానికి రోజుకు 15 లక్షల ఘనపు మీటర్ల గ్యాస్ కేటాయింపుకూడా లభించింది.

1991-92లో, వివిధ విద్యుదుత్పాదక కేంద్రాలలో మరికొన్ని విభాగాలను ప్రారంభించడంతో, రాష్ట్రంలో మొత్తం ఉత్పాదకశక్తిని 5 వేల 54 మెగావాట్లకు పెంచాలని సంకల్పించాం. ఇందులో 4 వేల 247 మెగావాట్లు రాష్ట్ర రంగంనుండి, 807 మెగావాట్లు కేంద్ర రంగంనుండి లభిస్తుంది. నెల్లూరు జిల్లా కృష్ణపట్నం రేవు ఆధారంగా ఒక థర్మల్ విద్యుత్కేంద్ర స్థాపనకు అనువుగా వుంటుందన్న విషయాన్ని, కేంద్ర విద్యుచ్ఛక్తి సంస్థ ధృవపర్చింది; ఇందుకు సంబంధించి మరికొన్ని పరిశీలనలు జరుగుతున్నాయి. ఆసియా అభివృద్ధి బ్యాంకు సహాయంతో నెలకొల్పుతున్న రాయలసీమ థర్మల్ విద్యుత్కేంద్రానికి సంబంధించిన సివిల్ పనులు జరుగుతున్నాయి. ఈ కేంద్రాలలోని రెండు విభాగాలు 1993-94లో ఉత్పాదన ప్రారంభించవలసివుంది. ఇదే విధంగా, శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్కేంద్ర నిర్మాణ పనులు కూడా చురుగ్గా సాగుతున్నాయి.

## సేద్యపునీరు

సేద్యపునీటి రంగానికి తగినన్ని పెట్టుబడులు సమకూర్చి, సేద్యపునీటి సౌకర్యాలు మెరుగుపర్చడమన్నది సత్వర ఆర్థికాభివృద్ధికి అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దృష్టితో. ఈ రంగానికి 3 వందల 46 కోట్ల 54 లక్షల రూపాయలు కేటాయించాను. ఈ నిధుల్లో చాలమటుకు - మన రాష్ట్రంలోని ఎంతో వెనుకబడిన ప్రాంతాలకు అనావృష్టి పీడిత ప్రాంతాలకూ ఉపయోగపడగల శ్రీశైలం కుడికాలువ, శ్రీశైలం ఎడమకాలువ, తెలుగుగంగ ప్రాజెక్టు, జూరాల, గాలేరు - నగరి, శ్రీరామసాగర్ ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువ కాలువలకూ, పనులు జరుగుతున్న ఇతర భారీ సేద్యపునీటి ప్రాజెక్టులకూ వినియోగించడం జరుగుతుంది. మధ్యతరహా సేద్యపు నీటి రంగానికి కేటాయించిన నిధులు - ఆంధ్ర రిజర్వాయర్, ఎగువ కౌలాస్ నాలా ప్రాజెక్టు, బుగ్గవంక, చెలమెలవాగు, మద్దిలేరు, పుట్టకనుమ వంటి ప్రాజెక్టులకు వినియోగించడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు గనుక త్వరగా పూర్తయితే సేద్యపునీటి సౌకర్యాల విషయంలో వివిధ ప్రాంతాల మధ్యగల అసమానతలు తొలగిపోతాయి. సత్వర ఫలితాలు లభించే విధంగా చిన్నతరహా సేద్యపునీటి రంగానికి కేటాయింపులు జరిగాయి. ఈ రంగంలోనూ, మధ్యతరహా సేద్యపు నీటి రంగంలోనూ కూడా ~~పనులు~~ త్వరగా పూర్తిచెయ్యడానికి, గిరిజన ఉప ప్రణాళిక, షెడ్యూల్డు కులాల ప్రత్యేక అంశ ప్రణాళికల క్రింద పనులు చేపట్టడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతోంది.

మనరాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకూ అనావృష్టి పీడిత ప్రాంతాలకూ సేద్య సౌకర్యాలు కల్పించడంపట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ చూపుతోంది. ఇందుకనుగుణంగా, సేద్యపునీటి పథకాలగురించి పరిశీలన జరపడానికవసరమైన నిధులు కేటాయించవలసివుంది. అందువల్ల రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల్లో కొత్తగా చేపట్టదలచిన హాంద్రీ - నీవా - సుజల స్రవంతి, తుంగభద్ర ప్రాజెక్టు సమాంతర ఎగువకాలువ, చిత్రావతి బాలెన్సింగ్ రిజర్వాయిర్‌కి అవసరమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు; నెట్టంపాడు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకూ, అలాగే ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టుకూ సంబంధించి వివరణాత్మకమైన పరిశీలనలు జరపడానిగ్గాను ప్రభుత్వం సేద్యపునీటి శాఖలో అదనంగా నాలుగు సర్కిల్స్‌నూ, 19 డివిజన్లనూ మంజూరు చేసింది.

ప్రస్తుత సంవత్సరంలో వివిధ పథకాల కింద మొత్తం 55 వేల 390 హెక్టార్లకు సేద్యపునీటి సౌకర్యం కల్పించడం జరుగుతుంది. విశాఖపట్నం ఉక్కు కర్మాగారం అధికారుల కిచ్చిన హామీలకు అనుగుణంగా, ఆ కర్మాగారానికి నీరు సరఫరా చేసే ఏలేరు ఎడమ ప్రధాన కాలువ తవ్వకం పూర్తిచెయ్యడం జరిగిందని ఈ సందర్భంగా సభవారికి మనవిచేస్తున్నాను. గన్నవరం అక్విడక్టుకు తక్షణం అవసరమైన మరమ్మతులకోసం ప్రభుత్వం 2 కోట్ల 15 లక్షల రూపాయలు మంజూరు చేసింది; కేంద్ర డెల్టాకు నీరు లభింపజెయ్యడానికి, ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలు మామూలుగా సాగడానికి గాను ఈ ఆర్థిక సంవత్సరంలో 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

1990 మే నెలలో వచ్చిన తుఫానువల్ల దెబ్బతిన్న జిల్లాల్లో చేపట్టిన సాగునీటి, మురుగునీటి కాలువల పనుల గురించి గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. 1990-91లో గణనీయమైన సంఖ్యలో ఈ పనులు చేపట్టడం జరిగింది. ప్రస్తుత సంవత్సరంలో ఈ పనుల అమల్లో మరింత ప్రగతిని సాధించగలమని ఆశిస్తున్నాం.

## వ్యవసాయం

రాష్ట్ర, రాష్ట్రప్రజల ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం, తత్సంబంధ కార్యకలాపాలూ ప్రధాన పాత్ర వహిస్తునే వున్నాయి. 1990 మేలో తీవ్రమైన తుఫాను వచ్చినప్పటికీ, కొన్ని కోస్తా జిల్లాల్లో టంగ్రోవైరస్ తెగులు వ్యాపించినప్పటికీ, 1990-91లో మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి అంతకు ముందు సంవత్సరపు ఉత్పత్తి కంటే కొద్దిగా మాత్రమే తగ్గింది. అయితే ఈ కొద్దిపాటి తరుగుదల బదులు, పప్పుధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ఇక నూనెగింజల ఉత్పత్తి మున్నెన్నడూలేని స్థాయిలో జరిగింది. ప్రత్తి, మెస్తా ఉత్పత్తి కూడా తగినంతగా పెరిగింది.

ఈ ఏడాది సకాలంలో వర్షాలు ప్రారంభమైనందువల్ల, వర్షపాతం దాదాపు మామూలుగానే వుండగలదన్న సూచనవల్ల, ఈ ఖరీఫ్ కాలంలో ఆహారధాన్యాలూ నూనెగింజలూ మామూలు స్థాయికి మించి ఉత్పత్తి కాగలవని ఆశిస్తున్నాం.

ప్రస్తుత సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు సహాయంతో మెట్టసాగులో వాటర్ షెడ్ పథకాలకు ప్రాధాన్యం లభిస్తోంది. ఇదే విధంగా ప్రపంచ బ్యాంకు సహాయంతో అమలు జరుగుతున్న తుఫాను అత్యవసర పునర్నిర్మాణం పథకం క్రింద అవసరమైన రుణాలు సమకూర్చడం ద్వారా ఇసుక మేట వేసిన భూములను బాగుచెయ్యడానికి పెద్ద ఎత్తున కృషి జరిగింది. తోటల పెంపకంపట్ల ఇప్పటివరకూ తగు శ్రద్ధతీసుకోవడం జరగలేదు. రాష్ట్రంలో తోటల పెంపకానికిగల అపారమైన అవకాశాలు గుర్తించి, ప్రణాళికలో ఈ రంగానికి కేటాయింపులను క్రిందటి సంవత్సరం కంటె నాలుగురెట్లు పెంచాలని ప్రభుత్వం సంకల్పించింది. తుఫాను పునర్నిర్మాణం పతకం క్రిందా, ప్రణాళికా నిధులతోనూ, ఇప్పుడున్న నర్సరీలను అభివృద్ధి పర్చడమేకాకుండా, కొత్త నర్సరీలను నెలకొల్పడం జరుగుతోంది. తోటల పెంపకానికి అవకాశమున్న అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా రాయల సీమలో నీటి కొరతవున్న దృష్ట్యా 'డ్రిప్ ఇరిగేషన్' పద్ధతిని బాగా ప్రోత్సాహించడం జరుగుతంది.

రాష్ట్రంలో పామ్ఆయిల్ చెట్ల పెంపకానికిగాను ఒక బృహత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. పామ్ ఆయల్ తయారీకి సంబంధించిన మొట్టమొదటి కర్మాగారం పశ్చిమ గోదావరి జిల్లాలో ఇప్పటికే నిర్మాణంలో వుంది. ఈ చెట్ల మొక్కలు సరఫరా చెయ్యడానికిగాను ఇప్పటికే ఒక నర్సరీ నెలకొల్పడం జరిగింది; మరో మూడు నర్సరీలు ఏర్పాటవుతాయి. సాలీనా 14 లక్షల మొలకలు ఉత్పత్తి చెయ్యగలిగిన ఒక పెద్ద విత్తన ఉత్పత్తి క్షేత్రాన్ని ఇప్పటికే మంజూరు చెయ్యడం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాలో రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల సంస్థ, సంయుక్తరంగంలో 8 కోట్ల రూపాయల ఖర్చుతో పామ్ ఆయిల్ తయారీకి సంబంధించిన సమగ్ర కర్మాగారాన్ని నెలకొల్పుతోంది. ఆంధ్ర ప్రదేశ్ సహకార నూనెగింజల ఉత్పత్తిదారుల సమాఖ్య, ఇతర సంస్థలూ చేస్తున్న కృషి ఫలితంగా అధిక పరిమాణంలో నూనెగింజలను ఉత్పత్తి చెయ్యడంలో రాష్ట్రం ముందంజ వెయ్యగలదని ఆశిస్తున్నాం.

భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణ మాఫీ పథకం క్రింద – రైతులు సహకార సంస్థల నుంచి తీసుకున్న రుణాలు మాఫీ చెయ్యడానికయ్యే వ్యయంలో 50 శాతం రాష్ట్రం భరించవలసి వచ్చిన విషయం గౌరవనీయులయిన సభ్యులకు గుర్తుండే వుంటుంది. ఏ రాష్ట్రమూ కూడా ఒకే సంవత్సరంలో ఇంత ఖర్చు భరించే స్థితిలో లేదుగనుక, మూడు దఫాలుగా తిరిగి చెల్లించే షరతుపై 'నాబార్డ్' (NABARD) ఈ మొత్తాన్ని) రాష్ట్ర ప్రభుత్వానికి అప్పుగా ఇచ్చింది. ఇందుకు సంబంధించిన చెల్లింపుకుగాను ప్రస్తుత బడ్జెట్‌లో 55 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

('Shame' 'shame' from T.D.P. benches)

సుదీర్ఘమైన సముద్రతీరం, ఉప్పునీటికయ్యలు, ఎన్నో చెరువులు, సరస్సులూ కలిగి వున్న కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో మత్స్య పరిశ్రామాభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయి. ఈ వనర్లను వినియోగించుకునే కృషిలో భాగంగా – ఉప్పునీటి కయ్యల్లో

రొయ్యల ఉత్పత్తి, ఇతర జలాశయాల్లో చేపల పెంపకాలకు సంబంధించి సుమారు 76 కోట్ల రూపాయలు ఖర్చు కాగల పథకాన్ని రూపొందించడం జరిగింది. ఈ పథకానికి ప్రపంచ బ్యాంకు సహాయం పొందే నిమిత్తం తుదిదశలో చర్చలు జరుగుతున్నాయి.

(Some Hon'ble Members from T.D.P. were shouting like 'What about manures'.)

## కమ్యూనికేషన్లు

గడిచిన ప్రణాళికలో ప్రభుత్వ ఆస్తులపై, ముఖ్యంగా రోడ్లపై తగినంతగా పెట్టుబడులు పెట్టడం జరిగింది. అయితే - ప్రణాళికా నిధులతో సమకూర్చుకున్న ఈ ఆస్తుల నిర్వహణ విషయంలో చాలా వెనుకబడివున్నాం. ఇప్పుడీధోరణి మారుతోంది; ప్రస్తుత బడ్జెట్‌లో - ఇప్పుడున్న రోడ్లను మెరుగుపర్చటంపట్ల ప్రత్యేక శ్రద్ధవహించడం జరిగింది. హైదరాబాదు, సికింద్రాబాద్ జంటనగరాల్లోనూ, రాష్ట్రంలోని ఇతర నగరపాలక సంస్థల్లోనూ రోడ్ల మెరుగుపర్చడంతోపాటు, గ్రామీణ రోడ్ల మెరుగుపర్చడానికి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిన విషయం గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. రోడ్లు బాగుండక పోవటంవల్ల ఆర్.టి.సి. బస్సులు ఉపసంహరించిన రూట్లలో మళ్లీ బస్సులు నడపడానికి కొత్తరూట్లలో బస్సు సర్వీసులు ప్రారంభించడానికి వీలుగా, గ్రామీణ రోడ్ల మెరుగుపర్చడానికిగాను మామూలు కేటాయింపు 86 కోట్ల 21 లక్షల రూపాయలకు అదనంగా, 1991-92 సంవత్సరానికి నూరుకోట్ల రూపాయలు కేటాయించడమైనది. ఈ పనుల్లో చాలామటుకు పంచాయతీరాజ్ శాఖ అమలు పరుస్తోంది; రోడ్లు, భవనాల శాఖ పరిధిలోకి వచ్చే రోడ్ల విషయంలో ఆ శాఖ శ్రద్ధతీసుకుంటోంది.

రోడ్ల రంగానికి చెందిన ప్రతిపాదనల గురించి చెప్పేటప్పుడు హైదరాబాద్ - కరీంనగర్ - రామగుండం రోడ్డు పనులను ప్రారంభించిన విషయం తప్పనిసరిగా ప్రస్తావించవలసివుంది. రాష్ట్రంలో ఎంతో వెనుకబడివున్న ప్రాంతంద్వారా వెళ్తూ, హైదరాబాద్‌ను గోదావరిఖని పారిశ్రామిక సముదాయానికి కలిపే ఈ రోడ్డు నిర్మాణానికి 131 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా. మన ప్రియతమ నాయకుడు శ్రీ రాజీవ్‌గాంధీ స్మృతికి అంకితంచేసిన ఈ పథకంవల్ల ఆ ప్రాంతపు అభివృద్ధి ఆశయాలు నెరవేరగలవు. రాజీవ్ గాంధీ రహదారి నిర్మాణ పనులను ప్రధానమంత్రి 1991, జూలై 7వ తేదీన ప్రారంభించారు.

కాకినాడ - రాజానగరం రోడ్డును సుమారు 33 కోట్ల 83 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించడానికిగాను ప్రభుత్వం ఆసియా అభివృద్ధి బ్యాంకుతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. కాకినాడలోని రేవునూ, ఈ రోడ్డునూ అభివృద్ధి పర్చడంవల్ల ఆ ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధికి దోహదం కలుగుతుంది. కాకినాడరేవును 131 కోట్ల రూపాయల ఖర్చుతో అభివృద్ధిపర్చడానికి సంబంధించిన పథకాన్ని రూపొందించడం పూర్తయింది. ఈ పథకాన్ని అమలు పర్చడానికి టెండర్లు పిలవడానికి అనుసరించవలసిన విధానాలు రూపొందించే పనికూడా దాదాపు పూర్తయింది.

## పరిశ్రమలు

పరిశ్రమలరంగంలో – పారిశ్రామిక పెట్టుబడులు పెంపొందించడానికి అనువైన పరిస్థితులు కల్పించడానికి ప్రభుత్వం కృషిచేస్తుంది. భారత ప్రభుత్వం ప్రకటించిన నూతన పారిశ్రామిక విధానంపట్ల నేనే సందర్భంగా హర్షం ప్రకటిస్తున్నాను. ఈ విధానానికి అనుగుణంగా – పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించడానికీ, ఈ అభివృద్ధిని శీఘ్రతరం చెయ్యడానికీగాను రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. విద్యుచ్ఛక్తి రంగాన్ని బాగా అభివృద్ధిపర్చాలని ప్రభుత్వం నిశ్చయించింది. పారిశ్రామిక మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు అధికం చెయ్యడం జరిగింది. రాష్ట్రంలో ఇప్పటికే పరిశ్రమలకనేక ప్రోత్సాహకాలు లభిస్తున్నాయి. దేశంలోకెల్లా అత్యంత ఆకర్షణీయమైన పారిశ్రామిక సదుపాయాలు లభింపజేసే రాష్ట్రాలలో మనరాష్ట్రం ఒకటి. పారిశ్రామికులను, ముఖ్యంగా విదేశాల్లో నివసించే భారతీయులను ఆకర్షించడానికి కొత్త పథకాలు రూపొందించడం జరుగుతోంది. చక్కెర కర్మాగారాల స్థాపన విషయంలో ప్రయివేటు రంగానికి గట్టి మద్దతు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇంతే కాకుండా, పరిశ్రమలు స్థాపించే ప్రాంతానికీ, కాలుష్య నివారణకూ సంబంధించిన అనుమతులు త్వరగా లభింపజేయ్యడానికి కూడా ప్రభుత్వం అవసరమైన చర్యలన్నీ తీసుకుంటుంది.

ఎగుమతి ప్రాధాన్యం గల కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించడానికీ, ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువుల విలువను పెంచడానికీ గాను – విశాఖపట్నంలో ఎగుమతుల ప్రోసెసింగ్ జోన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో వుంది. ఇందుకవసరమైన సౌకర్యాలు సమకూర్చడానికిగాను మొత్తం ఒక కోటి 60 లక్షల రూపాయలు ఖర్చుకాగల కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ప్రస్తుత బడ్జెట్‌లో ఇందుకోసం 84 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

పరిశ్రమల స్థాపనకుగాను నాలుగు అభివృద్ధి కేంద్రాలను నెలకొల్పడానికయ్యే ఖర్చులో రాష్ట్ర వాటా క్రింద – ప్రస్తుత బడ్జెట్‌లో రెండు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

ఉన్నత సాంకేతిక విజ్ఞాన రంగంలో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడంపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. రాష్ట్ర అభ్యర్థనమేరకు భారత ప్రభుత్వం హైదరాబాద్‌లో 'సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ' కేంద్రాన్ని నెలకొల్పింది. అందరికీ సౌకర్యంగా ఉండే ప్రాంతంలో విశాలమైన స్థలంలో ఈ కేంద్రాన్ని నెలకొల్పడం జరిగింది. ఈ కేంద్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ఇప్పటివరకూ 26 గురు పారిశ్రామిక వేత్తలు ముందుకొచ్చారు 1995 నాటికి, ఈ కేంద్రంలో ఉత్పత్తి అయ్యే 'సాఫ్ట్‌వేర్' విలువ నూరు కోట్ల రూపాయలకు చేరుకోగలదని ఆశిస్తున్నాం.

ప్రస్తుతం రాష్ట్రంలో 33 చక్కెర కర్మాగారాలున్నాయి. వీటిలో రోజుకి మొత్తం 56 వేల 650 మెట్రిక్ టన్నుల చెరుకు గానుగ పట్టగల అవకాశముంది. ఈ రంగంలో

ఉపాధి కల్పనకుగల అపార అవకాశాలను గుర్తించి, సంయుక్త, ప్రయివేటురంగాల్లో చక్కెర కర్మాగారాల స్థాపనను ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కర్మాగారాల స్థాపనకు అనేక మంది ముందుకొస్తున్నారని తెలియజెయ్యడానికి సంతోషిస్తున్నాను. నిజాం చక్కెర కర్మాగారం – బోధన్; మెట్పల్లి; మధునగర్లలోని తనవిభాగాల ఆధునికీకరణ, విస్తరణ పథకాలను కొనసాగించడానికి వీలుగా ప్రభుత్వం ఒక కోటి 87 లక్షల రూపాయలు కేటాయించింది.

పారిశ్రామిక పెట్టుబడులను విస్తరింపజెయ్యడానికి జరిగే కృషితోపాటు – ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరించే ఏర్పాటు చెయ్యవలసిన అవసరాన్ని కూడా ప్రభుత్వం గుర్తించింది. అందువల్ల సహాయం అవసరమైన పరిశ్రమలకు సమగ్రసేవలందించి, తగు మద్దతు ఇవ్వడానికిగాను కొత్తగా పారిశ్రామిక, ఆర్థిక పునర్నిర్మాణ శాఖను ఏర్పాటు చేయ్యడం జరిగింది. ఈ శాఖ ద్వారా లభించే సహాయంతో 30 కి పైగా పరిశ్రమలను పునరుద్ధరించగలమని ఆశిస్తున్నాం.

## పట్టు పరిశ్రమ

పట్టు పరిశ్రమ అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన ప్రగతిని సాధించింది. 32 వేల 262 టన్నుల పట్టుకాయలను ఉత్పత్తి చేస్తూ పట్టు పరిశ్రమలో రాష్ట్రం దేశంలో ద్వితీయ స్థానంలో వుంది. ఈ పరిశ్రమద్వారా రాష్ట్రంలో సుమారు 9 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. ఈ రంగంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల వల్ల ఇప్పటికే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు చెందిన 25 వేల మందికి పైగా ప్రయోజనం చేకూరింది.

ప్రపంచ బ్యాంకు సహాయంతో పట్టుపరిశ్రమ అభివృద్ధికిగాను 118 కోట్ల 44 లక్షల రూపాయలు ఖర్చుకాగల జాతీయ పథకం మంజూరైంది. 1989–90 సంవత్సరంలో చేపట్టిన ఈ పథకం ఐయిదేళ్లపాటు అమలు జరుగుతుంది. ఈ పథకం పూర్తయ్యే సరికి, రాష్ట్రంలో సాలుసరి పట్టుదారం ఉత్పత్తి రెండు వేల అయిదువందల టన్నులకు చేరుకోగలదనీ, అదనంగా లక్షా 62 వేల మందికి ఉపాధి లభించగలదనీ భావిస్తున్నాం. విత్తన క్షేత్రాలు, పట్టుకాయల మార్కెట్లు, శిక్షణా కేంద్రాలు, పరిశోధన, అభివృద్ధి కేంద్రాల వంటివి స్థాపించడానికీ, వాణిజ్య బ్యాంకుల ద్వారానూ ఐ.డి.బి.ఐ. ద్వారానూ రుణాలిప్పించడానికీ ఈ పథకం తోడ్పడుతుంది.

పట్టు పరిశ్రమ అభివృద్ధికిగాను 1991–92 ప్రణాళికలో 6 కోట్ల 93 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

## సాంకేతిక విద్య

రాష్ట్రంలో డిప్లొమా స్థాయిలో సాంకేతిక విద్య అభివృద్ధికి గాను ఎనిమిదేళ్ల [illegible] కోట్ల రూపాయల [illegible] సహాయం చెయ్యడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది.

ఈ పథకం ప్రకారం ఇప్పుడున్న సౌకర్యాలను సమీకరించి, ఆధునికం చెయ్యడానికి ప్రాధాన్యం లభిస్తుంది. అయితే, కొత్తగా మూడు పాలిటెక్నిక్‌లు నెలకొల్పి, వివిధ ఆధునిక విషయాల్లో 30 డిప్లొమా, పోస్ట్‌డిప్లొమా కోర్సులు ప్రారంభించడం ద్వారా, పరిమితంగా విస్తరణ కార్యక్రమాలు చేపట్టడానికి కూడా ఈ పథకం తోడ్పడుతుంది.

సుమారు 20 కోట్ల రూపాయల ఖర్చుతో భవన నిర్మాణం, 37 కోట్ల రూపాయలు ఖర్చుతో ఆధునిక పరికరాలు, సామగ్రి, లైబ్రరీ సౌకర్యాలు సమకూర్చుకోవడం ఈపథకం క్రింద చేపట్టదలచిన కొన్ని ప్రధాన కార్యక్రమాలు. మహిళా పాలిటెక్నిక్ సంస్థలన్నిటిలోనూ హాస్టల్ భవనాల నిర్మాణం; మారుమూల ప్రాంతాల్లో సిబ్బందికి క్వార్టర్ల నిర్మాణం, అన్ని పాలిటెక్నిక్ సంస్థల్లోనూ కంప్యూటర్ కేంద్రాలు ఏర్పాటు; 'చదువుతూనే సంపాదించు' వంటి పథకాలు ప్రవేశపెట్టడం; విద్యా సంస్థలకూ పరిశ్రమకూ మధ్య సంబంధాలు నెలకొల్పడం; ఎంపిక చేసిన కొన్ని పాలిటెక్నిక్‌లకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించడం – ఈ పథకం క్రింద చేపట్టదల్చిన ఇతర కార్యక్రమాలు.

## క్రీడలు

భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా జరిగిన ప్రీ ఒలంపిక్ ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించే అపూర్వ ఖ్యాతి హైదరాబాద్‌కి లభించింది. ఈ పోటీల పట్ల ప్రజలు ఎంత ఆసక్తిని కనబరిచారో గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా లాల్ బహదూర్ స్టేడియంను అభివృద్ధి పర్చడానికి గాను ప్రభుత్వం 4 కోట్ల 40 లక్షలు రూపాయల గ్రాంటు మంజూరు చేసింది. రాష్ట్రంలో క్రీడాకార్యకలాపాలకిది ఎంతో ప్రోత్సాహకరం కాగలదనీ, భవిష్యత్తులో కూడా మరెన్నో జాతీయ, అంతర్జాతీయ పోటీలు నిర్వహించే అవకాశం మనకు లభించగలదనీ ఆశిస్తున్నాం. యువజనుల శక్తి సామర్థ్యాలను సక్రమ మార్గానికి మళ్లించి, వారిలో క్రమశిక్షణనూ కలిసికట్టుగా వుండే స్వభావాన్నీ పెంపొందించడానికి క్రీడలే సరియైన మార్గాన్ని చూపగలవు.

గ్రామీణ ప్రాంతాల్లోని యువజనుల్లో వున్న అపారమైన శక్తి సామర్థ్యాలను గుర్తించి, ప్రోత్సహించేందుకు గాను రాష్ట్ర క్రీడా సంస్థ 'గ్రామీణ క్రీడా వికాస పథకం' అన్న పేరుతో ప్రతి గ్రామంలోనూ ఒక నూతన పథకాన్ని అమలు జరుపుతోంది. ఇందు కోసం ఈ సంస్థ జిల్లా పరిషత్తులకు 68 లక్షల 40 వేల రూపాయలు కేటాయించింది.

## కార్మిక సంక్షేమం

కార్మిక చట్టాలను సమర్థవంతంగా అమలు చెయ్యడానికీ, కార్మికుల కష్ట నష్టాలు నివారించడానికి వేలుగా కార్మిక శాఖను పటిష్టం చెయ్యడం జరిగింది. కనీస వేతనాల సవరణ ఉధృతంగా చేపట్టడం జరుగుతోంది. 39 రకాల ఉద్యోగాల్లో వున్న కార్మికుల కనీస వేతనాలు సవరించడం జరుగుతోంది. ఈ కార్మికులకు కనీస వేతనాలతో పాటు కరువు భత్యం లభింప జేసే విధానాన్ని కూడా ప్రవేశపెట్టడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ కార్మిక

సంక్షేమ నిధికి ప్రభుత్వం 20 లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంటు మంజూరు చేసింది కార్మిక సంక్షేమ మండలి అర్హులయిన కార్మికులకూ, వారి కుటుంబాలకూ స్కాలర్ షిప్పులు మంజూరు చేస్తోంది; వైద్య సహాయం అంద జేస్తోంది.

'ఓట్-ఆన్-ఎకౌంట్' బడ్జెట్ సమర్పించిన సందర్భంలో – ప్రభుత్వం భూములేని వ్యవసాయ కార్మికుల సమస్యలు గుర్తించి, వారి సంక్షేమానికి, ముఖ్యంగా కార్మిక సంక్షేమానికి, అవసరమైన చర్యలు తీసుకుంటుందని గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు సభలో చెప్పారు. వ్యవసాయ కార్మికులకు కల్పించనున్న వివిధ సౌకర్యాలలో భాగంగా, గర్భిణులైన కార్మిక మహిళలకు సహాయం అందించే పథకం అమలుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయ కార్మిక మహిళలకు ఈ పథకం ప్రకారం మొదటి రెండు మార్లు గర్భిణిగా వున్నప్పుడు తొమ్మిది వందల రూపాయల మేరకు సహాయం లభిస్తుంది. గర్భిణిగా వున్న ఎనిమిది, తొమ్మిది మాసాల్లోనూ, బాలింతగా వున్న తొలి మాసాల్లో విశ్రాంతి తీసుకుని, సరైన ఆహారం తీసుకోడానికి వీలుగా ఈ సహాయం లభిస్తుంది. శిశు మరణాల సంఖ్యను తగ్గించడంలో ఈ పథకం ఎంతగానో తోడ్పడతుందని ఆశిస్తున్నాం. రాష్ట్రంలోని లక్షా 10 వేల మంది మహిళలకు సహాయం చెయ్యడానికి వీలుగా 1991-92 బడ్జెట్‌లో ఈ పథకం అమలు కోసం 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరుగుతోంది. కార్మిక సంక్షేమం కోసం రూపొందిస్తున్న ఇతర పథకాలను కూడా త్వరలో ప్రకటించడం జరుగుతుంది.

## సాంఘిక సంక్షేమం

బలహీన వర్గాల అభ్యుదయానికి కట్టుబడి వున్న విషయాన్ని ప్రభుత్వం పునరుద్ఘాటిస్తోంది. ఈ లక్ష్యసాధన కోసం వివిధ సంక్షేమ పథకాలను కొనసాగించడం జరుగుతోంది. విద్యా రంగంలో బలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమైన అనేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో నివసించే విద్యార్థులకిచ్చే మెస్ ఛార్జీలు నెలకు 120/- నుంచి 150/- రూపాయలకు పెంచడమన్నది ఈ చర్యల్లో ఒకటి. ధరల పెరుగుదలను తట్టుకోడానికి ఈ చర్య ఎంతగానో తోడ్పడగలదు. ఇదే విధంగా ప్రాథమిక శిక్షణ పొందే ఎస్.సి., ఎస్.టి., బి.సిలకు చెందిన న్యాయశాస్త్ర పట్టభద్రులకు ఇచ్చే స్టయిఫండ్ నెలకు మూడువందల నుండి అయిదువందల రూపాయలకు పెంచడం జరిగింది. దీనితోపాటు పుస్తకాలకిచ్చే అలవెన్స్ సంవత్సరానికి వెయ్యి నుండి మూడు వేల రూపాయలకు పెంచడం జరిగింది.

షెడ్యూల్డు కులాల వారి ప్రయోజనం కోసం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ వివిధ ఆర్థిక సహాయ కార్యక్రమాలను అమలుపరుస్తూనే ఉంది. 1990-91 సంవత్సరంలో ఈ సంస్థ లక్షా 50 వేల మందికి ప్రయోజనం లభించే విధంగా 95 కోట్ల రూపాయల విలువగల కార్యక్రమాలను అమలు పర్చింది. ప్రస్తుత సంవత్సరంలో 131 కోట్ల రూపాయల పెట్టుబడితో వివిధ కార్యక్రమాలను అమలుపర్చాలని ఈ సంస్థ సంకల్పించింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇళ్ళు ఎన్ని కట్టారో చెప్పండి.

(టి.డి.పి. సభ్యులు 'హవుసింగ్' 'హవుసింగ్' అని అరిచారు)

ప్రస్తుత సంవత్సరంలో వివిధ రకాల ఫించను పథకాల క్రింద అదనంగా లక్షా 15 వేల మందికి ప్రయోజనం కలిగించడం జరుగుతుందని 'వోట్ ఆన్ ఎకౌంట్' బడ్జెట్ సమర్పించిన సందర్భంలో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు తెలియజేశారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఉత్తర్వులు జారీ అయినాయనీ, ఈ బడ్జెట్‌లో ఇందుకోసం అదనంగా నాలుగు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందనీ సభ వారికి తెలియజేయ్యడానికి సంతోషిస్తున్నాను.

ఇదివరకే అమలులో ఉన్న సంక్షేమ కార్యక్రమాలకు అదనంగా ప్రస్తుత సంవత్సరం నుండి అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధి సహాయంతో ఆంధ్రప్రదేశ్ గిరిజనాభివృద్ధి పథకాన్ని కూడా అమలుపర్చడం జరుగుతోంది. 77 కోట్ల రూపాయల ఖర్చుతో 7 సంవత్స రాల పాటు అమలు జరిగే ఈ పథకం వల్ల దాదాపు 63 వేల నాలుగు వందల గిరిజన కుటుంబాలకు లాభం కలుగుతుంది. ప్రస్తుత సంవత్సరంలో ఈ పథకం కోసం బడ్జెట్‌లో రెండు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. రాష్ట్రంలోని గిరిజనులకు మెరగయిన విద్యా సౌకర్యాలు కల్పించడం కోసం ప్రస్తుత సంవత్సరంలో కొత్తగా అయిదు ఆశ్రమ పాఠశాలలు తెరవాలని సంకల్పించడం జరిగింది.

వెనుకబడిన తరగతుల వారి సంక్షేమానికి బడ్జెట్‌లో తగు ప్రాధాన్యం లభిస్తూనే వుంది. ప్రస్తుత సంవత్సరంలో వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం కొత్తగా 30 హాస్టళ్ళు తెరవాలని సంకల్పించాం. ఇక ఆర్థిక రంగంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ వివిధ పథకాల క్రింద 40 వేల వెనుకబడిన తరగతుల కుటుంబాలకు సహాయం చేస్తుంది. రజకులు, నాయీబ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలుపర్చాలని సంకల్పించడం జరిగింది, ఇందుకు తగిన నిధుల కేటా యించడం జరిగింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సంక్షేమ కార్యక్రమాలు లేవు. సంక్షేమ కార్యక్రమాలు అన్నీ రద్దు చేశామని చెప్పండి.

Mr. Speaker:- You can discuss on the Budget.

Mr. S. Santhosh Reddy:-

## మహిళా, శిశు సంక్షేమం

ప్రపంచ బ్యాంకు సహాయంతో చేపట్టిన సమీకృత శిశుసంక్షేమపథకం (I.C.D.S.) రాష్ట్రంలోని 110 బ్లాకుల్లో, ముఖ్యంగా గిరిజన, అనావృష్టి పీడిత ప్రాంతాలు, వెనక బడిన ప్రాంతాల్లో అమలు జరుగుతోంది. ఈ పథకం మొత్తం ఆరేళ్లపాటు అమలు జరుగుతుంది; మూడేళ్లలో ఈ బ్లాకులన్నిటిలో కూడా ఈ పథకం అమల్లోకి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకూ బాలలకూ అవసరమైన సేవలన్నిటినీ ఒక సంస్థ ద్వారా

అందజేసేందుకుగాను–అంగన్‌వాడీల ద్వారా ఆరోగ్య, పోషకాహార, మహిళాభ్యుదయ సేవలను సమగ్ర రూపంలో అందజేయ్యాలని సంకల్పించడం జరిగింది. ఇందుకోసం – ఈ సేవలను సమ్మేక్యం చేసి, సమన్వయ పర్చే అనేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

అనాథ బాలలకు ఆహారం, బట్టలు, విద్య మొదలైనవన్నీ సమకూర్చి, వారికి వృత్తి పరమైన శిక్షణ కూడా ఇచ్చేందుకుగాను 1991–92 సంవత్సరంలో – 'శ్రద్ధ, రక్షణ అవసరమైన బాలలు' అన్న పేరుతో ఒక పథకం అమలు జరుగుతోంది. ఇందుకోసం 33 లక్షల 64 వేల రూపాయలు కేటాయించడం జరిగింది.

ప్రకాశం, కర్నూలు, వరంగల్లు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ భవనాలు, నాలుగు బాల, స్త్రీల శిక్షణా కేంద్రాల నిర్మాణాన్ని కూడా ప్రభుత్వం చేపట్టింది.

శ్రీ ఎన్.టి. రామారావు:– సంక్షేమ కార్యక్రమాల గురించి లేదు, ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్. దీనికి వ్యతిరేకముగా, నిరసనగా మా పార్టీ వాకవుట్ చేస్తోంది – తెలుగుదేశం సభ్యులు వాకౌట్ చేసారు.

## పట్టణాభివృద్ధి

పట్టణ ప్రాంతాల ప్రజల జీవన పరిస్థితుల మెరుగుపర్చే కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం లభిస్తూనే వుంది. మురికివాడల్లో నివసించే లక్షా 25 వేల మంది ప్రయోజనం కోసం – రోడ్లు, మురుగు కాలువలు, నీటిసరఫరా, వీధిదీపాలు మొదలైన ప్రాథమిక సౌకర్యాలు సమకూర్చడం కోసం ప్రస్తుత సంవత్సరంలో పరిసరాల అభివృద్ధి పథకం క్రింద 3 కోట్ల 76 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. విదేశాభివృద్ధి సంస్థ సహాయంతో మురుకివాడలు మెరుగుపర్చేందుకు చేపట్టిన కార్యక్రమాల క్రింద ప్రస్తుత సంతత్సరంలో హైదరాబాద్ నగరపాలక సంస్థకు 9 కోట్ల 40 లక్షల రూపాయలూ, విశాఖపట్నం నగరపాలక సంస్థకు 4 కోట్ల 47 లక్షల రూపాయలు, విజయవాడ నగర పాలక సంస్థకు 3 కోట్ల 30 లక్షల రూపాయలూ లభిస్తాయి.

పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, మంచినీటి సౌకర్యాలు, మురుగునీటి పారుదల సౌకర్యాలవంటివి క్షీణించడంపట్ల ప్రభుత్వం ఎంతగానో ఆందోళన చెందుతోంది. రోడ్ల మరమ్మతులకుగాను ప్రస్తు సంవత్సరంలో వివిధ నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలకు 13 కోట్ల 21 లక్షల రూపాయల ప్రత్యేక గ్రాంటు కేటాయించడమైనది.

పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల ఆర్థిక పరిస్థితి కూడ ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తోంది. 1990 నవంబర్ ఒకటోతేదీ నుండి అమల్లోకివచ్చిన 1989 సంవత్సరపు 20వ చట్టం, 1990 సంవత్సరపు పన్నుల అంచనాల నిబంధనల ప్రకారం ఆస్తి పన్నులను శాస్త్రీయ పద్ధతిలో సవరించి, పురపాలక నగర పాలక సంస్థల ఆదాయాన్ని

పెంపొందించడానికి వీలుకలుగుతుంది. కొత్త నిబంధనల ప్రకారం పన్నుల వసూళ్లు జరిగేట్టు చూసేందుకుగాను ప్రతిఏటా వసూలు చెయ్యవలసిన పన్నుల్లో 85 శాతం కంటే తక్కువగా వసూలు చేసిన పురపాలక సంఘాలకు ప్రభుత్వం నుంచి లభించే గ్రాంటుల్ల, నష్ట పరిహారాల్లో కొత విధించడం జరుగుతుంది. పురపాలక సంఘాలకూ, నగరపాలక సంస్థలకూ వివిధ నష్ట పరిహారాల రూపంలో చెల్లించడానికిగాను ప్రస్తుత సంవత్సరపు ప్రణాళికేతర బడ్జెట్‌లో 10 కోట్ల 44 లక్షల రూపాయలూ, గ్రాంట్ల రూపంలో ఇవ్వడానికి 26 కోట్ల 81 లక్షల రూపాయలూ ప్రభుత్వం కేటాయించింది.

75 కోట్ల రూపాయల ఖర్చుతో మంజీరా మూడవదశ (సింగూరు ప్రాజెక్టు) నిర్మాణం పూర్తయింది. దీనితో జంటనగరాలకు 1991 సెప్టెంబరు నుండి అదనంగా రోజూ 3 కోట్ల గ్యాలన్ల నీరు లభిస్తుంది. అంటే జంటనగరాలకు రోజువారీ నీటి సరఫరా మొత్తం 12 కోట్ల గ్యాలన్లకు పెరుగుతుంది. ప్రపంచ బ్యాంకు సహాయంతో మంజీరా ప్రాజెక్టు నాలుగోదశ నిర్మాణం కూడా జరుగుతోంది. ఇది పూర్తయితే, 1993–94 నాటికి జంట నగరాలకు రోజూ మరో 3 కోట్ల గ్యాలన్లనీరు లభిస్తుంది.

## వైద్యం – ఆరోగ్యం

1990–91లో ఆరవ భారత జనాభా ప్రాజెక్టును 44 కోట్ల 90 లక్షల రూపాయల ఖర్చుతో ప్రభుత్వం చేపట్టింది. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల్లో సిబ్బంది శక్తి సామర్థ్యాలను పెంపొందించే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని చేపట్టడం జరిగింది. అయిదేళ్లకాలంలో ఈ పథకం అమలు జరగవలసివుంది. పట్టణ ప్రజలకు, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని మురికివాడల్లో నివసించే వారికి కుటుంబ సంక్షేమ సౌకర్యాలు, ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలూ సమకూర్చే నిమిత్తం ఎనిమిదవ భారత జనాభా ప్రాజెక్టును కూడా అమలుపర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సంకల్పించింది. 34 కోట్ల 81 లక్షల రూపాయలు ఖర్చుకాగల ఈ పథకానికి పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే నిధులు సమకూర్చు తుంది.

## ఉద్యోగుల సంక్షేమం

అన్ని వర్గాలకూ చెందిన నాన్‌గజిటెడ్ ప్రభుత్వోద్యోగులకూ, స్థానిక సంస్థల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి ప్రభుత్వం అయిదు వందల రూపాయల తాత్కాలిక వేతనాన్ని మంజూరు చేసింది.

## ఎకౌంట్లు 1989–90

1989–90 సంవత్సరపు ఎకౌంట్ల ప్రకారం 238 కోట్ల 23 లక్షల రూపాయల రెవెన్యూలోటు తేలగా, మొత్తం లావాదేవీల తర్వాత 56 కోట్ల 71 లక్షల రూపాయల లోటు తేలింది.

## 1990–91 సవరించిన అంచనాలు

1990–91 సంవత్సరంలో 325 కోట్ల ఒక లక్ష రూపాయల రెవెన్యూ లోటు వుండ గలదని మొదట్లో అంచనా వెయ్యగా, సవరించిన అంచనాల ప్రకారం 286 కోట్ల 80 లక్షల రూపాయల రెవెన్యూలోటు కన్పిస్తోంది.

## 1991–92 బడ్జెటు అంచనాలు

ఈ సంవత్సరంలో 561 కోట్ల 90 లక్షల రూపాయల రెవెన్యూ లోటు వుండగలదని అంచనా. 1991–92 సంవత్సరపు మొత్తం లావాదేవీల తర్వాత 221 కోట్ల 58 లక్షల రూపాయల లోటు ఏర్పడగలదని అంచనా. 25 కోట్ల 88 లక్షల రూపాయల ప్రారంభ లోటు నిల్వను లెక్కలోకి తీసుకున్న మీదట 1991–92 సంత్సరం 247 కోట్ల 46 లక్షల రూపాయల లోటుతో ముగియగలదని అంచనా.

ఈ బడ్జెట్‌లో అధికమొత్తంలో లోటు వున్న విషయం నేను గమనించాను. అనుత్పాదక ఖర్చులను బాగా తగ్గించడం ద్వారానూ, గట్టి ప్రయత్నాల ద్వారా గరిష్ఠ స్థాయిలో పన్నుల వసూళ్లు జరపడం ద్వారానూ ఈ లోటు పూడ్చటానికి కృషి చేయ్యగలమని మనవి చేస్తున్నాను.

అధ్యక్ష మహాశయా, ఇంతటితో నా ప్రసంగాన్ని ముగించి బడ్జెట్‌ను సభవారి ఆమోదం కోసం సమర్పిస్తున్నాను.

"జైహింద్".

మిస్టర్ స్పీకర్:– సభ తిరిగి 21–8–1991 ఉదయం 8–30 గంటలకు సమావేశ మగుటకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి 21–8–1991 ఉదయం 8–30 గంటలకు సమావేశమగుటకుగాను మధ్యాహ్నం 12–43 గంటలకు వాయిదా పడినది)

| | | పేజీ.నెం. |
|---|---|---|
| | –(2) శ్రీ బి. జనార్ధన్ అరెస్టు, తరువాత విడుదల ... | 64 |
| 7. | సంతాప ప్రతిపాదనలు: | |
| | –(1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యుడు. శ్రీ సి. వెంకటరెడ్డి మృతిపట్ల సంతాపము. | 64 |
| | –(2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యుడు. శ్రీ వి. విశ్వేశ్వరరావు మృతిపట్ల సంతాపము. | 64 |
| 8. | సభాపతి ఎన్నిక. | 65 |
| 9. | 1991–92 సంవత్సరమునకు బడ్జెటు (సమర్పించబడినది) | 94 |